


22ND ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్తా పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 01-09-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 141 రూ॥ 6.00


# వదిలేస్తే మంచోళ్లు.. వసూళ్లు చేస్తే చెడ్డోళ్లు!?

## పదేళ్లు తిని తిని వసూళ్లు చేస్తుంటే ఆగమాగమౌతున్నారు?




## నేటిధాత్రి పత్రిక వార్తలు చూసి అధికారులు వసూళ్లకు వస్తున్నారు?




## తిన్నది కక్కకుండా కారడ్డమాడుతున్నారు?




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- మిల్లర్లు మీడియా ను తిట్టిపోస్తున్నారు.
- మితి మీరుతున్న మిల్లర్ల అతి తెలివి తేటలు!
- బడా కంపెనీలకు వేల కోట్లు మాఫీ చేస్తున్నారు?
- లక్షల రూపాయల బకాయిలకు వేదిస్తున్నారు?
- కేసులు నమోదు చేస్తున్నారు, జైలు పాలు చేస్తున్నారు?
- పని పాట లేని కొన్ని మీడియా సంస్థ లు పనికట్టుకొని బద్నామ్ చేస్తున్నాయి?
- పెద్ద మీడియా సంస్థ లు చూసి చూడనట్లు వదిలేస్తున్నాయి?
- లక్షల రూపాయలే కదా అని మిల్లర్లు పొంతన లేని ముచ్చట్లు చెబుతున్నారు?
- ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేసైనా వసూళ్లు ఆపుకోవాలని చూస్తున్నారు!
- వసూళ్లు ఆపకపోతే ప్రాణాలు తీసుకుంటామని బెదిరిస్తున్నారు!

- బకాయిలకు, మిల్లింగ్ చార్జీలకు ముడిపెడుతున్నారు?
- పన్నెండేళ్ల నుంచి గుర్తుకు రాని మిల్లింగ్ చార్జీలు ఇప్పుడే గుర్తొచ్చాయి?
- నాయకత్వ లోపమే దీనంతటి కారణమని మిల్లర్లు చర్చించుకుంటున్నారు?,
- మిలర్లు ఐక్యంగా లేకపోవడం తోనే వసూళ్లు చేస్తున్నారని మిలర్లు మాట్లాడుకుంటున్నారు.
- తమకు అన్యాయం జరుగుతోందని, గౌరవం దక్కడం లేదని వాపోతున్నారు.
- తమ దగ్గర 80 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం వున్నాయని చెప్పిన సంగతి మర్చిపోయారు?
- ప్రభుత్వం వసూళ్లు మొదలు పెట్టే సరికి గందరగోళం చేస్తున్నారు.
- మిలర్ల బెదిరింపులు దూది ముద్దలు!
- ప్రభుత్వం వెనకడుగు వేస్తే ఇక ఎప్పుడూ బకాయిలు వసూలు చెయ్యలేరు!
- వసూళ్ల కోసం మరింత పోలీస్ ఫోర్స్‌ను పెంచితే తప్ప మిలర్లు దారికి రారు!

**హైదరాబాద్, నేటిధాత్రి:**

తెలంగాణలో రైస్ మిల్లర్ల వ్యహారం వచిత్రంగా వుంది. బకాయిలు వసూలుచేయకుడా వదిలస్తే మంచి వాళ్లు..వసూళ్లు చేస్తే పాలకలను చెడ్డవాళ్లు అని ప్రచారం చేస్తున్నారు. పదేళ్లుగా పందికొక్కుల్లా తిన్న మిల్లర్లే ఎక్కువగా వున్నారు. అందుకే పెద్ద మొత్తంలో ప్రభుత్వానికి బకాయి పడ్డారు. మొత్తం బకాయి మిల్లర్లంతా కలిసి వేలాది కోట్లు మింగేశారు. పదేళ్ల కాలంలో ఆ బకాయిలు పెరిగి పెద్ద కొండా మారాయి. ఇప్పుడు వాటిని వసూలు చేస్తుంటే కారడ్డమాడుతున్నారు. మా బకాయిలు ఎంత? మిల్లుతో ఊకంత అన్నట్లు మాట్లాడుతున్నారు. కోట్లు మింగిన వాళ్లును వదిలేసి లక్షలు బాకాయిలు వున్న వాళ్ల మీద పడుతున్నారని మరికొందరు బుకాయింపులు మొదలు పెట్టారు. గత ప్రభుత్వ ఉదాసీనత, అదికారుల అలక్ష్యం మూలంగా బకాయిలు పెరిగిపోయాయి. కాని ఎప్పటికైనా చెల్లించాలన్న సోయి మిల్లర్లలో లేకుండాపోయింది. ప్రభుత్వ బకాయిలు వసూలు చేస్తుంటే ఏకంగా ప్రభుత్వాన్నే బద్నాం చేయాలని చూస్తున్నారు. అంతేకాకుండా మిల్లర్లు అక్రమంగా మింగిన బియ్యం లెక్కలు చెబుతున్న మీడియాపై పడి ఏడుస్తున్నారు. మీడియాకు పని పాట లేదని కొంత మంది అతి తిలివి తేటలు ప్రదర్శిస్తున్న మిల్లర్లు తిట్టిపోస్తున్నారు. మీడియాకు శాపనార్ధాల కొందరు పెడుతున్నారు. మరి కొంత మంది మీడియాను భయపెట్టాలని చూస్తున్నారు. దేశంలో బడా బడా కంపనీలు వేల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేస్తున్నారు. మిల్లర్ల మీద పడి బకాయిలు వసూలు చేస్తున్నారు అని మిల్లర్లు వాపోతున్నారు. వ్యాపార వేత్తలకు వెసులుబాటు కల్పిస్తూ రుణాలు మాఫీ చేస్తున్నారు. గతంలో కరోనా సమయంలో కూడా పెద్ద పెద్ద వ్యాపార వేత్తలకు ఏక కాలంలో పదిలక్షల కోట్లు రుణాలు మాఫీ చేశారు. కాని మిల్లర్ల మీద ప్రుభుత్వాలు కక్ష్య సాదిస్తున్నాయని మిల్లర్లు ఆరోపిస్తున్నారు. మిల్లర్ల మీద కేసులు నమోదు చేయడం అన్యాయమని అంటున్నారు. మిల్లర్లను జైలు పాలు చేయడం సరైంది కాదని వారిస్తున్నారు. ప్రభుత్వంతో వాదించేందుకు కూడా సిద్దంగా వున్నామంటూ మాట్లాడుతున్నారు. పని పాట లేని కొన్ని మీడియా సంస్థలు పని గట్టుకొని మిల్లర్ల మీద అసత్య కథనాలు రాస్తున్నాయి? వాటిన ప్రభుత్వాలు పట్టించుకొని మిల్లర్ల మీద దాడులు చేస్తున్నాయని కవరింగ్ చేసుకోవాలనుకుంటున్నారు. అయితే పెద్ద మీడియా సంస్థలు చూసి చూడనట్లు వదిలేస్తున్నాయి. చిన్న చిన్న మీడియాలో నేటిధాత్రి వంటి పత్రికలు బకాయిలను భూతద్దంలో చూపిస్తున్నాయని మిల్లర్ల అంటున్నారు. తాము బకాయిలున్నది లక్షల రూపాయలే అని కొత్త కథలు చెబుతున్నారు. లక్షలు, లక్షలు కూడితేనే బకాయిలు కోట్లకు చేరుకున్నాయన్న సంగతిని మర్చిపోతున్నారు. అన్యాయం జరిగిందని అందరూ ఒక్కటౌతారట. వసూలు గురించి వచ్చే సరికి ఒక్కొక్కరి లెక్కలు చెబుతారట? ఇది మిల్లర్ల అతి తెలివి తేటలకు నిరద్శనం కాదా? అంతే కాదు




ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేసైనా సరే బకాయిలనుంచి తప్పించుకోవాలని మిల్లర్లు మాట్లాడుకుంటున్నారట. అందుకు సమావేశం ఏర్పాటు చేసుకొని కొత్త నాయకత్వాన్ని ఎన్నుకోవాలనుకుంటున్నారట. ప్రభుత్వం మిల్లర్ల నుంచి బకాయిలు వసూలు చేయడం ఆపకపోతే ప్రాణాలు తీసుకుంటామని బెదిరించాలని అనుకుంటున్నారట? అలా అయితేనే ప్రభుత్వం దారి కొస్తుందని చర్చించుకుంటున్నారట. గత పదేళ్ల కాలం నుంచి బకాయిలు చెల్లించకుండా, గత రెండేళ్ల కాలంగా ప్రభుత్వం గడువు ఇస్తున్నా మిల్లర్లు లెక్క చేయలేదు. తిన్న పానం చెల్లించేందుకు ఇష్టపడలేదు. పైగా గత రెండు సంవత్సరాల నుంచి కూడా విపరీతమైన దాన్యం పండుతుండడంతో ప్రభుత్వం కూడా రైతుల మేలు కోసం ఆలోచిస్తూ వచ్చింది. మిల్లర్ల బకాయిల మీద కాస్త ఉదాసీనత ప్రదర్శించింది. అది మిల్లర్లుకు అలుసుగా మారింది. రోజు రోజుకూ పెరుగుతున్న దాన్యం దిగుబడి మూలంగా మిల్లర్లే ప్రభుత్వాని ఆదారాలు అనేంత దూరం వెళ్లిపోయారు మిల్లర్లు. తాము లేకుంటే ప్రభుత్వానికి దిక్కులేదన్నంత అహంకారం పెంచుకున్నారు. తమ మీద ఒత్తిడి చేసి, తాము వద్దన్నా దాన్యం ఇచ్చి వెళ్లారని మిల్లర్లే రివర్స్ గేర్ వేస్తున్నారు. తమకు ధాన్యం ఇచ్చినప్పుడు తాము డిఫాల్డర్లమని తెలియదా? అని కూడా ప్రశ్నించే స్ధాయికి మిల్లర్లు చేరుకున్నారు. వాళ్ల కుటిల బుద్ధి చూపించుకుంటున్నారు. దానికి తోడు బకాయిలు ఎగవేతకు మిల్లింగ్ చార్జీలకు ముడిపెట్టి లెక్కలు వేస్తున్నారు. ఇతర రాష్ట్రాలలో వున్న ఇస్తున్న మిల్లింగ్ చార్జీలు తెలంగాణలో చెల్లించేమిల్లింగ్ చార్జీలు చాలా తక్కువగా వున్నాయంటున్నారు. మరి పదేళ్లుగా మిల్లింగ్ చార్జీలుమీద మిల్లర్లకు సోయి లేదా? అప్పుడు దాన్యమిస్తున్నారు. తిరిగి చెల్లించకున్నా అడగడం లేదు. మింగుతున్న బియ్యం కింద మిల్లింగ్ చార్జీలు ఎంత? అని అనుకున్నారు. మిల్లింగ్ చార్జీలకు, బకాయిలకు సంబంధం లేదని ప్రజా ప్రభుత్వం వసూలుకు రంగం సిద్దం చేయడంలో మ్లిల్లర్ల గొంతులో వెలక్కాయ పడింది. గతంలో మిల్లింగ్ చార్జీలు తక్కువ అనిపించలేదు. కాని ఇప్పుడు తక్కువ గా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం బకాయిల వసూలుకు రంగం సిద్దం చేయడం అంటేనే మిల్లర్లలో ఐక్యత తగ్గిందని గుర్తించారట. అందుకు నాయకత్వ లోపమే కారణమని మిల్లర్లు తెలుసుకున్నారట. ప్రభుత్వం మీద తిరుగుబాటు చేస్తే గాని సమస్య పరిష్కారం కాదని తెలుసుకున్నారట. బకాయిలు ఎగ్గొట్టేందుకు ఎలాంటి మార్గాలు అన్వేషించాలో అనేదానిమీద రహస్య సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారట. గతంలో నాయకులు గట్టిగా వుండేవారని మిల్లర్ల మీద ఈగ వాలకుండా చూసుకున్నారని కొందరు అభిప్రాయ పడుతున్నారట. ప్రభుత్వంతో కొట్లాడే నాయకులను ఎన్నుకోవాలని అనుకుంటున్నారట. పైగా మిల్లర్లకు అన్యాయమే జరుగుతుందని గొంతెత్తాలని అనుకుంటున్నారట. తమకు ఎక్కడా గౌరవం లేదని చింతిస్తున్నారట. అయితే గతంలో ప్రభుత్వం బకాయిలకు పూనుకున్నప్పుడు తమ వద్ద 80 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం వుందని మిల్లర్లు ప్రకటించారు. ఇప్పుడు ఆ బియ్యం చెల్లించేందుకు ముందూ వెనుక ఆలోచిస్తున్నారు. బకాయిలు చెల్లించేందుకు ముందుకు రావడం లేదు. అసలు ఆ విషయమే మర్చిపోయారు. ప్రభుత్వం వసూళ్లు మొదలు పెట్టే సరికి గందరగోళం చేస్తున్నారు. బకాయిలు మీద ఒ త్తిడి తెస్తే ప్రాణాలు తీసుకుంటామని బెదిరించాలని అనుకుంటున్నారట. ఇప్పుడు గనుక ప్రభుత్వం వెనుకడగు వేస్తే ఇక మిల్లర్ల బకాయిలు వసూలు చేయడం సాద్యం కాదు. ఇలాంటి పరిస్ధితి వస్తుందని మిల్లర్లు ఊహించలేదు. వారికి సహకరించిన అదికారులు ఆలోచించలేదు. ఇంకా ఆలస్యం చేసినా, మిల్లర్ల బెదిరింపులకు లొంగినా లెక్కలన్నీ తారు మారు చేస్తారు. ప్రభుత్వానికి పంగ నామం పెడతారు. అందువల్ల మిల్లర్ల బకాయిల వసూలు కోసం ఇప్పుడున్న ఫోర్స్ చాలదు. ఏక కాలంలో మిల్లుల మీద దాడులు చేయాలన్నా, మిల్లర్లను అదుపులోకి తీసుకోవాలన్నా, వారి నుంచి వసూళ్లు రాబట్టాలన్నా మరింత ఫోర్స్ పెంచితే తప్ప వసూళ్ల వేగం పెరగదు. మిల్లర్లు దారికి రారు!!




# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 01-09-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 141 రూ॥ 6.00



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888









# క్లైమాక్స్‌కు చేరిన రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ యత్నాలు



- ఢిల్లీ నేతలతో రేవంత్, భట్టి వరుస భేటీలు
- పనితీరు సరిగ్గాలేని మంత్రులకు ఉద్వాసన?
- వివాదాల్లో చిక్కుకున్న వారిపై వేటు ఖాయం?
- క్రమశిక్షణ ఉల్లంఘనలపై హైకమాండ్ తీవ్ర అసంతఅప్తి
- మంత్రివర్గ రేసులో రాజ్‌గోపాల్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి
- బలంగా వినిపిస్తున్న రాములమ్మ పేరు
- హరీష్, కేటీఆర్‌లను ఎదుర్కొనే ఫైర్‌బ్రాండ్ నేతగా విజయశాంతికి గుర్తింపు
- రాబోయే జీహెచ్ ఎంసీ ఎన్నికలు దృష్టిలో పెట్టుకున్న అధిష్టానం
- ప్రాతినిధ్యం లేని జిల్లాలకు ప్రాధాన్యం
- రైవంత్‌కు పోర్ట్ పోలియోల భారం నుంచి విముక్తి

**హైదరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజుల మైలురాయిని దాటిన వేళ,ఎన్నాళ్లుగానో వాయిదా పడుతున్న మంత్రివర్గ విస్తరణ మరియు పునర్వ్యవస్థీకరణ అంశం ఢిల్లీ వేదికగా క్లైమాక్స్‌కు చేరింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కల తో పాటు ఇతర సీనియర్ నేతలు ఏఐసీసీ అగ్రనాయకత్వంతో వరుస భేటీలు జరుపుతుండటం రాబోయే భారీ మార్పులకు సంకేతంగా నిలుస్తోంది. కేవలం ఖాళీలను భర్తీ చేయడమే కాకుండా, పనితీరు సరిగ్గా లేని మంత్రులను తప్పించడం, వివాదాల్లో చిక్కుకున్న నేతలపై చర్యలు తీసుకోవడం వంటి వ్యూహాత్మక అడుగులతో ఈ కసరత్తు మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది.



ఇటీవల అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ చుట్టూ నడిచిన అంతర్గత వివాదాలు, పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనలపై హైకమాండ్ తీవ్ర అసంతఅప్తితో ఉంది. ఈ విస్తరణ కేవలం కొత్తవారిని చేర్చుకోవడమే కాదు, వివాదాస్పద నేతలను మంత్రివర్గం నుండి తప్పించి పార్టీ ప్రతిష్టను కాపాడటానికి ఒక ఆయుధంగా మారే అవకాశం ఉంది. ఒకవేళ సురేఖను తప్పిస్తే, అదే సామాజిక వర్గానికి (బీసీ) చెందిన ప్రత్యామ్నాయ నేతను ఎంపిక చేయడం హైకమాండ్‌కు సవాలుగా మారిన నేపథ్యంలో అత్యంత కీలకమైన రాజకీయ శస్త్రచికిత్సకు సిద్ధమైంది. ఈసారి జరగబోయే కేబినెట్ విస్తరణ కేవలం ఖాళీలను భర్తీ చేసే ప్రక్రియ మాత్రమే కాదు; రాబోయే గ్రేటర్ హైదరాబాద్ (జీ హెచ్ ఎంసీ) మున్సిపల్ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలను తట్టుకునేలా, అంతర్గత అసంతఅప్తులను చల్లార్చేలా హైకమాండ్ ఒక పక్కా మ్యాథమెటికల్ ఈక్వేషన్ రూపొందించడంలో తల మునకలుగా వున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న "సోషల్ జస్టిస్" (సామాజిక న్యాయం) ఫార్ములాకు ఈ విస్తరణ అద్దం పట్టనుంది. ఇప్పటికే గతేడాదిజరిగిన విస్తరణలో దళిత (ఎస్సీ), వెనుకబడిన వర్గాలకు (బీసీ) ప్రాధాన్యం ఇవ్వగా... ఈ విడతలో ఆయా వర్గాల్లోని ఉప-కులాల బ్యాలెన్సింగ్‌పై హైకమాండ్ దఅష్టి పెట్టింది. అంతేకాదు ఈ కేబినెట్ విస్తరణ కేవలం ఖాళీగా ఉన్న 2-3 బెర్తులను భర్తీ చేయడం మాత్రమే కాదు. ఇటీవల కాలంలో కొండా సురేఖ వంటి మంత్రుల చుట్టూ ముసురుకున్న వివాదాలు, అంతర్గత విభేదాల నేపథ్యంలో... "పనిచేసే వారికే పదవులు.. వివాదాస్పదులకు ఉద్వాసన" అనే బలమైన సంకేతాన్ని ప్రజల్లోకి పంపడానికి హైకమాండ్ ప్రయత్నిస్తోంది. రెడ్డి వర్గం యొక్క ఆధిపత్యాన్ని బ్యాలెన్స్ చేస్తూనే, క్షేత్రస్థాయిలో బలమైన ఓటు బ్యాంక్ ఉన్న బీసీ, ఎస్సీ వర్గాలకు పెద్దపీట వేయడం ద్వారారాబోయే స్థానిక పోరుకు కాంగ్రెస్ కవచాన్ని సిద్ధం చేసుకుంటోంది. ఇదే సమయంలో కేవలం ఖాళీలను భర్తీ చేయడమే కాకుండా, ప్రస్తుతం మంత్రి పదవుల్లో ఉండి ఆశించిన స్థాయిలో రాణించని కొందరు మంత్రుల శాఖలను మార్చాలని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ భావిస్తున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్, శాసనమండలి చైర్మన్ గుత్తా సు ఖేందర్ రెడ్డి వంటి పెద్దలు కూడా... కేవలం 'విస్తరణ' కంటే 'శాఖల ప్రక్షాళన' ద్వారానే ప్రభుత్వ ఇమేజ్ పెరుగుతుందని గట్టిగా అభిప్రాయ పడుతుండటం గమనార్హం.

## అదనపు భారంనుంచి రేవంత్‌కు విముక్తి!

తెలంగాణ మంత్రివర్గ గరిష్ట పరిమితి 18 కాగా, గతంలో జరిగిన చేరికల తర్వాత ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డితో కలిపి క్యాబినెట్‌లో 15 మంది మంత్రులు ఉన్నారు. అంటే సాంకేతికంగా ఇంకా 3 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అయితే, ఈ తాజా విస్తరణలో కేవలం కొత్తవారిని చేర్చుకోవడమే కాకుండా, సీఎం వద్దే ఉండిపోయిన అత్యంత కీలకమైన శాఖలను ఇతరులకు బదిలీ చేయడం ద్వారా పాలనకు కొత్త వేగం అందించాలని హైకమాండ్ భావిస్తోంది. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధారణ పరిపాలన , శాంతిభద్రతలు వంటి వాటితో పాటు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ , విద్యా శాఖ వంటి పదికి పైగా కీలక పోర్ట్‌ఫోలి యోలను తన వద్దే ఉంచుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ (జీహెచ్ ఎంసీ) ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ఈ అత్యంత కీలకమైన మున్సిపల్ శాఖను హైదరాబాద్ లేదా రంగారెడ్డి జిల్లాకు చెందిన ఒక సీనియర్ నేతకు అప్పగించే అవకాశం ఉంది. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సంస్కరణలు, నిరు ద్యోగుల సమస్యల నేపథ్యంలో ఈ శాఖను ఒక సమర్థుడైన సీనియర్ లీడర్‌కు బదిలీ చేయనున్నారు. పి. సుదర్శన్ రెడ్డి (నిజామాబాద్), క్యాబినెట్‌లోకి వస్తే, గతంలో ఆయన నిర్వహించిన అనుభవాన్ని బట్టి మున్సిపల్ శాఖ లేదా హోం శాఖ వంటి ఒక అగ్రశ్రేణి పోర్ట్‌ఫోలియో దక్కే ఛాన్స్ ఉంది. సీనియర్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (నల్గండ)కి మౌలిక సదుపాయాల రంగానికి సంబంధించిన శాఖ (ఉదాహరణకు మైనింగ్ లేదా హౌసింగ్ వంటివి) దక్కవచ్చని అంచనా. ఒకవేళ వివాదాల కారణంగా కొండా సురేఖను తప్పిస్తే, ఆమె వద్ద ఉన్న మహిళ్ల శిశు సంక్షేమంమరియు సాంస్కఅతిక, పర్యాటక శాఖలను విజయశాంతికి కేటాయించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గద్వాల్ విజయలక్ష్మి కూడా రేసులో వుండటం గమనార్హం.

## ప్రాతినిధ్యం లేని కీలక జిల్లాలు

ప్రస్తుత కేబినెట్‌లో నిజామాబాద్, రంగారెడ్డి, ఉమ్మడి హైదరాబాద్ వంటి కీలక ప్రాంతాలకు సరైన ప్రాతినిధ్యం లేదనే విమర్శలు ఉన్నాయి. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ (జీహెచ్ ఎంసీ) మున్సిపల్ ఎన్నికలను దఅష్టిలో ఉంచుకుని నగరం నుండి బలమైన నేతలకు చోటు కల్పించాల్సిన అవసరం ఉంది. గతంలో కాంగ్రెస్ అనుసరించిన "సామాజిక న్యాయం" ఫార్ములాను ఇక్కడకూడా వర్తింపజేస్తూ, వెనుకబడిన వర్గాలు (బీసీ), మైనారిటీలు, ఎస్టీ (ఎస్టీ) వర్గాలకు పెద్దపీట వేసే అవకాశం ఉంది.కేబినెట్ రేసులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, సుదర్శన్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు ఎమ్మెల్సీ విజయశాంతి వంటి పేర్లుబలంగా వినిపిస్తున్నాయి. దీంతో పాటు కేవీ గంగారావు తన కుమార్తె గద్వాల్ విజయలక్ష్మి (మహిళా కమిషన్ చైర్‌పర్సన్) కోసం బీసీ కోటా కింద గట్టిగా ప్రయత్నిస్తున్నారు.కొందరు మంత్రులపనితీరుపై ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ గతంలోనే అసంతఅప్తి వ్యక్తం చేశారు. ఇదేసమయంలో సమర్థులైన నేతలకు హోం శాఖ లేదా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (ఎంఏయూడీ) వంటి కీలక శాఖలను కేటాయించి, ప్రభుత్వ పాలనకు కొత్త ఊపు తీసుకురావాలని సీనియర్లలోఅభిప్రాయం వ్యక్తమవుతుండటం గమనార్హం.

## మున్నూరు కాపు, ముదిరాజ్ రేసు

తెలంగాణ జనాభాలో సింహభాగం ఉన్న బీసీ ఓటు బ్యాంక్ కోసం తీవ్ర పోటీ నెలకొంది. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేత వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కేబినెట్ బెర్త్ దాదాపు ఖాయమనే ప్రచారం సాగుతోంది. ఒకవేళ సాంకేతిక కారణాల వల్ల మంత్రి పదవి దక్కకపోతే, క్యాబినెట్ హోదా గల 'చీఫ్ విప్' పదవి ఇవ్వవచ్చని తెలుస్తోంది. పొలిటికల్ సర్కిల్స్‌లో వినిపిస్తున్న బలమైన పేర్లలో శ్రీహరి ముదిరాజ్ (మహబూబ్‌నగర్) ఒకరు.




గతంలో ముదిరాజ్ సామాజికవర్గం కాంగ్రెస్ వైపు మొగ్గు చూపిన నేపథ్యంలో, వారికి ప్రాతినిధ్యం పెంచక తప్పని పరిస్థితి. మహిళా కోటా లాబీయింగ్ కూడా మామూలుగా లేదు. మహిళా క మిషన్ చైర్‌పర్సన్ గా ఉన్న గద్వాల్ విజయలక్ష్మి పేరును ప్రభుత్వ సలహాదారు కేశవరావు బీసీ కోటా కింద గట్టిగా ప్రతిపాదిస్తున్నారు.

## రెడ్డి/ వెలమల్లో అసంతఅప్తి

ప్రస్తుతం కేబినెట్‌లో సీఎం రేవంత్‌తో సహా నలుగురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారు. దీంతో పార్టీలోని పాత కాంగ్రెస్ కాపులైన రెడ్డి మరియు వెలమ నేతల్లో కొంత అసంతఅప్తి నెలకొంది. ఈ నేపథ్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (నల్గండ), పొన్నాల సుదర్శన్ రెడ్డి (నిజామాబాద్)...ఈ ఇద్దరు సీనియర్ రెడ్డి నేతల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. అయితే, సామాజిక సమతుల్యత దెబ్బతినకుండా ఉండేందుకు, పనితీరు సరిగ్గా లేని ఒకరిద్దరు పాత రెడ్డి మంత్రులను తప్పించి వీరికి అవకాశం కల్పించే "పర్ఫార్మెన్స్ రివ్యూ" వ్యూహాన్ని హైకమాండ్ అమలు చేసేలా ఉంది. ప్రస్తుత మంత్రివర్గంలో ముస్లిం మైనారిటీ ప్రతినిధి లేకపోవడం పెద్ద మైనస్‌గా మారింది. కాంగ్రెస్ నుంచి గెలిచిన ముస్లిం ఎమ్మెల్యేలు లేకపోవడంతో... ఎమ్మెల్సీల ద్వారాకాకుండా, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఈ కోటాను ఎలా భర్తీ చేయాలనే దానిపై రాహుల్ గాంధీ, ఖర్గే కసరత్తు చేస్తున్నారు.

## ప్రాంతీయ సమీకరణలు

గతంలో జరిగిన విస్తరణలో నిజామాబాద్, రంగారెడ్డి-హైదరాబాద్, ఆదిలాబాద్ వంటి ఉమ్మ డి జిల్లాలకు అసలు ప్రాతినిధ్యమే దక్కలేదు. ఈ లోపాన్ని సవరించడం రేవంత్ రెడ్డికి పాలనాపరంగా, రాజకీయంగా అత్యంత అవసరం. అందువల్ల నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్ రెడ్డికి ప్రాతినిధ్యం కల్పించే అవకాశముంది. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల దఅష్ట్యా రంగారెడ్డి-హైదరాబాద్ జిల్లాలకు బలమైన లీడర్‌షిప్ అవసరం. ఇక్కడ మల్రెడ్డి రంగారెడ్డి మరియు మైనారిటీ నేతల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వీటితో పాటు నార్త్ తెలంగాణలో పార్టీ కోసం శ్రమించిన నేతలకు గుర్తింపు ఇవ్వాలి. ఈ నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి గడ్డం వివేక్ వెంకటస్వామి పేరు పరిశీలనలో ఉండటంతో పాటు,



ఆదిలాబాద్ సీనియర్ నేత ప్రేమ్‌సాగర్ రావు కూడా రేసులో ఉన్నారు. సీఎం స్వంత జిల్లా అయిన మహబూబ్‌గనర్ నుంచి బీసీ సమీకరణల కోసం స్థానం పెంచే క్రమంలో శ్రీహరి ముదిరాజ్ పేరు పరిశీలనలో వుంది.



## రేవంత్ ప్రభుత్వానికి యాసిడ్ టెస్ట్

ఈ ఢిల్లీ పర్యటన కేవలం మంత్రివర్గ విస్తరణ ముగింపు మాత్రమే కాదు.. రాబోయే సార్వత్రిక ఎన్నికలకు బేస్ సెట్ చేసే ప్రక్రియ. అసంతఅప్తులను చల్లార్చుకుంటూ, అటు ప్రాంతీయ, ఇటు సామాజిక సమీకరణాలను బ్యాలెన్స్ చేస్తూ రేవంత్ రెడ్డి మరియు హైకమాండ్ తీసుకునే నిర్ణయాలు తెలంగాణ కాంగ్రెస్ భవిష్యత్తును శాసిస్తాయనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. అందువల్ల మంత్రిత్వ శాఖల కేటాయింపు అనేది రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఒక 'యాసిడ్ టెస్ట్' లాంటిది. సీఎం తన అదనపు శాఖలను సమర్థులకు పంచిపెట్టి.. పనితీరు మందగించిన మంత్రుల శాఖలను మార్చడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన ద్వితీయార్థ పాలనలో మరింత దూకుడు ప్రదర్శించబోతోందనే సంకేతాన్ని ఇవ్వనుంది.

## బలంగా వినిపిస్తున్న రాములమ్మ పేరు

తెలంగాణ క్యాబినెట్ రేసులో సీనియర్ నేత, కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి (రాములమ్మ) పేరు అత్యంత బలంగా వినిపిస్తోంది. కొండా సురేఖ చుట్టూ ముసురుకున్న వివాదాల నేపథ్యంలో, ఆమెను మంత్రివర్గం నుండి తప్పిస్తే ఆ స్థానాన్ని భర్తీ చేయడానికి విజయశాంతి సరైన ప్రత్యా మ్నాయంగా హైకమాండ్ భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో విస్తఅత ప్రచారం జరుగుతోంది. డిసిప్లినరీ కమిటీ సిఫార్సుల మేరకు ఒకవేళ బీసీ మహిళా మంత్రి అయిన కొండా సురేఖపై హైక మాండ్ చర్యలు తీసుకుని మంత్రివర్గం నుండి తప్పిస్తే, ప్రతిపక్షాల నుండి వచ్చే విమర్శలను తిప్పికొట్టడం కాంగ్రెస్‌కు పెద్ద సవాలుగా మారుతుంది. ఒక బీసీ మహిళా నేతను తొలగించినప్పుడు, ఆ స్థానంలో అంతే బలమైన మరియు జనాదరణ ఉన్న మరో బీసీ మహిళా నేతను కూర్చోబెట్టాలి. ఈ సమీకరణంలో విజయశాంతి పేరు పక్కాగా సరిపోతుందని ఢిల్లీ పెద్దలు భావిస్తున్నారు. రాజకీయ వర్గాల సమాచారం ప్రకారం, విజయశాంతి ఇప్పటికే ఢిల్లీ కేంద్రంగా ముమ్మరంగా పావులు కదుపుతున్నారు. గతంలో తను బీజేపీ ఆహ్వానాన్ని కాదని కాంగ్రెస్‌లో చేరినప్పుడు, సోనియా గాంధీ తనకు తగిన గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చారని, దాన్ని నెరవేర్చడానికి ఇదే సరైన సమయమని ఆమె సెంటిమెంట్ కార్డ్‌ను వాడుతున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధిష్ఠానంలోని అగ్రనాయకత్వంతో ఆమెకున్న పాత సాన్నిహిత్యం ఈ రేసులో ప్లస్ పాయింట్ కానుంది.విజయశాంతి తనది ఉమ్మడి వరంగల్ జిల్లా అనే అంశాన్ని కూడా హైకమాండ్ ముందు ఉంచారు. ఒకవేళ వరంగల్ జిల్లాకు చెందిన కొండా సురేఖను క్యాబినెట్ నుండి తొలగిస్తే, అదే జిల్లాకు చెందిన విజయశాంతికి మంత్రి పదవి ఇవ్వడం ద్వారా జిల్లా బ్యాలెన్స్ కూడా కుదురుతుంది.బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుల రాజకీయ విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టగల గట్టి వాయిస్ ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్‌లో తక్కువగా ఉందనే భావన ఉంది. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గన్న విజయశాంతికి ఉన్న మాస్ ఇమేజ్, రాబోయే స్థానిక సంస్థల మరియు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో పార్టీకి పెద్ద అసెట్ అవుతుందని అధిష్ఠానం యోచి స్తోంది. అయితే ఇటీవల శాసనమండలిలో విజయశాంతి తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుపై సొంత కాంగ్రెస్ ప్రభుత్వంపైనే అసంతఅప్తి వ్యక్తం చేస్తూ నిలదీశారు. ఇది కాంగ్రెస్ అంతర్గత వర్గాల్లో కొంత చర్చకు దారితీసింది. విజయశాంతితో పాటు, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కోసం ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు బీసీ మరియు మహి ళా కోటా కింద ఢిల్లీలో గట్టిగా లాబీయింగ్ చేస్తుండటం గమనార్హం. ఏది ఏమైనా శాసనమండలి సభ్యురాలిగా (ఎంఎల్‌సీ) ఉన్న విజయశాంతికి ఎలాంటి ఉపఎన్నికల అవసరం లేకుండా నే రుగా మంత్రి పదవి చేపట్టే వెసులుబాటు ఉంది. సామాజిక న్యాయం మరియు మహిళా ప్రాతినిధ్యాన్ని కాపాడుకుంటూ, పార్టీకి కొత్త జోష్ తీసుకురావడానికి రేవంత్ రెడ్డి మరియు ఏఐసీసీ విజయశాంతి వైపు మొగ్గు చూపే అవకాశాలు చాలా ఎక్కువగా కనిపిస్తున్నాయి

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




నిష్పక్షపాత వార్తల సమాహారం

# నేటిధాత్రి®


22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక





మంగళవారం 01-09-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 141 రూ॥ 6.00







# State Cabinet Expansion Efforts Reach a Critical Stage

- Revanth and Bhatti hold a series of meetings with Delhi leaders
- Ministers with poor performance likely to be dropped?
- Axing of those embroiled in controversies seems certain?
- High Command deeply dissatisfied with instances of indiscipline
- Rajgopal Reddy and Sudarshan Reddy in the race for cabinet berths
- 'Ramulamma' (Vijayashanti) strongly emerging as a contender
- Vijayashanti recognized as a firebrand leader capable of countering Harish and KTR
- Party leadership keeping the upcoming GHMC elections in mind
- Priority to be given to districts currently lacking representation
- Revanth likely to be relieved of the burden of multiple portfolios

**Hyderabad , Neti Dhathri :**
As the Congress government in Telangana crosses the 1,000-day milestone in office, the long-delayed issue of cabinet expansion and reshuffle has reached a decisive stage in Delhi. The series of meetings being held by Chief Minister A. Revanth Reddy, Deputy CM Bhatti Vikramarka, and other senior leaders with the AICC top leadership signals imminent, major changes. This exercise has gained significant importance due to strategic moves that go beyond merely filling vacancies—such as removing underperforming ministers and taking action against leaders embroiled in controversies. The party high command is deeply dissatisfied with the recent internal disputes and breaches of party discipline surrounding Forest Minister Konda Surekha. This expansion is likely to serve not only as a means to induct new faces but also as a tool to safeguard the party's reputation by removing controversial figures from the cabinet. Should Surekha be dropped, the high command faces the challenge of selecting an alternative leader from the same social group (BC), making this a critical political "surgery." The upcoming cabinet expansion is not merely a process of filling vacant posts; the high command appears engrossed in formulating a precise "mathematical equation" designed to quell internal dissent and fortify the party for the impending Greater Hyderabad Municipal Corporation (GHMC) and local body elections. Notably, this expansion will reflect the "social justice" formula championed by Chief Minister A. Revanth Reddy. While the previous expansion prioritized Dalit (SC) and Backward Class (BC) communities, the high command is now focusing on balancing representation among the various sub-castes within these groups. Moreover, this cabinet expansion is not merely about filling two or three vacant berths. Against the backdrop of recent controversies and internal rifts surrounding ministers like Konda Surekha, the High Command aims to send a strong message to the public: "Positions for performers, ouster for the controversial." While balancing the dominance of the Reddy faction, the Congress party is fortifying itself for the upcoming local body elections by prioritizing BC and SC communities, which possess strong vote banks at the grassroots level. Simultaneously, AICC General Secretary KC Venugopal is considering not just filling vacancies but also reshuffling the portfolios of certain incumbent ministers who have failed to deliver the expected results. It is noteworthy that senior leaders like TPCC President B. Mahesh Kumar Goud and Legislative Council Chairman Gutta Sukhender Reddy also strongly believe that the government's image would be enhanced more effectively through a portfolio reshuffle rather than a simple expansion.

## Relief for Revanth from the extra burden!

While the maximum limit for the Telangana cabinet is 18, there are currently 15 ministers—including Chief Minister Revanth Reddy—following previous inductions; technically, three seats remain vacant. However, the party high command intends to inject new momentum into the administration during this latest expansion not only by inducting new members but also by transferring critical portfolios—currently held by the CM—to others. At present, Chief Minister Revanth Reddy retains over ten key portfolios, including General Administration and Law & Order, alongside Municipal Administration & Urban Development and the Education Department. With the Greater Hyderabad (GHMC) elections approaching, the crucial Municipal Administration portfolio is likely to be entrusted to a senior leader from either Hyderabad or Ranga Reddy district. Similarly, given the need for educational reforms and the need to address issues faced by the unemployed, the Education portfolio is expected to be handed over to a capable senior leader. If P. Sudarshan Reddy (Nizamabad) joins the cabinet, his past experience suggests he could secure a top-tier portfolio like Municipal Administration or Home Affairs. Meanwhile, senior leader Komatireddy Rajagopal Reddy (Nalgonda) is expected to be allocated a portfolio related to the infrastructur e sector, such as Mining or Housing. If Konda Surekha is dropped due to controversies, there is a strong possibility that the portfolios she currently holds—Women and Child Welfare, as well as Culture and Tourism—will be allocated to Vijayashanti. It is noteworthy that Gadwal Vijayalakshmi is also in the race.

## Key Districts Lacking Representation

There is criticism that key regions such as Nizamabad, Ranga Reddy, and the undivided Hyderabad district lack adequate representation in the current cabinet. With the upcoming Greater Hyderabad Municipal Corporation (GHMC) elections in mind, there is a need to accommodate strong leaders from the city. By applying the "social justice" formula previously adopted by the Congress party, there is a likelihood that priority will be given to Backward Classes (BC), minorities, and Scheduled Tribes (ST). Names such as Komatireddy Rajagopal Reddy, Gaddam Vivek Venkatswamy, Sudarshan Reddy, Vemulawada MLA Adi Srinivas, and MLC Vijayashanti are strongly circulating as contenders for the cabinet. Additionally, KV Gangarao is actively lobbying for his daughter, Gadwal Vijayalakshmi (Chairperson of the Women's Commission), under the BC quota. AICC General Secretary KC Venugopal had previously expressed dissatisfaction regarding the performance of certain ministers. At the same time, it is noteworthy that senior leaders are expressing the view that key portfolios—such as Home or Municipal Administration (MAUD)—should be allocated to capable leaders to inject fresh momentum into the government's administration.

## The Munnuru Kapu and Mudiraj Contenders

There is intense competition for the BC (Backward Classes) vote bank, which constitutes a significant portion of Telangana's population. Speculation is rife that a cabinet berth is almost certain for Vemulawada MLA Adi Srinivas, a senior leader from the Munnuru Kapu community. If, due to technical reasons, he does not secure a ministerial post, it is understood that he might be appointed as 'Chief Whip'—a position that carries cabinet rank. Srihari Mudiraj (Mahabubnagar) is another prominent name circulating in political circles. Given that the Mudiraj community had previously leaned towards the Congress, increasing their representation has become a necessity. Lobbying for the women's quota is also intense; K. Keshava Rao, a government advisor, is strongly proposing the name of his daughter, Gadwal Vijayalakshmi—currently the Chairperson of the Women's Commission—for a position under the BC quota.

## Dissatisfaction Among Reddy and Velama Communities

Currently, the cabinet includes four members from the Reddy community, including CM Revanth himself. This has led to some dissatisfaction among veteran Congress leaders belonging to the Reddy and Velama communities. Against this backdrop, the names of two senior Reddy leaders—Komatireddy Rajagopal Reddy (Nalgonda) and Ponnala Sudarshan Reddy (Nizamabad)—are under consideration. However, to avoid upsetting the social balance, the High Command appears poised to implement a "performance review" strategy: replacing one or two underperforming incumbent Reddy ministers with these leaders. The absence of a Muslim minority representative in the current cabinet is viewed as a significant drawback. Since no Muslim MLAs were elected on a Congress ticket, Rahul Gandhi and Kharge are deliberating on how to fill this quota through alternative channels rather than via MLC appointments.

## Regional Equations

In the previous expansion, undivided districts like Nizamabad, Ranga Reddy-Hyderabad, and Adilabad received no representation at all. Rectifying this oversight is crucial for Revanth Reddy, both administratively and politically. Consequently, there is a possibility of providing representation to Sudarshan Reddy from Nizamabad district. Strong leadership is required for the Ranga Reddy-Hyderabad region, particularly in view of the Greater Hyderabad elections; the names of Malreddy Ranga Reddy and minority leaders are under consideration here. Additionally, leaders who have worked hard for the party in North Telangana deserve recognition. Against this backdrop, the name of Gaddam Vivek Venkatswamy from the undivided Adilabad district is being considered, while senior Adilabad leader Premsagar Rao is also in the race. To address BC (Backward Class) equations, the name of Srihari Mudiraj is being considered for a berth from Mahabubnagar, the Chief Minister's home district.

## An Acid Test for Revanth's Government

This Delhi visit is not merely about concluding the cabinet expansion; it is a process of laying the groundwork for the upcoming general elections. There is no doubt that the decisions taken by Revanth Reddy and the High Command—balancing regional and social equations while placating disgruntled members—will determine the future of the Telangana Congress. Therefore, the allocation of ministerial portfolios serves as an 'acid test' for Revanth Reddy's government. By distributing his additional portfolios to capable leaders and reassigning the portfolios of ministers whose performance has lagged, the Chief Minister is set to signal that the Congress government will adopt a more aggressive approach during the second half of its term.

## 'Ramulamma's' Name Gains Strong Traction

The name of senior leader and Congress MLC Vijayashanti (popularly known as 'Ramulamma') is strongly circulating as a contender for the Telangana cabinet. Amidst the controversies surrounding Konda Surekha, there is widespread speculation in political circles that the High Command views Vijayashanti as a suitable replacement should Surekha be dropped from the cabinet. If the High Command acts on the disciplinary committee's recommendations and removes BC woman minister Konda Surekha from the cabinet, countering opposition criticism will become a major challenge for the Congress. Replacing a BC woman leader requires appointing another equally strong and popular BC woman leader in her place. Party leaders in Delhi believe that Vijayashanti fits this equation perfectly. According to political circles, Vijayashanti is already actively lobbying in Delhi. She is reportedly playing the sentiment card, reminding the leadership that when she joined the Congress—declining an invitation from the BJP—Sonia Gandhi had promised her due recognition, and arguing that this is the right time to fulfill that pledge. Her long-standing rapport with the top leadership of the Congress High Command is expected to be an advantage in this race. Vijayashanti has also highlighted the fact that she hails from the undivided Warangal district; if Konda Surekha (also from Warangal) is removed from the cabinet, appointing Vijayashanti would maintain regional balance. There is a prevailing view that the Telangana Congress currently lacks a strong voice capable of effectively countering the political attacks from top BRS leaders like KCR, KTR, and Harish Rao. The party leadership believes that the mass appeal of Vijayashanti—who played an active role in the Telangana movement—will be a major asset in the upcoming local body and Greater Hyderabad elections. However, she recently questioned her own Congress government in the Legislative Council, expressing dissatisfaction over the implementation of promises made to Telangana activists; this sparked some debate within Congress circles. It is also noteworthy that Government Advisor K. Keshav Rao is actively lobbying in Delhi for GHMC Mayor Gadwal Vijayalakshmi under the BC and women's quotas, alongside the push for Vijayashanti. In any case, as a Member of the Legislative Council (MLC), Vijayashanti has the flexibility to assume a ministerial post directly without the need for a by-election. There is a strong likelihood that Revanth Reddy and the AICC will favor Vijayashanti to inject new energy into the party while upholding principles of social justice and women's representation.




నేటిధాత్రి ®

నిష్పక్షపాత వార్తల నిలయం

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక




మంగళవారం 01-09-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 141 రూ॥ 6.00


# భగీరథ ప్రయత్నంతో కరువు సీమకు కృష్ణమ్మ

## 30 ఏళ్ల సాకారం..వెలిగొండ తొలిదశ ప్రారంభించిన సీఎం చంద్రబాబు







- నల్లమల కొండలను చీల్చుకుని నల్లమల సాగర్‌కు కృష్ణా జలాలు
- తొలిదశతో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు.. 4 లక్షల మందికి తాగునీరు
- కృష్ణా జలాలకు జలహారతి.. సాష్టాంగ నమస్కారం చేసిన సీఎం
- 2028 నాటికి రెండోదశ పూర్తి.. మార్కాపురంలో కృష్ణా పుష్కరాలు

మార్కాపురం, నేటిధాత్రి:
మూడు దశాబ్దాలుగా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలు ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు కల సాకారమైంది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం జాతికి అంకితం చేశారు. దోర్నాల మండలం గంటవానిపల్లె వద్ద నల్లమల కొండల్లోని జంట సొరంగాల నుంచి వెలువడిన కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి జలహారతి ఇచ్చారు.
అనంతరం ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి సూచికగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కరవు నేలను తాకిన కృష్ణా జలాలకు సీఎం సాష్టాంగ నమస్కారం చేశారు. శ్రీశైలం జలాశయంలోని కొల్లం వాగు నుంచి గురుత్వాకర్షణ ద్వారా తరలించిన కృష్ణా జలాలు వెలిగొండ జంట సొరంగాల మీదుగా గంటవానిపల్లె అక్విడెక్టుకు చేరుకుని నల్లమల సాగర్ వైపు పరుగులు తీశాయి. నల్లమల కొండలను చీల్చుకుని కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మకు స్థానిక మహిళలు, ప్రజలు పుష్పాలతో ఘన స్వాగతం పలికారు.
ప్రత్యేక పూజల అనంతరం పవిత్ర జలాలను సీఎం చంద్రబాబు

12 లో

## వెలిగొండపై రాజకీయ రగడ

- జగన్ హయాంలో మోసం.. కూటమి వచ్చాకే పూర్తి: మంత్రులు
- దశాబ్దాల కల సాకారం: పవన్ కల్యాణ్

మార్కాపురం/అమరావతి, :
వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా వైసీపీ, కూటమి నేతల మధ్య మాటల యుద్ధం సాగింది. ప్రాజెక్టు

12 లో

## విశాఖలో ఏఐజీ ఆసుపత్రి

- రూ.2 వేల కోట్ల పెట్టుబడి.. 9 వేల మందికి ఉపాధి
- శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేశ్



విశాఖపట్నం, నేటిధాత్రి:
విశాఖలో ఏఐజీ హాస్పిటల్స్ నిర్మాణానికి మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఎండాడలో డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డితో

12 లో



## కృష్ణా జలాల దోపిడీపై రేవంత్ మౌనం

- తెలంగాణకు తీరని ద్రోహం: మాజీ మంత్రి హరీశ్‌రావు
- ఏపీకి కృష్ణా జలాల తరలింపుపై ప్రభుత్వం స్పందించాలి

హైదరాబాద్, నేటిధాత్రి:
కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరలిస్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి మౌనం వహిస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్

12 లో

## మూసారాంబాగ్ బ్రిడ్జి ప్రారంభం

- రూ.52 కోట్లతో 400 మీటర్ల హైలెవల్ వంతెన
- 1.50 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకునేలా నిర్మాణం
- అంబర్‌పేట-మూసారాంబాగ్ రాకపోకలకు భారీ ఊరట
- బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు



హైదరాబాద్, నేటిధాత్రి:
మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. రూ.52 కోట్లతో 400 మీటర్ల పొడవున నిర్మించిన ఈ వంతెన 1.50 లక్షల క్యూసెక్కుల మూసీ వరదను తట్టుకునేలా పటిష్టంగా నిర్మించారు. దీంతో అంబర్‌పేట-మూసారాంబాగ్ ప్రాంతాల మధ్య రాకపోకలు సులభతరం కానున్నాయి.
అనంతరం అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. "పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఈ వంతెన ఎందుకు నిర్మించలేదు? రెండేళ్లలో మేం పూర్తి చేశాం" అని ప్రశ్నించారు.
హైదరాబాద్ వేగంగా విస్తరిస్తున్నప్పటికీ అందుకు అనుగుణంగా మౌలిక వసతులు పెరగలేదని సీఎం అన్నారు. ప్రణాళికాబద్ధంగా విశ్వనగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు వరదల సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని చెప్పారు. బతుకమ్మకుంటను ఆక్రమణల నుంచి హైడ్రా ద్వారా విముక్తి చేసి ఆడబిడ్డలకు బహుమతిగా ఇచ్చామని రేవంత్‌రెడ్డి తెలిపారు. "చెరువుల్లో ఆక్రమణలు తొలగిస్తున్నాం.. విల్లాలు, ఫామ్‌హౌస్‌లు మేం కట్టుకోలేదు" అని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. "పదేళ్లలో రూ.7.50 లక్షల కోట్ల అప్పులు చేశారు. నెలకు రూ.7,500 కోట్ల అసలు, వడ్డీ చెల్లిస్తున్నాం" అని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలలకు ఒకసారి వేతనాలు ఇచ్చేవారని సీఎం ఆరోపించారు. గత 100 రోజుల్లో రూ.6 వేల కోట్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ విడుదల చేశామనిచెప్పారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని విమర్శించిన రేవంత్‌రెడ్డి.. "రెండేళ్లలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం" అని వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆర్టీసీకి రూ.11 వేల కోట్లు చెల్లించామని, రైతుల కోసం రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. "విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపిస్తున్నాం. మాది ప్రజా ప్రభుత్వం.. ప్రజాపాలన అంటే ఇదే" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## యూత్ కాంగ్రెస్ దాడి హేయం

- బీజేపీ కార్యాలయ రక్షణలో పోలీసుల వైఫల్యం
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం



హైదరాబాద్,నేటిధాత్రి:
హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేసి, బీజేపీ కార్యాలయ గేటుకు నల్లరంగు పూస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పట్టపగలు జాతీయ పార్టీ కార్యాలయంపై దాడి జరుగుతుంటే ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోందని నిలదీశారు.
ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టం ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు. పోలీసుల వైఫల్యానికి మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకత్వం స్పందించకపోతే ఆ పార్టీ కార్యాలయాలను బీజేపీ శ్రేణులు దిగ్బంధిస్తాయని హెచ్చరించారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

## ప్రయాణికుల రద్దీ కనిపిస్తే.. ఆర్టీసీ చార్జీల మోత!

- మహాలక్ష్మి ఉచిత ప్రయాణం మాటున ఆర్టీసీ 'స్పెషల్' బాదుడు
- హనుమకొండ-ఉప్పల్ రింగ్‌రోడ్‌కు రూ.570.. ప్రయాణికుల జేబులకు చిల్లు
- స్పెషల్ బస్సుల పేరుతో దోపిడీ చేస్తున్నారంటూ ప్రయాణికుల ఆగ్రహం










వరంగల్ జిల్లా ప్రతినిధి, నేటిధాత్రి:
మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని చెబుతున్న ఆర్టీసీ.. రద్దీ సమయాల్లో మాత్రం ప్రయాణికులపై అదనపు చార్జీల భారం మోపుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రయాణికులు ఎక్కువగా కనిపిస్తే చాలు.. సాధారణ బస్సులకు బదులు 'స్పెషల్' బస్సులు తెరపైకి వస్తున్నాయని, వాటి పేరుతో అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు మండిపడుతున్నారు.

### హనుమకొండ నుండి ఉప్పల్ కు రూ.570 చార్జీ ఎందుకు?

హనుమకొండ నుంచి ఉప్పల్ రింగ్‌రోడ్ వరకు రాజధాని బస్సు టికెట్ రూ.410 మాత్రమే తీసుకోవాల్సి ఉండగా స్పెషల్ బస్సు పేరుతో రూ.570 వరకు చార్జీ ఎందుకు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.సాధారణ సర్వీసులతో పోలిస్తే స్పెషల్ బస్సులకు అదనపు చార్జీలు విధించడంపై వారు ప్రశ్నిస్తున్నారు. పండుగలు, సెలవులు, వారాంతాల్లో రద్దీ పెరిగినప్పుడు ఇదే అదనుగా భావించి స్పెషల్ బస్సుల పేరుతో ప్రయాణికుల జేబులకు చిల్లు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### మహాలక్ష్మికి ఫ్రీ ప్రయాణం.. ఇతర సర్వీసులకు ఫుల్ బాదుడు!

మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని ప్రభుత్వం చెబుతుండగా.. మరోవైపు రద్దీ సమయాల్లో స్పెషల్ బస్సుల పేరుతో అధిక చార్జీలు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఉచిత ప్రయాణం అందిస్తున్నామనే పేరుతో ఒక చేత్తో ప్రయోజనం కల్పిస్తూ.. మరో చేత్తో ఇతర ప్రయాణికులపై అదనపు భారం మోపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.


### రద్దీకి ఆర్టీసీ అధికారుల పరిష్కారం ఇదేనా?..

ప్రయాణికుల సంఖ్య పెరిగినప్పుడు అదనపు బస్సులు నడపడం ఆర్టీసీ బాధ్యత అని, అయితే ఆ రద్దీని అవకాశంగా తీసుకుని ప్రత్యేక చార్జీలు వసూలు చేయడం సరికాదని ప్రయాణికులు అంటున్నారు. సాధారణ బస్సుల సంఖ్య పెంచకుండా స్పెషల్ సర్వీసుల పేరుతో అధిక చార్జీలు వసూలు చేయడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటని నిలదీస్తున్నారు.

### అదనపు చార్జీలపై స్పష్టత ఇవ్వాలి.

స్పెషల్ బస్సులకు ఏ ప్రాతిపదికన చార్జీలు నిర్ణయిస్తున్నారు? సాధారణ సర్వీసులతో పోలిస్తే ఎంత అదనంగా వసూలు చేస్తున్నారు? ఆర్టీసీ నిబంధనల ప్రకారమే ఈ చార్జీలు ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రయాణికులు కోరుతున్నారు.ప్రయాణికులపై అదనపు భారం పడకుండా స్పెషల్ సర్వీసుల చార్జీలను పునఃసమీక్షించాలని, రద్దీ ప్రాంతాలకు సాధారణ సర్వీసులను పెంచాలని వారు డిమాండ్ చేస్తున్నారు. 'మహాలక్ష్మి' పేరుతో ఒకవైపు ఉచిత ప్రయాణం.. మరోవైపు 'స్పెషల్' పేరుతో చార్జీల మోత ఎందుకని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.

### స్పెషల్ బస్సులకు అదనపు చార్జీలు:వరంగల్-1 డిపో మేనేజర్ పుప్పాల అర్పణ వివరణ



పండుగలు, ప్రయాణికుల రద్దీ దృష్ట్యా నడుపుతున్న స్పెషల్ బస్సులకు అదనపు చార్జీలు వసూలు చేస్తున్నట్లు వరంగల్--1 డిపో మేనేజర్ పుప్పాల అర్పణ తెలిపారు. ఈ విషయంపై నేటిధాత్రి ప్రతినిధి వివరణ కోరగా ఆమె మాట్లాడుతూ.. హనుమకొండ నుంచి హైదరాబాద్‌కు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటం, తిరుగు ప్రయాణంలో ప్రయాణికులు తక్కువగా ఉండటంతో వన్‌వే ట్రాఫిక్ పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఈ కారణంగా స్పెషల్ బస్సులకు అదనపు చార్జీలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రోజువారీ షెడ్యూల్ బస్సులు యథావిధిగా నడుస్తున్నాయని, వాటికి సాధారణ చార్జీలే ఉంటాయని చెప్పారు. తిరుపతి, ఇతర ప్రాంతాలకు నడిపే బస్సులను అవసరాన్ని బట్టి హైదరాబాద్‌కు స్పెషల్ సర్వీసులుగా నడుపుతున్నామని, ఆ స్పెషల్ బస్సులకు మాత్రమే అదనపు చార్జీలు వసూలు చేస్తున్నామని డిపో మేనేజర్ స్పష్టం చేశారు.

## గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా హైదరాబాద్

- ప్రపంచ టాప్ యూనివర్సిటీలతో కీలక ఒప్పందాలు
- తెలంగాణ రైజింగ్‌కు మరో బిగ్ బూస్ట్



హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేసింది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం బ్రిటన్, అమెరికా పర్యటనలో ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థలతో కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది.
నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ లండన్ హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌ల ఏర్పాటుకు ముందుకొచ్చాయి. హార్వర్డ్ యూనివర్సిటీ హైదరాబాద్‌లో ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులు నిర్వహించేందుకు అంగీకరించింది. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, ఎంఐటీ, లండన్ బిజినెస్ స్కూల్, ఇంపీరియల్ కాలేజ్ ప్రతినిధులతోనూ చర్చలు జరిగాయి.

### యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు

ప్రపంచస్థాయి విద్య, నైపుణ్యాలు తెలంగాణ యువతకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2034 నాటికితెలంగాణను ఒక ట్రిలియన్, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో గ్లోబల్ నాలెడ్జ్ హబ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.
ప్రపంచస్థాయి విద్యాసంస్థలు, పరిశోధన, పరిశ్రమలను అనుసంధానం చేసి హైదరాబాద్‌ను విద్య-నైపుణ్యాల గ్లోబల్ కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోంది.

## మార్చి నాటికి లక్ష ఉద్యోగాల భర్తీ

**వారానికి ఒక ఉద్యోగ నోటిఫికేషన్.. రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి**



మహబూబాబాద్, నేటిధాత్రి:
వచ్చే మార్చి నాటికి రాష్ట్రంలో లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి తెలిపారు. వారానికి ఒక ఉద్యోగ నోటిఫికేషన్ విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మానుకోటలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పోలీస్ ఉద్యోగాల శిక్షణ శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. వచ్చే డిసెంబరులో మరో పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని, పోలీస్ నియామకాలను మూడు విడతల్లో చేపడతామని వెల్లడించారు.
గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నియామక పరీక్షల ప్రశ్నపత్రాలు లీకైన ఘటనలు చోటుచేసుకున్నాయని విమర్శించారు. ప్రస్తుతం నియామక ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.

## రైతుల ప్రయోజనాలను తాకట్టు పెడతారా?



- ఢిల్లీ లాబీయింగ్ కోసం తెలంగాణ నీళ్లను ఏపీకి అప్పగిస్తారా?
- రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ఫైర్

హైదరాబాద్, నేటిధాత్రి:
ఏపీ ప్రభుత్వం తెలంగాణ నీటిని అక్రమంగా తరలిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం అభ్యంతరం చెప్పడం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ఆరోపించారు. ఢిల్లీ లాబీయింగ్ కోసం తెలంగాణ రైతుల ప్రయోజనాలను తాకట్టు పెడతారా? అని ప్రశ్నించారు.
తెలంగాణ నీళ్ల తరలింపును అడ్డుకోకపోవడం అంటే అనుమతి ఇచ్చినట్లేనని విమర్శించారు. కృష్ణా జలాల తరలింపును అడ్డుకోకుండా నల్గొండ ఆయకట్టుకు ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు.
రైతుల హక్కుల కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో సెప్టెంబర్ 3న మిర్యాలగూడలో రైతు మహాధర్నా నిర్వహిస్తున్నట్లు జగదీష్‌రెడ్డి ప్రకటించారు.

# పంటకు గడ్డి మందు పిచికారీ



▶▶పంచాయతీకి ముందు రాత్రి ట్రాక్టర్‌తో దున్నే యత్నం....

▶▶పోలీసులకు రైతు ఫిర్యాదు...

**భూపాలపల్లి, నేటిధాత్రి:** వారసత్వంగా వచ్చిన సాగు భూమిపై కొందరు అక్రమంగా హక్కులు పొందడమే కాకుండా, పంటలను నాశనం చేస్తున్నారని భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 11వార్డు వేశాలపల్లి గ్రామానికి చెందిన రైతు మూడ్కే సమ్మయ్య ఆరోపించారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.తన తల్లిదండ్రులు మూడ్కే మల్లయ్య, ఐలమ్మ మృతి అనంతరం వారి వారసుడిగా వారు సంపాదించిన జంగేడు శివారులోని సర్వే నంబర్లు 533, 530/ఏ, 581, 582, 623/బీ, 785, 787, 915లో మొత్తం 4.27 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నానని సమ్మయ్య పేర్కొన్నారు. జంగేడు శివారులోని సర్వే నంబర్లు 533, 530/ఏ, 581, 582, 623/బీ, 785, 787, 915లో మొత్తం 4.27 ఎకరాల భూమితో పాటు 26 గుంటల ఖాళీ స్థలం, అందులోని ఇంటిని కూడా మొత్తం మా పెద్ద బావ దొంగల కొమురయ్య, ఆయన కుమారులైన రాణాప్రతాప్, రణధీర్, భార్య కమల పేర్లపై భూములను పట్టా చేయించుకున్నారని ఆరోపించారు.

▶▶**పంటకు గడ్డి మందు పిచికారీ....** గత నెలలో తాము సాగు చేసిన పొలంలో గడ్డి మందు పిచికారీ చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఐలయ్య తెలిపారు. ఈ సమస్యను పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ ద్వారా పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారని చెప్పారు. శనివారం పంచాయతీ జరగాల్సి ఉండగా, అంతకుముందు రాత్రి ట్రాక్టర్‌తో తమ పొలాన్ని దున్నేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. గ్రామస్తులు గమనించడంతో ట్రాక్టర్‌తో అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు.

▶▶**మరో ఎకరం ఆరు గుంటలపై కూడా వివాదం....**

తల్లిదండ్రులు జీవించి ఉన్న సమయంలో సర్వే నంబర్ 533లోని ఎకరం ఆరు గుంటల భూమిని తన రెండో అక్క బొంతల తిరుమల శ్రీనివాస్ దంపతులకు పసుపు కుంకుమ కింద ఇచ్చినట్లు ఐలయ్య తెలిపారు. తల్లిదండ్రుల మరణం అనంతరం ఆ భూమిని కూడా తన పెద్ద బావ పట్టా చేసుకున్నారని ఆరోపించారు.తమను నమ్మించి భూములను ఇతరుల పేర్లపై పట్టా చేయించారని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని రైతు సమ్మయ్య కోరారు.

# 21వ వార్డులో వేగంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ



**పరకాల, నేటిధాత్రి:** మున్సిపాలిటీ 21వ వార్డులోని 60వ బూత్ పరిధిలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది.కౌన్సిలర్ సుదమల్ల రమేష్ ఆధ్వర్యంలో బూత్ స్థాయి ఏజెంట్ల సమక్షంలో పౌరులకు నోటీసులు అందజేశారు.నోటీసులు అందుకున్న వారు వివరాలను పరిశీలించి,అవసరమైన దరఖాస్తులను సెప్టెంబర్ 18లోపు బూత్ స్థాయి ఏజెంట్లకు సమర్పించాలని రమేష్ కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొయ్యడ శ్రీనివాస్,బండి శ్రీధర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒంటేరు శ్రావణ్ కుమార్,డీసీసీ కార్యదర్శి ఎం.డి.జాఫర్ రిజ్వి పాల్గొన్నారు.

# వరి విత్తనాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి



**పరకాల, నేటిధాత్రి:** వరి విత్తనాల వినియోగం,కొనుగోలు వివరాలను రైతులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని పరకాల క్లస్టర్ ఏఈఓ శరత్ సూచించారు.సొంత విత్తనాలను వినియోగిస్తున్న రైతులు,పరిశోధనా కేంద్రాలు లేదా ప్రభుత్వ సంస్థల నుండి విత్తనాలు పొందిన వారు ఏఈఓను సంప్రదించి నమోదు చేసుకోవాలి.ప్రైవేట్ విత్తనాల దుకాణాల నుంచి కొనుగోలు చేసిన రైతులు సంబంధిత డీలర్ వద్దే ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే క్వింటాలుకు రూ.500 బోనస్ అందుతుందని ఏఈఓ శరత్ పేర్కొన్నారు.రైతులు ఆలస్యం చేయకుండా వెంటనే నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.

# జీఓ 97 రద్దు చేయాలి



▶▶ఎస్‌బీటీఈటీలోనే పాలిటెక్నిక్ విద్య కొనసాగించాలి...

▶▶ప్రజావాణిలో బీఆర్ఎస్వీ నాయకుల ఫిర్యాదు....

**మంచిర్యాల, నేటిధాత్రి:** పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌బీటీఈటీ) పరిధి నుంచి మార్చేలా ఉన్న జీఓ 97ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్వీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బదికెల శ్రావణ్ డిమాండ్ చేశారు.బీఆర్ఎస్వీ మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షుడు దగ్గుల మధుకుమార్ ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఈ మేరకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బదికెల శ్రావణ్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యకు సంబంధించిన నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు.ప్రభుత్వం ఎలాంటి హడావుడి నిర్ణయాలు తీసుకోకూడదని విద్యార్థులు, అధ్యాపకులు,విద్యా నిపుణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను యథావిధిగా ఎస్‌బీటీఈటీ పరిధిలోనే కొనసాగించాలని,జీఓ 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం కలిగించే నిర్ణయాలపై బీఆర్ఎస్వీ నిశ్శబ్దంగా ఉండదని,విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరంతరం పోరాటం కొనసాగిస్తామని శ్రావణ్ స్పష్టం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల ప్రయోజనాలను కాపాడే నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షుడు దగ్గుల మధుకుమార్,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఆజెయ్ అరుణ్‌కుమార్,జిల్లా నాయకులు సాజిద్ పోటు, శ్రీకాంత్,సుమంత్,సంపత్, జీలకర మహేష్,బెల్లం అరుణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# 2న పరకాలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు



**పరకాల, నేటిధాత్రి:** అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సెప్టెంబరు 2న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు పరకాలకు రానున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు.అమరధామంలో అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించనున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లపై బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో సోమవారం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.రాష్ట్ర నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ హాజరై ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.అమరవీరుల త్యాగాలను స్మరించుకునే కార్యక్రమానికి ప్రజలు,నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాజ్ పురోహిత్ జయంతి లాల్,దేవునూరి మేఘనాథ్, కుక్కల విజయకుమార్,రామన్న,చందుపట్ల రాజేందర్ రెడ్డి,కాచం గురుప్రసాద్,పైండ్ల రంజిత్,దంచనాదుల కిరణ్, దంచనాదుల సత్యనారాయణ,కానుగుల గోపీనాథ్,మెంతుల సురేష్,పిట్ట కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా.. స్నేహానికి అసలైన అర్థం

▶▶అనారోగ్యంతో ఇబ్బందుల్లో ఉన్న మధుసూదన్ రెడ్డి ఎస్ఎస్‌సీ బ్యాచ్ మిత్రుల చేయూత



**గీసుకొండ, నేటిధాత్రి:** కలిసి చదువుకున్న రోజులు ముగిసి దశాబ్దాలు గడిచినా స్నేహబంధం మాత్రం చెదరలేదని గీసుకొండకు చెందిన 1996--97 ఎస్ఎస్‌సీ బ్యాచ్ మిత్రులు నిరూపించారు. అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ సహచరుడు వటుకుల మధుసూదన్ రెడ్డి పరిస్థితిని తెలుసుకున్న మిత్రులు ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. మధుసూదన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న మిత్రులు ఆయన ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. భార్యా పిల్లలతో మాట్లాడి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ వంతు ఆర్థిక సహాయం అందించడంతో పాటు నిత్యావసర సరుకులను ఇచ్చి కుటుంబానికి చేయూతనిచ్చారు. అనారోగ్యం కారణంగా ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఎటువంటి ఇబ్బంది ఎదురైనా వెంటనే తమకు తెలియజేయాలని మిత్రులు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. “మధుసూదన్ కుటుంబం ఒంటరిది కాదు.. మేమంతా మీ వెంటే ఉన్నాం” అంటూ వారికి మనోధైర్యం కల్పించారు. ఆర్థిక సాయం అందించడానికే పరిమితం కాకుండా, కష్టంలో ఉన్న కుటుంబాన్ని పలకరించి ధైర్యం చెప్పడం ద్వారా మిత్రులు నిజమైన స్నేహబంధాన్ని చాటిచెప్పారు. కలిసి చదువుకున్న స్నేహితుడి కోసం సంవత్సరాలు గడిచినా ఒక్కటైన 1996--97 ఎస్ఎస్‌సీ బ్యాచ్ మిత్రుల ఈ చొరవ పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. ఆపదలో ఉన్నవారికి తమకు చేతనైనంత చేయూతనివ్వాలనే మానవీయ సందేశాన్ని అందిస్తూ, స్నేహం అంటే మాటల్లో కాదు.. కష్టకాలంలో అండగా నిలవడంలో ఉందని ఈ మిత్రబృందం తమ ఆచరణతో చాటిచెప్పింది.

# ప్రెస్ క్లబ్ భవనం కోసం స్థలం కేటాయించాలి

## అధికారులకు ప్రజావాణిలో జర్నలిస్టుల వినతి

▶▶ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల సారయ్య....



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ మండల జర్నలిస్టులు ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.మొగుళ్లపల్లి ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 30 మంది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జర్నలిస్టులందరూ కలిసి సమావేశమయ్యేందుకు, చర్చించుకునేందుకు సొంత భవనం అవసరమని వారు తెలిపారు.అదేవిధంగా మండలంలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరు చేయాలని, జర్నలిస్టుల కుటుంబాలకు హెల్త్ కార్డు సౌకర్యం వర్తింపజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల సారయ్య, ప్రధాన కార్యదర్శి ఐలయ్య, కమిటీ సభ్యులు, వివిధ పత్రికలు, ఛానళ్ల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మూడు ప్రజావాణి కి గైర్హాజరు



**నడికూడ, నేటిధాత్రి:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నడికూడ మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ప్రజావాణి కార్యక్రమానికి సమయపాలన



పాటించకుండా కొన్ని శాఖల అధికారులు హాజరు కాగా వారిని సమయపాలన పాటించాలని సమయపాలన పాటించని అధికారులపై కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆలస్యంగా వచ్చినందున తమరు రిజిస్టర్ లో సంతకాలు పెట్టరాదని వారిని హెచ్చరించారు అదే విధంగా మరికొన్ని శాఖల అధికారులు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న మూడు ప్రజావాణి కార్యక్రమాలకు గైహాజరు కావడం జరుగుతున్నది ఫారెస్ట్ శాఖ అధికారులు. ఇరిగేషన్ శాఖ అధికారులు. ఆర్ అండ్ బి శాఖ అధికారులు. ఉద్యానవన శాఖ అధికారులు.ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కాలేదు మూడు ప్రజావాణి కార్యక్రమాలకు గైహాజరైన ఈ నాలుగు శాఖల అధికారులపై తక్షణమే జిల్లా కలెక్టర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరుగుతుందని నిర్లక్ష్యం వీడి ప్రతి సోమవారం మండల పరిషత్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే అన్ని శాఖలు తప్పనిసరిగా హాజరు కావాల్సిందేనని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ తెలియజేశారు. గై హాజరైన నాలుగు శాఖల అధికారులపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం.మండలంలోని ప్రజా సమస్యల కోసమే ప్రజావాణి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటివరకు మండల పరిషత్ లో నిర్వహించిన మూడు ప్రజావాణి కార్యక్రమాలకు ఫారెస్ట్ ఇరిగేషన్ ఆర్ అండ్ బి ఉద్యానవన శాఖ అధికారులు గై హాజరు కావడం సరైన పద్ధతి కాదు అని వారిపై జిల్లా అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఇట్టి శాఖల అధికారులపై చర్యలు తీసుకుంటేనే మరో శాఖ అధికారులు ప్రజావాణి కి హాజరవుతారని మండలంలోని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు తెలియజేశారు మండలంలో ఫారెస్ట్ అధికారులు అసలు ఉన్నారా..?వారు ఎవరు అనేది..?నడికూడ మండలం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఏ ఒక్క ప్రజా ప్రతినిధికి ఆ శాఖ అధికారులు తెలువదని గ్రామాలలో,రోడ్డుకు ఇరువైపులా ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా చెట్లు నరుకుతున్న పచ్చదనం పరిరక్షణ అనే విధానం పాతర పెడుతున్న ఫారెస్ట్ అధికారులు మాత్రం కంటికి కనబడ్డ దాఖలాలు లేవు ఆ శాఖ అధికారులపై ప్రజా ప్రతినిధులు మండిపడ్డారు.

# ఎమ్మెల్యే దొంతిని కలిసిన నూతన పద్మశాలి సంఘం బాధ్యులు

▶▶ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం..నూతన కమిటీకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు...



**నర్సంపేట, నేటిధాత్రి:** ఇటీవల నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ బాధ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షుడు కూచన రవీందర్, ప్రధాన కార్యదర్శి పెండెం భాస్కర్, కోశాధికారి గాజుల రాముతో పాటు సంఘ బాధ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, త్వరలో నిర్వహించనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆహ్వానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సంఘ బాధ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘ బాధ్యులకు అభినందనలు తెలిపారు. కుల బాంధవుల సహాయ సహకారాలతో సంఘాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ తో పాటు పద్మశాలి కుల బాంధవులు, సంఘ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్లకూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వాలి

▶▶ప్రైవేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీశైలం డిమాండ్...



**నర్సంపేట, నేటిధాత్రి:** ప్రభుత్వ పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందించాలని ప్రైవేట్ టీచర్స్ యూనియన్ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి సింగనబోయిన శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రైవేట్ ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అవార్డులు ఉద్యోగ హోదా ఆధారంగా కాకుండా సేవ, బోధనా నాణ్యత, విద్యార్థుల ప్రగతి, సామాజిక సేవ వంటి అంశాల ఆధారంగా అందించాలని కోరారు.రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులకు సమాన అవకాశాలు కల్పించేలా పారదర్శకమైన విధానాన్ని ప్రభుత్వం తీసుకురావాలని శ్రీశైలం కోరారు. ఉపాధ్యాయుడి గొప్పతనం ఆయన పనిచేసే పాఠశాల రకంలో కాదు.. ఆయన తీర్చిదిద్దిన విద్యార్థుల భవిష్యత్తులో ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, పరపల్లి సాంబయ్య, కొనుకటి రాజు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాలకు గడువు పొడిగింపు

▶▶సెప్టెంబర్ 9 వరకు దరఖాస్తులకు అవకాశం....




**నర్సంపేట, నేటిధాత్రి:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2026--27 విద్యా సంవత్సరానికి డిగ్రీ (బీఏ, బీకాం, బీఎస్సీ) కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు గడువును సెప్టెంబర్ 9 వరకు పొడిగించినట్లు నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్, అంబేద్కర్ స్టడీ సెంటర్ సమన్వయకర్త డాక్టర్ వి. పూర్ణచందర్ సోమవారం తెలిపారు.ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్, ఐటీఐ, ఒకేషనల్ లేదా 10o2 కోర్సు ఉత్తీర్ణులైన వారు ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు. వికలాంగులు, ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేకంగా కనీస రుసుము రూ.500తో ప్రవేశం పొందే అవకాశం ఉందని తెలిపారు.ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం స్టడీ సెంటర్‌ను 7382929577 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది కే. నరేష్, బి. శివ తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్‌పై స్పష్టత ఏది?

▶▶డిజిటల్ కీ హోల్డ్‌లో.. నెల రోజులుగా మున్సిపల్ సేవలకు బ్రేక్....

▶▶ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు?: కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్...



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మున్సిపాలిటీలో డిప్యూటేషన్‌పై కొనసాగుతున్న కమిషనర్ డిప్యూటేషన్ గడువు ముగిసినా, కొత్త కమిషనర్‌ను నియమించకపోవడం, ప్రస్తుత కమిషనర్‌కు కొనసాగింపు ఉత్తర్వులు జారీ చేయకపోవడంపై 10వ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ తీవ్రంగా ప్రశ్నించారు. దీనివల్ల మున్సిపాలిటీ డిజిటల్ కీ నెల రోజులుగా హోల్డ్‌లో ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.డిజిటల్ కీ పనిచేయకపోవడంతో డెత్, బర్త్ సర్టిఫికెట్లు, ఇంటి నంబర్ల కేటాయింపు, ఆస్తుల మ్యుటేషన్లు, ట్రేడ్ లైసెన్సులు తదితర అత్యవసర మున్సిపల్ సేవలు నిలిచిపోయాయని తెలిపారు. ఆయా సేవల కోసం కార్యాలయానికి వస్తున్న ప్రజలకు పరిష్కారం లభించక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.కమిషనర్ డిప్యూటేషన్ గడువు ముగుస్తుందనే విషయం ముందే తెలిసినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కొత్త ఉత్తర్వులు జారీ చేశారా? లేక ఏ అధికారిక ఉత్తర్వుల ఆధారంగా ప్రస్తుత కమిషనర్ కొనసాగుతున్నారు? అనే విషయాన్ని సీఎండీఏతో పాటు సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.నెల రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం, అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఇకనైనా కాలయాపన చేయకుండా డిజిటల్ కీని పునరుద్ధరించి, పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ సేవలను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కమిషనర్ డిప్యూటేషన్‌పై స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసి మున్సిపల్ పాలనను గాడిలో పెట్టాలని కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు.

# సంచార జాతుల అభ్యున్నతికి ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

▶▶విముక్తి జాతుల దినోత్సవంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద...



**వరంగల్, నేటిధాత్రి:** సంచార జాతుల అభ్యున్నతికి ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంచార జాతుల విముక్తి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కలెక్టర్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ కింద అనేక సంచార, అర్ధసంచార జాతులు అణచివేతకు గురయ్యాయని అధికారులు తెలిపారు. అనంతరం ఆయా జాతులను చట్టం నుంచి విముక్తి చేసి డీ-నోటిఫైడ్ ట్రైబ్స్ (విముక్తి జాతులు)గా గుర్తించిన నేపథ్యంలో ఏటా ఆగస్టు 31న విముక్తి జాతుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సంచార, అర్ధసంచార, విముక్తి జాతుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. విద్య, ఉపాధి, గృహ వసతి, సామాజిక భద్రత తదితర రంగాల్లో అందుతున్న పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి పుష్పలత, సంబంధిత శాఖల అధికారులు, వివిధ జాతుల కుల సంఘాల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ ఆకస్మిక తనిఖీ

▶▶పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి...

▶▶బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్...



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** రామకృష్ణాపూర్ పట్టణ పోలీస్‌స్టేషన్‌ను బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న ఆయన ముందుగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచాలని సూచిస్తూ మొక్కలు నాటారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లోని పెండింగ్ కేసుల ఫైళ్లు, రికార్డులు, కంప్యూటర్ వ్యవస్థ పనితీరు, సీసీ కెమెరాల పనితీరును ఏసీపీ క్షుణ్ణంగా పరిశీలించారు. పట్టణంలో నమోదైన పలు కేసుల పురోగతిపై సీఐ పర్స రమేష్, ఎస్ఐ జాడి శ్రీధర్‌తో చర్చించారు.పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఇన్‌చార్జి నరసయ్య, హెడ్ కానిస్టేబుళ్లు జంగు, వెంకటేశ్వర్లు, అఖిల్‌రెడ్డి, సునీల్‌కుమార్, సీసీటీఎన్ఎస్ సిబ్బంది బాలకృష్ణ, సాయికృష్ణ, మహిళా కానిస్టేబుల్ రమ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా కూచన రవీందర్‌కు ఘన సన్మానం

▸▸సంఘ అభివృద్ధికి కృషి చేయాలి: కౌన్సిలర్ పొన్నాల మనీషా ప్రకాష్...



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కూచన రవీందర్‌ను 5వ వార్డు కౌన్సిలర్ పొన్నాల మనీషా ప్రకాష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిలర్ పొన్నాల మనీషా ప్రకాష్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కూచన రవీందర్ సంఘ అభివృద్ధితో పాటు పద్మశాలి సమాజ సంక్షేమానికి తన సేవలను మరింత విస్తృతంగా అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో 5వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు ఒరంగంటి కుమార్, ప్రధాన కార్యదర్శి శివరాత్రి నాగరాజు, గౌరవ అధ్యక్షులు దారంగుల కొమురయ్య, ఆకులపల్లి రమేష్, యూత్ ప్రెసిడెంట్ జన్ను శ్రవణ్, మైనారిటీ ప్రెసిడెంట్ ఎస్.డి. జావీద్, ఉపాధ్యక్షులు మాసు స్వామి, వల్లెపు విష్ణు, యూత్ వైస్ ప్రెసిడెంట్ ధరంగుల సాయి కుమార్, సహాయ కార్యదర్శి రామకృష్ణ రాపోలు, కోరుపోజు దామోదర్, నల్ల శ్రీను, మహేష్ తదితరులు పాల్గొని కూచన రవీందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ మేనిఫెస్టో హామీల పట్ల సెప్టెంబర్ 2 నుంచి 10 వరకు ఆందోళనలు

▸▸బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు....



**నర్సంపేట, నేటిధాత్రి:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి సుమారు 1000 రోజులు గడిచినా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. యువరాజు మాట్లాడుతూ అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీఓఏలు, గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అసంఘటిత కార్మికుల సంక్షేమానికి ఫెడరేషన్ ఏర్పాటు చేస్తామని, ఆటో కార్మికులకు జీవనభృతిగా రూ.12 వేలు అందించి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించినా అమలు చేయలేదన్నారు. హామీల అమలుకు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సెప్టెంబర్ 2 నుంచి 10 వరకు వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు, కలెక్టర్లు, సంబంధిత ఉన్నతాధికారులకు వినతిపత్రాల సమర్పణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

▸▸**ఆందోళనల షెడ్యూల్ వివరాలు......** సెప్టెంబర్ 2: ఆశా, అంగన్వాడీ, ఫీల్డ్ అసిస్టెంట్, మధ్యాహ్న భోజన కార్మికులు, 3 న భవన నిర్మాణ, బీడీ, హమాలీ, మిషన్ భగీరథ కార్మికుల నిరసన, 4 న జీహెచ్ఎంసీ, మున్సిపల్ కార్మికులు, 5న: పబ్లిక్ సెక్టార్, ఆర్టీసీ, విద్యుత్, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వ రంగ కార్మికులు, 6 వ తేదీన ఆటో, ట్యాక్సీ, లారీ, గిగ్ వర్కర్లు, సింగరేణి కార్మికుల ఆందోళన, 7న ప్రైవేట్ పరిశ్రమలు, వైద్యశాఖ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, 8 న వీఓఏ,ఆర్‌పీ, జీహెచ్ఎంసీ చెత్తబండ్ల కార్మికులు, 9 న స్ట్రీట్ వెండర్లు, హోటల్, గ్రామపంచాయతీ కార్మికుల నిరసన, కార్యక్రమాలు, 10 వ తేదీన ఎన్‌జీవోలు, ఉద్యోగ సంఘాల పోరాటాలకు సంఘీభావం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గోనె యువరాజు పిలుపునిచ్చారు. సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్, దాడువాయి యూనియన్ రాష్ట్ర నాయకుడు పెరమండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుడిసెలు కూల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

▸▸నర్సంపేట ఆర్డీవోకు ఎంసీపీఐ(యు) నేతల వినతి...



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మాదన్నపేట రోడ్డులో సర్వే నంబర్ 111/1/70లో గల ఐదెకురాల నిరుపేద ఒంటరి మహిళలు వేసుకున్న గుడిసెలను కూల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎంసీపీఐ(యు) నేతలు నర్సంపేట ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నర్సంపేటలో భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలు మితిమీరుతున్నాయని ఆరోపించారు. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో అక్రమ క్రయవిక్రయాలు జరుపుతూ, ప్రభుత్వ భూములను ఆక్రమించి కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. నిరుపేదలను నిరాశ్రయులుగా చేసిన వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అసైన్డ్ భూములపై సమగ్ర విచారణ చేపట్టి, అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని రెవెన్యూ అధికారులను కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి, కర్నె సాంబయ్య, కేశెట్టి శ్రీనివాస్, భైరబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# వందలాదిమందితో మాజీ ఎమ్మెల్యే బైక్ ర్యాలీ.

▸▸సిఐని తొలగించాలన్న నినాదాలతో హోరెత్తిన ప్రధాన రహదారులు...

▸▸స్వచ్ఛందంగా వ్యాపార విద్యాసంస్థల మూసివేత...

▸▸బంద్ సంపూర్ణం.. ప్రశాంతం.. విజయవంతం...

▸▸పట్టణ సీఐ దాష్టికానికి బీఆర్ఎస్ నిరసన...



**కోదాడ, నేటిధాత్రి:** బాధితులపై పట్టణ సీఐ దాష్టీకానికి నిరసనగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నేతృత్వంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కోదాడ పట్టణ బంద్ సోమవారం సంపూర్ణంగా జరిగింది... మున్సిపల్ అధికారులు అక్రమంగా ముందస్తు సమాచారం లేకుండా తమ డబ్బా కొట్టును తొలగించినందుకు నిరసనగా యజమానురాలు గంధం కనకమ్మ, ఆమె కుమారులు, తమ్ముడు మాదల ఉపేందర్ శనివారం ప్రధాన రహదారిపై నిరసన చేస్తున్న క్రమంలో పట్టణ సీఐ శివ శంకర్ నాయక్ విచక్షణ రహితంగా దాడి చేసిన విషయం తెలిసిందే. ఆయన తీరుకు నిరసనగా నిర్వహిస్తున్న బందుకు పట్టణంలోని వర్తక వ్యాపార దుకాణదారులు, విద్య సంస్థలు మూసివేశారు... అశోక్ నగర్ లోని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాసం నుండి వందలాదిమంది బిఆర్ఎస్ శ్రేణులు నల్లజెండాలు, గులాబీ జెండాలతో నిర్వహించిన బైక్ ర్యాలీ ప్రధాన రహదారి నుండి శ్రీరంగాపురం మీదుగా... ఖమ్మం క్రాస్ రోడ్డు నుండి, బస్టాండ్ మీదుగా, పోలీస్ స్టేషన్ దాటి, రంగా థియేటర్ చౌరస్తా చేరుకుంది. అక్కడినుండి హుజూర్నగర్ ప్రధాన రహదారి మీదుగా వెళ్లి తిరిగి హైదరాబాదు ప్రధాన రహదారి గుండా తిరిగి ఖమ్మం క్రాస్ రోడ్డు వరకు చేరుకుంది... శాంతియుతంగా స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బైక్ ర్యాలీ పై అభివాదం చేశారు.... కాగా సామాన్యులపై, బాధితులపై దాడి చేసిన పట్టణ సిఐని తొలగించాలంటూ బీ ఆర్ఎస్ శ్రేణుల నినాదాలతో ప్రధాన రహదారులపై దిక్కులు పిక్కటిల్లాయి..., బందు విజయవంతం చేసిన వర్తక వ్యాపార వాణిజ్య విద్యాసంస్థల బాధ్యులకు పట్టణ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే బొల్లం ధన్యవాదాలు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల పట్టణ బిఆర్ఎస్ నాయకులు బట్టు శివాజీ జానకి రామాచారి శ్రీనివాస్ నాగయ్య పాషా టి రమేష్ కోలా ఉపేందర్ రామయ్య ప్రదీప్ నర్సిరెడ్డి దేవ బత్తిన సురేష్ ఆంజనేయులు మహేష్ గౌడ్ భూపాల్ రెడ్డి పొట్ట కిరణ్ కుమార్ శీలం సైదులు నయీమ్ చీమ నరేష్ ఉపేందర్ గౌడ్ భాగ్యమ్మ కరీముల్లా కాసాని మల్లయ్య గౌడ్ మధుసూదన్ రెడ్డి దేవల నాయక్ బాబు జానీ పాషా వందలాదిమంది బీ ఆర్ఎస్ వేముల పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు ప్రజల్లోకి వెళ్లే నైతిక హక్కు లేదు

▸▸కాంగ్రెస్ మూడేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట...

▸▸పదేళ్ల పాలనలో హామీలు అమలు చేయలేదు..

▸▸డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్...



**సిరిసిల్ల, నేటిధాత్రి:** కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలతో పాటు ప్రకటించని పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ వెయ్యి రోజుల పాలనపై ప్రజల్లోకి వెళ్తామంటూ ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లోకి వెళ్లే నైతికతను బీఆర్ఎస్ కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన పలు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రజల ఆదరణ కోల్పోయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల గురించి ప్రజల్లోకి వెళ్లి మాట్లాడితే బీఆర్ఎస్ నాయకులను ప్రజలు ప్రశ్నిస్తారని అన్నారు. 2014లో బీఆర్ఎస్ ఇచ్చిన హామీల్లో 70 శాతం కూడా అమలు చేయలేదని ఆరోపించారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని, దళితులకు మూడెకరాల భూమి, అర్హులైన కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, నిరుద్యోగ భృతి రూ.3,016, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, ప్రతి జిల్లాలో వంద పడకల ఆసుపత్రి, ప్రతి ఇంటికి తాగునీరు, ముస్లింలు, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ వంటి హామీలను గత ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు.

▸▸**కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు...** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు రూ.500కే వంటగ్యాస్ సిలిండర్, అర్హులకు రేషన్ కార్డులు, సన్నబియ్యం పథకం, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, సన్నవడ్లకు రూ.500 బోనస్, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను అమలు చేస్తున్నట్లు సంగీతం శ్రీనివాస్ తెలిపారు. స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రతి వార్డులో కనీసం 20 ఇళ్లకు తక్కువ కాకుండా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

▸▸**మహిళా సంఘాలకు ప్రోత్సాహం....** మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు, ఆర్టీసీ బస్సులు అందించి నిర్వహించేలా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గ్రూప్స్ పరీక్షలు నిర్వహించడంతో పాటు యువ వికాసం ద్వారా అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రశ్నపత్రాల లీకేజీలతో నిరుద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా రెండేళ్ల సమయం ఉందని, ఈ కాలంలో మిగిలిన హామీలను కూడా అమలు చేస్తామని అన్నారు.

▸▸**42 శాతం బీసీ రిజర్వేషన్లకు తీర్మానం....** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని సంగీతం శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పాలనను ఆశీర్వదిస్తున్నారని అన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో గత ప్రభుత్వ హయాంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయ లోపంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసి, వారి ఖాతాల్లో నగదు జమ చేస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డంకులు సృష్టించకుండా సహకరించాలని సూచించారు. గతంలో హామీలు అమలు చేయలేకపోయినందుకు ప్రజలను క్షమాపణ కోరాలని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రియాజ్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు ఆకునూరు బాలరాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆడెపు చంద్రకళ, కౌన్సిలర్లు గంగరాజు, శ్రీశైలం, లీల, జిల్లా నాయకులు చొక్కల రాము, వేముల దామోదర్, బొప్ప దేవయ్య, నీలి రవీందర్, తుంగ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.


# భక్తిశ్రద్ధలతో సిద్ధివినాయక స్వామి ఆలయ వార్షికోత్సవం.

▸▸కుటుంబ సమేతంగా గణపతి హోమంలో పాల్గొన్న డివైసిఎంఓ...



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలోని శ్రీ సిద్ధివినాయక స్వామి ఆలయ 9వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు, గణపతి హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుకుమార్ కుటుంబ సమేతంగా హాజరై గణపతి హోమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలు మార్చాలని ప్రజా వాణి లో రైతుపిర్యాదు.



**చిట్యాల, నేటిధాత్రి:** వ్యవసాయ భూమిలో పామ్ ఆయిల్ చెట్లకు అత్యంత దగ్గరగా ఉన్న విద్యుత్ తీగలను సురక్షిత దూరానికి మార్చాలని కోరుతూచిట్యాల మండల కేంద్రంలోని రామ్‌నగర్ కాలనీకి చెందిన శీలపాక సరోజన, శీలపాక రాజు చిట్యాల విద్యుత్ శాఖ ఏఈకి వినతిపత్రం అందజేశారు. చిట్యాల గ్రామ పరిధిలోని హెచ్‌పీ గ్యాస్ గోదాం ఎదుట సర్వే నంబర్లు 5/1, 5/2లో మొత్తం 4 ఎకరాల 4 గుంటల వ్యవసాయ భూమిలో పామ్ ఆయిల్ సాగు చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ తీగలు చెట్లకు దగ్గరగా ఉండటంతో ప్రమాదకర పరిస్థితి నెలకొన్నదని, ఇటీవల శీలపాక నర్సయ్యకు విద్యుత్ షాక్ తగిలిన ఘటన కూడా జరిగిందని పేర్కొన్నారు. గతంలో పలుమార్లు అధికారులకు విన్నవించినా సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదన్నారు. మూడు నెలల క్రితం గాలులకు విద్యుత్ స్తంభాలు దెబ్బతినగా, ప్రస్తుతం మరమ్మతు పనుల్లో భాగంగా ఐదు కొత్త స్తంభాలు, పాత సర్వీస్ వైర్లు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. అవసరమైతే అదనపు స్తంభాలు, వైర్లు ఏర్పాటు చేసేందుకు అయ్యే ఖర్చును తామే భరించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. విద్యుత్ లైన్‌ను పామ్ ఆయిల్ చెట్లు, వ్యవసాయ పనులు చేసే వారికి ప్రమాదం కలగకుండా సురక్షిత దూరానికి అత్యవసరంగా మార్చాలని వారు కోరారు.

# ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి.

▸▸రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య డిమాండ్..



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఏ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏర్పాటుచేసి ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు అందిస్తు అందరికీ నీళ్లు తాగించింది ఈ ప్రభుత్వం లో ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మిషన్ భగీరథ నీళ్లు సరఫరా చేసింది కానీ గత మూడు రోజుల నుండి నీళ్లు లేకుండా ఘన్పూర్ మండల్ గాంధీనగర్లో మిషన్ భగీరథ పంపు హౌస్ లో ట్రాన్స్ ఫరం కాలి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే విద్యుత్ అధికారులు కానీ మిషన్ భగీరథ అధికారులు కానీ పట్టించుకోక నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన మంచినీళ్లు లేక ప్రజలు అల్లాడిపోతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పందించి వెంటనే ఆ అధికారులపై కఠిన చర్యలు తీసుకోని, నీళ్లు అందించి ప్రజల దాహం తీర్చాలని అన్నారు సంబంధించిన అధికారులు విద్యుత్ అధికారులు కూడా తక్షణమే మోటార్ బిగించి అందరికీ మిషన్ భగీరథ నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.

# మహిళలకు కుటీర పరిశ్రమ ఏర్పాటు అభినందనీయం

▸▸సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు...



**సిరిసిల్ల, నేటిధాత్రి:** మహిళలకు ఇంటివద్దే ఉపాధి కల్పించేలా కుటీర పరిశ్రమ ఏర్పాటు చేయడం అభినందనీయమని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు అన్నారు. సోమవారం బీవై నగర్‌లోని ఏసుక్రీస్తు శిష్య బృందం చర్చిలో పాస్టర్ జాన్ హైజగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీపాల వత్తుల తయారీ యంత్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ వత్తుల తయారీ ద్వారా మహిళలు ఇంటివద్దే రోజుకు రూ.500 నుంచి రూ.1,000 వరకు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. జాన్ హైజగ్ వత్తులను కొనుగోలు చేసి మహిళలకు ఉపాధి కల్పించనున్నారని తెలిపారు. ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన మహిళలకు ఇలాంటి అవకాశాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగరి అనిల్, ఆడెపు ప్రసాద్, సూర రాజు, రమేష్, మల్లేశం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 136 దరఖాస్తులు



▸▸సమస్యలను సత్వరమే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ వై.వి. గణేష్...

**వరంగల్, నేటిధాత్రి:** జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 136 దరఖాస్తులు అందగా.. రెవెన్యూ శాఖకు 42, జీడబ్ల్యూఎంసీకి 26, హౌసింగ్ శాఖకు 21, డీఆర్డీవోకు 16, ఇతర శాఖలకు 31 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ, హౌసింగ్, జీడబ్ల్యూఎంసీ, డీఆర్డీవో శాఖలకు సంబంధించిన సమస్యలపై అధిక సంఖ్యలో వినతులు అందాయి. అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ, సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 10 గంటలకు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, డీఆర్డీవో నాగపద్మజ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు.

# ఐక్యతతో ఉంటే.. సాధించలేనిది ఏదీ లేదు



▸▸మల్లంపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గానికి అభినందనలు...

▸▸ముదిరాజుల హక్కుల కోసం ఏకతాటిపై పోరాడాలి...

**దుగ్గొండి, నేటిధాత్రి:** ముదిరాజులు ఐక్యతతో కలిసి ఉంటే సాధించలేనిది ఏదీ లేదని వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్ అన్నారు. దుగ్గొండి మండలం మల్లంపల్లిలో నిర్వహించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గ అభినందన సభకు జిల్లా నాయకులు తాళ్ల రవీందర్ ముదిరాజ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొన్నం మొగిలి ముదిరాజ్, ప్రత్యేక ఆహ్వానితులుగా ఎన్ఆర్ఐ రాష్ట్ర ముదిరాజ్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, డైరెక్టర్లను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు పొన్నం మొగిలి,శానబోయిన రాజ్‌కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజుల హక్కుల సాధనతో పాటు మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సంఘ సమస్యలు, జాతి హక్కుల విషయంలో ఐక్యతే ప్రధాన బలమని, సమాజంలో ముదిరాజులకు మరింత గుర్తింపు రావాలంటే ప్రతి సభ్యుడు తన వంతు కృషి చేయాలని కోరారు.



▸▸**రూ.5 లక్షల ప్రమాద బీమా కొనసాగింపుపై కృతజ్ఞతలు....** మత్స్యకారులకు అమలవుతున్న ప్రమాద బీమా పథకాన్ని మే 31 వరకు నిలిపివేసిన నేపథ్యంలో ఈ అంశాన్ని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, రాష్ట్ర డిప్యూటీ సీఎం, మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రమాదాల్లో మృతి చెందిన మత్స్యకార కుటుంబాలకు రూ.5 లక్షల ప్రమాద బీమా కొనసాగేందుకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. పేదలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కీర్తిశేషులు పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల తెలంగాణ ముదిరాజ్ మహాసభ తరపున ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

▸▸**నూతన పాలకవర్గం ఎన్నిక..** అధ్యక్షుడు: సోడా సమ్మయ్య ముదిరాజ్ ఉపాధ్యక్షుడు: పాండవుల శ్రీనివాస్ ముదిరాజ్ కార్యదర్శి: ఈర్ల కొమ్మాలు ముదిరాజ్,డైరెక్టర్లుగా సోడా వేణు ముదిరాజ్, ఈర్ల రమేష్ ముదిరాజ్, భూమ నర్సయ్య ముదిరాజ్, ఈర్ల రాజు ముదిరాజ్, లక్క మహేందర్ ముదిరాజ్, మొద్దు వీరన్న ముదిరాజ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు పల్లె రమేష్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు ఓరంగంటి తిరుపతి ముదిరాజ్, మాజీ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఈర్ల నరేష్ ముదిరాజ్తో పాటు కుల పెద్దలు పాండవుల రామకృష్ణ, ఈర్ల సారయ్య, సోడా శ్రీధర్, ఈర్ల రాజు చిన్న, తెప్ప సుమన్, తెప్ప పైడి, భూమ రవి, ఏళ్ల స్వామి, ఈర్ల పెద్ద కొమ్మలు, మొద్దు కిషోర్ ముదిరాజ్ తదితరులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజుపేటలో మెగా రక్తదాన శిబిరం



**మంగపేట, నేటిధాత్రి:** మంగపేట మండలం రాజుపేట రైతు వేదికలో సోమవారం నేస్తం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ప్రభుత్వ బ్లడ్ సెంటర్ సిబ్బంది పాల్గొని రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ రక్త దాన



శిబిరంలో రక్త దాతలు అధిక సంఖ్య లో పాల్గొని రక్త దానం చేశారు. రక్త దానం చేసిన రక్త దాతలకు మంగపేట మండలం శ్రేయద ఉద్యోగుల సంక్షేమ సంఘం వారు పండ్లను పంపిణీ చేశారు. ఈ రక్త దానం శిబిరం ఏర్పాటుకు తుమ్మల బెనర్జీ కొమరం డాక్టర్ సుమతి మోహన్ బొప్పన జ్యోతి యెల్ల బోయిన రాకేష్ ఆర్థిక సహాయం అందించారు. నేస్తం సేవా ట్రస్ట్ అమీర్ మాట్లాడుతు రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంకు శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు బాడిశ నాగ రమేష్ హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రేయద ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గొప్ప సమ్మారావు, ప్రధాన కార్యదర్శి చెంచయ్య, ఏటూరునాగారం బ్లెడ్ బ్యాంకు సిబ్బంది నిర్మల,మురళి,వైష్ణవ్ అటెండర్ సంపత్,జై భీమ్ రామ్ మోహన్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

▶▶ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల పట్ల వివక్ష చూపకుండా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఎంతో కీలకమైనవని అన్నారు. ప్రభుత్వం నిధులను సకాలంలో విడుదల చేయకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీజులు చెల్లించలేక కొంతమంది విద్యార్థులు కళాశాలల్లో ప్రవేశాలు, పరీక్షలు, సర్టిఫికెట్ల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కో కన్వీనర్లు అజ్మీర సమయానాయక్ జోగుల సమ్మయ్య శీలపాక మహేష్ బాలు గుండ్ల ఓంకార్ తదితరులు పాల్గొన్నారు

# బాలాజీ నగర్ లో వైభవంగా శ్రీ మడేలయ్య స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం.

▶▶ ముఖ్యఅతిథిగా హాజరైన కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి...

▶▶ ఆలయ నిర్మాణ దాత, కౌన్సిలర్ మాలోతు చైతన్య నాయక్ ఆధ్వర్యంలో పూజలు...



**కోదాడ, నేటిధాత్రి:** పట్టణంలోని బాలాజీ నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ మడేలయ్య స్వామి ఆలయ గ్రహ ప్రతిష్టా మహోత్సవ పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ నిర్మాణ దాత 7వ వార్డు కౌన్సిలర్ మాలోతు చైతన్య నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శుభకార్యానికి కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మడేలయ్య స్వామి విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. వేద పండితులు ఆమెకు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ.. భక్తి భావం మనుషులకు మానసిక ప్రశాంతతను ఇస్తుందని ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొదిస్తాయని అన్నారు. బాలాజీ నగర్ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా శ్రీ మడేలయ్య స్వామి ఆలయాన్ని నిర్మించి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఏడవ వార్డు కౌన్సిలర్ మాలోతు చైతన్య నాయక్ ను ఆయన కుటుంబ సభ్యులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. స్థానిక ప్రజలందరికీ స్వామివారి కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణ దాత, కౌన్సిలర్ మాలతు చైతన్య నాయక్ మాట్లాడుతూ.. శ్రీ మడేలయ్య స్వామి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయడం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని నిర్వహించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నారని తెలిపారు. తమ ఆహ్వానాన్ని మన్నించి ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసినందుకు ఎమ్మెల్యే పద్మాకర్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు, కమిటీ సభ్యులు, బాలాజీ నగర్ కాలనీ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులందరికీ ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# టెండర్ పిలిచేది ఎప్పుడు.. టెంకాయ కొట్టేది ఎప్పుడు?

▶▶ నిధులు మంజూరైనా ముందుకు సాగని అంజయ్య నగర్ స్మశాన వాటిక పనులు...

▶▶ వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానికులు...

▶▶ ప్రజావాణిలో కమిషనర్ సృజనకు వినతిపత్రం సమర్పణ...


▶▶ వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలి: డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్...





**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** అంజయ్య నగర్ డివిజన్-230 పరిధిలోని స్మశాన వాటిక అభివృద్ధి పనులను అధికారులు ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ డిమాండ్ చేశారు. నిధులు మంజూరైనా నెలలు గడుస్తున్నా టెండర్ ప్రక్రియ పూర్తి కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంజయ్య నగర్ కాలనీలో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న స్మశాన వాటిక అభివృద్ధి కోసం గతంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు సమగ్రమైన వివరాలతో ఫిర్యాదు చేశామని గుర్తుచేశారు. ఆ విన్నపం ఆధారంగా స్పందించిన ఉన్నతాధికారులు పనుల నిర్వహణ కొరకు నిధులను కూడా మంజూరు చేశారని తెలిపారు. అయితే, నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ స్థానిక అధికారులు టెండర్ ప్రక్రియను పూర్తి చేయడంలో తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ముంచుకొస్తున్న వర్షాకాలం -- పెరుగుతున్న సమస్యలు: ప్రస్తుతం వర్షాకాలం తీవ్రరూపం దాలుస్తుండటంతో స్మశాన వాటిక వద్ద సరైన వసతులు లేక స్థానికులు, మృతుల కుటుంబ సభ్యులు తీవ్రమైన అవస్థలు పడుతున్నారని ఆంజనేయులు సాగర్ ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వల్ల ఈ ప్రాంతం మరింత అధ్వానంగా తయారయ్యే ప్రమాదం ఉందని, పనులు మరింత ఆలస్యమైతే నిర్మాణ కార్యకలాపాలు చేపట్టడం ఇబ్బందికరంగా మారుతుందని హెచ్చరించారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి, మంజూరైన నిధులతో టెండర్లు పిలిచి పనులకు శంకుస్థాపన చేయాలని కోరారు. కమిషనర్ సృజనకు వినతిపత్రం: ఈ సమస్య పరిష్కారం కోసం సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ సృజనను ఆయన నేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యను, టెండర్ల ఆలస్యాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.. ఆమె సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వెంటనే సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి, టెండర్ ప్రక్రియ వేగవంతం చేసి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆంజనేయులు సాగర్ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ గొర్ల సంఘం అధ్యక్షులు రవి సాగర్‌తో పాటు కాలనీ ముఖ్య నాయకులు, ప్రతినిధులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం



▶▶ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి....

**భూపాలపల్లి, నేటిధాత్రి:** 1000 రోజుల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యొక్క దగా పాలనపై సెప్టెంబర్ 2వ నుండి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 1000 రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ పార్టీ సమరభేరి నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు తెలంగాణ ప్రజలకు 6 గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అన్ని హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్నప్పటికీ అనేక హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వెయ్యి రోజుల కాంగ్రెస్ అసమర్థ పాలనపై బీఆర్ఎస్ సమరభేరి...

▶▶ హుజూరాబాద్ నియోజకవర్గవ్యాప్తంగా వారం రోజుల నిరసన కార్యక్రమాలు.

▶▶ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..



**కమలాపూర్/హనుమకొండ, నేటిధాత్రి:** తెలంగాణ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత పాలన కొనసాగిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, అమలు కాని హామీలు, ప్రజలపై మోపిన భారాలను ప్రతి ఇంటికి చేర్చేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు హుజూరాబాద్ నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో "సమరభేరి" కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. సోమవారం హుజూరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ..."100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. రైతు, మహిళ, యువత, విద్యార్థి, కార్మికుడు, ఉద్యోగి... ఇలా ప్రతి వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టేందుకు బీఆర్ఎస్ సమరభేరి కార్యక్రమాలను చేపడుతోంది" అని స్పష్టం చేశారు. సమరభేరి కార్యక్రమాల షెడ్యూల్ సెప్టెంబర్ 2 న --। ఉదయం 10.00 గంటలకు హుజూరాబాద్ చౌరస్తాలో భారీ ధర్నా నిర్వహించడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను ప్రజలకు గుర్తు చేస్తూ 'బాకీల కార్డు' పంపిణీ, 420 అడుగుల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 3 న వీణవంక మండల కేంద్రంలో ఉదయం 10.00 గంటలకువ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్, యూరియా కొరత, రైతు బీమా, రైతు సంక్షేమ అంశాలపై భారీ నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. సెప్టెంబర్ 4 వ తేదీన కమలాపూర్ మండల కేంద్రంలో ఉదయం 10.00 గంటలకు మహిళలకు ఎన్నిక సందర్భంగా ఇచ్చిన నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్, తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు తదితర హామీల అమలును డిమాండ్ చేస్తూ వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. సెప్టెంబర్ 5 జమ్మికుంట లో ఉదయం 10.00 గంటలకు ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అమలుతో పాటు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు. సెప్టెంబర్ 6 -- గ్రామపంచాయతీలు, ఆటో కార్మికుల ఆందోళనలు గ్రామపంచాయతీల ఆర్థిక దుస్థితి, పెండింగ్ బిల్లులు, మౌలిక వసతుల కొరత, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై నిరసన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఆటో కార్మికులతో భారీ ర్యాలీలు చేపట్టి వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తామని తెలిపారు. సెప్టెంబర్ 7న-- ఐదు మండలాల్లో ప్రజావాణి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలు, ఫిర్యాదులతో కూడిన వేలాది వినతిపత్రాలను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 8 వ తేదీన-- కరీంనగర్ జిల్లా కేంద్రం । అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని నిరసిస్తూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించి సమరభేరి కార్యక్రమాలను ముగిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టనున్న ఈ వారం రోజుల పోరాట కార్యక్రమాల్లో హుజూరాబాద్ నియోజకవర్గంలోని రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ చేపట్టిన ఈ సమరభేరి ప్రజా ఉద్యమంగా మారాలని ఆయన ఆకాంక్షించారు.

# గుండాల పిహెచ్సిని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలి

▶▶ ప్రజా సమస్యలు పరిష్కరించాలని గుండాల లో ప్రదర్శన, ధర్నా...



**గుండాల, నేటిధాత్రి:** గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30పడకల ఆసుపత్రిగా మార్చాలని మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఊకే వెంకటేశ్వర్లు, తోలెం గోపి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండాల మండలం మారుమూల ఏజెన్సీ ప్రాంతం కావడంతో ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందడం లేదన్నారు. పేరుకే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని, డాక్టర్లు, మందులు, లేకపోవడంతో అత్యవసర వైద్యం అందక అనేక మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. జిల్లా కేంద్రం నుండి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుండాల మండల అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వీడాలని డిమాండ్ చేశారు. గుండాల పిహెచ్ సి ముప్పై పడకల ఆసుపత్రిగా మార్చాలని గుండాల, రంగాపురం ప్రధాన రహదారి నిర్మాణం వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వందల మంది గిరిజన విద్యార్థులు చదువుతున్న గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల, పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఫ్యాన్లు లేక దోమలతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మెనూ అమలు కావడం లేదని వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిదంగా సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని, పట్టాలు లేని రైతులందరికీ ప్రభుత్వం ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. పేదలందరికీ ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని డిమాండ్ చేశారు. తహసిల్దార్ భార్గవికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. పైన పేర్కొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తహసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జోగ రాజేష్, మాజీ సర్పంచ్ దుగ్గి రామ్మూర్తి, కల్తీ శేఖర్, కల్తీ రామస్వామి, ఈసం సాయి కుమార్, పాయం సారమ్మ, వాగబోయిన కాంతారావు, ఇరప కన్నయ్య, ఈసం గోపయ్య, ఈసం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయుల కోట గుళ్ళలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకుల పూజలు



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శ్రావణమాసం సోమవారం పర్వదినం సందర్భంగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శాలువాలు పూలమాలలతో వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో క తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రధానకార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ తెలంగాణ మెపా ఫౌండర్ పులి దేవేందర్ ముదిరాజ్ భూపాలపల్లి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు జోరుక సదయ్య ముదిరాజ్ ములుగు జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు ఏర్ల వెంకన్న ముదిరాజ్ మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు చాడ కృష్ణస్వమి ముదిరాజ్ ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకుల సుభాష్ ముదిరాజ్ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య ముదిరాజ్ లు పాల్గొన్నారు

# గణపేశ్వరాలయం లో సర్పంచ్ దంపతుల పూజలు



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శ్రావణమాసం సోమవారం పర్వదినం సందర్భంగా గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతులు స్వామి వారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# కలెక్టరేట్ కార్యాలయం ముందు రైతుల ధర్నా



**భూపాలపల్లి, నేటిధాత్రి:** టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామ శివారు చలివాగు పక్కన సర్వే నెం. 377/డి లో దేశెట్టి లక్ష్మయ్య 24 గుంటల సర్వే నెం. 377/డి లో దేశెట్టి కుమారస్వామి కి 25 గుంటలు, మొత్తము 1,09 ఒక ఏకర తొమ్మిది గుంటలు వ్యవసాయ భూమి ఉన్నది అయితే గత కొన్ని సంవత్సరాల క్రితము చలివాగు అధిక మొత్తములో ఉప్పొంగడంతో బారి ఎత్తున ఇసుక మేటలు పెట్టినాయి. అప్పటి నుండి వ్యవసాయం చేయుటకు అనుకూలంగా లేదు. ప్రస్తుతము మేము అట్టి భూమిని దుబ్బను తీసి వేసి వ్యవసాయ పనులు చేస్తుంటే, కుందనపల్లి గ్రామ ఉపసర్పంచు అరకొండ క్రాంతి వార్డు మెంబర్ భర్త అరకొండ రాజేశం అది మా భూమి ఇందులో ఏవరు రావద్దు అని మా మీధ దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచూస్తూ బెదిరిస్తున్నారు. వీరికి 377/ సర్వె నెంబర్లో ఏలాంటి భూమి లేదు. ఇట్టి సర్వె నెం.లో ఇతర కులాలకు సంభందించిన ఆరు మంది ఉన్నారు. వీరిక పూర్వము చెరువు నీరడి సుంకరి (మస్కరి) కమ్మరి, కుమ్మరిలకు ఇనామిగా ఇచ్చి అధికారికంగా పట్టా పుస్తకాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి భూమిపై మాకు ఎలాంటి హక్కు లేదని మా పై దాడులు చేస్తూ బయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై చట్టరిత్యా కట్టిన చర్యలు తీసుకొని మాకు సరియైన న్యాయం చేయాలంటూ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం గేటు ముందు కుటుంబ సభ్యుల తో బైటాయించారు. పోలీస్ లు అక్కడికి చేరుకొని కలెక్టర్ కార్యాలయం లో ప్రజావాణి లో దరఖాస్తు చేసుకువాలని చెప్పడం తో అక్కడికి వెళ్లి సమస్యలు అధికారులకు విన్నవించారు. అధికారులు వెంటనే స్పందించి మాకు న్యాయం చేయాలని వారు కోరుకున్నారు

# దైవసన్నిధిలో భక్తిపారవశ్యం..

▶▶ విగ్రహ దాతలుగా నరసింహా నాయక్ దంపతులు...



**కోదాడ, నేటిధాత్రి:** బాలాజీ నగర్ లో శ్రీ మడేలయ్య స్వామి, సీతాలమ్మ దేవి, ఈదమ్మ తల్లి స్వామి వార్ల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమానికి ప్రముఖ సామాజిక కార్యకర్త భక్తులు భూక్యా నరసింహ నాయక్- రమాదేవి దంపతులు విగ్రహ దాతలుగా వ్యవహరించి తమ ఉదారతను చాటుకున్నారు. స్వామి వార్ల అమ్మవార్ల నూతన విగ్రహాలను నరసింహ నాయక్ దంపతులు స్వయంగా ఆలయ కమిటీకి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు అభిషేకాలు నిర్వహించారు. మంగళ వాయిద్యాలు వేదమంత్రోచ్ఛారణల నడుమ విగ్రహాలను ప్రాణ ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా విగ్రహ దాత భూక్యా నరసింహ నాయక్ మాట్లాడుతూ.. శ్రీ మడేలయ్య స్వామి సీతాలమ్మ దేవి, ఈదమ్మ తల్లి విగ్రహాలను సమర్పించే భాగ్యం కలగడం తమ పూర్వజన్మ సుకృతం అని ఆనంద వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవార్ల స్వామివారి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అనంతరం భక్తులందరికీ భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మహోత్సవంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు భక్తులు పాల్గొని స్వామివార్లను దర్శించుకుని తరించారు.

# వరుణుడి దాగుడుమూతలు.. వర్షాల్లేక 'జొన్న' దిగులు

**పాల కంకి దశలోనే ఎండిపోతున్న పంటలు...**



**బాలానగర్, నేటిధాత్రి:** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు తీవ్ర నిరాశ, నిరాశల నడుమ వర్షం కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న అన్నదాతలకు వరుణుడి కరుణ లభించడం లేదు. మండలంలోని 37 గ్రామ పంచాయతీల పరిధిలో రైతులు ఎంతో ఆశతో సాగు చేసిన జొన్న, మొక్కజొన్న పంటలు తీవ్ర నీటి ఎద్దడితో ఎండిపోయే దశకు చేరుకున్నాయి. ఈ ఏడాది 'ఎల్ నినో' ప్రభావంతో సాధారణ వర్షపాతం నమోదు కాకపోవడం పంటలపై తీవ్ర ప్రభావం చూపింది. సకాలంలో సరైన వర్షాలు లేకున్నా, అరకొర తడులతో ఎంతో కష్టపడి సాగు చేసిన జొన్న పంట ప్రస్తుతం కీలకమైన 'పాల కంకి' దశకు చేరుకుంది. సరిగ్గా ఈ సమయంలో గింజ తోడుకోవడానికి నీరు ఎంతో అవసరం. అయితే ఎండల తీవ్రత పెరగడం, వర్షాలు ముఖం చాటేయడంతో కంకులు పాలుపోసుకోకుండా తెల్లగా మారి ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. "ప్రతిరోజూ మేఘాలు పడుతున్నట్లే కనిపిస్తున్నా నిరాశే మిగులుతోంది. ఈ కీలక దశలో వర్షం కురవకపోతే తీవ్ర నష్టం వాటిల్లుతుంది. పెట్టుబడులు కూడా దక్కే పరిస్థితి లేదు."

**స్థానిక రైతులు....** భారీగా పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు కళ్ల ముందే ఎండిపోతుండటంతో 37 గ్రామాల పరిధిలోని రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రభుత్వం స్పందించి క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించి, తమను ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# శ్రీ పెద్దమ్మ తల్లి భూమి పూజకు హాజరై ప్రారంభించిన





**ఉమ్మడి వరంగల్ జిల్లా ముదిరాజ్ నాయకులు...**

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం ధర్మారావుపేట లో శ్రీ పెద్దమ్మ తల్లి భూమి పూజ కార్యక్రమం ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ భూమి పూజ కార్యక్రమం తలపెట్టగా ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై భూమి పూజ కార్యక్రమం ప్రారంభించారు. వీరితో పాటు విశిష్ట అతిథిగా రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ లు పూజ కార్యక్రమం పాలు పంచుకున్నారు. భూమి పూజ కార్యక్రమం అన్ని కులాల సమన్వయంతో సంతోషంగా ఆలయ అర్చకులు లంక రాజేశ్వర్ రావు శర్మ కిషన్ శర్మ లు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లోస్థానిక సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్, గణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపెల్లి భాస్కర్ రావు, మాజీ జడ్పీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్ మాలహర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిడి శ్రీనివాస్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య, ములుగు జిల్లా అధ్యక్షులు ఏర్ల వెంకన్న, జిల్లా ప్రధానకార్యదర్శి వేముల రాజమౌళి జిల్లా ఉపాధ్యక్షులు చాడ కృష్ణ స్వామి బీజేవైఎం రాష్ట్ర నాయకులు మంద మహేష్ బీజేపీ మోర్చా నాయకులు దుంపటి భద్రయ్య, బోయిని సాంబయ్య అన్ని కుల సంఘాల అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు పాలక వర్గ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల రద్దీ కనిపిస్తే.. ఆర్టీసీ చార్జీల మోత!

**▸▸మహాలక్ష్మి ఉచిత ప్రయాణం మాటున ఆర్టీసీ 'స్పెషల్' బాదుడు...**

**▸▸హనుమకొండ--ఉప్పల్ రింగ్‌రోడ్‌కు రూ.570.. ప్రయాణికుల జేబులకు చిల్లు...**


**▸▸స్పెషల్ బస్సుల పేరుతో దోపిడీ చేస్తున్నారంటూ ప్రయాణికుల ఆగ్రహం....**



**వరంగల్, నేటిధాత్రి:** మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని చెబుతున్న ఆర్టీసీ.. రద్దీ సమయాల్లో మాత్రం ప్రయాణికులపై అదనపు చార్జీల భారం మోపుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రయాణికులు ఎక్కువగా కనిపిస్తే చాలు.. సాధారణ బస్సులకు బదులు 'స్పెషల్' బస్సులు తెరపైకి వస్తున్నాయని, వాటి పేరుతో అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు మండిపడుతున్నారు.



**▸▸హనుమకొండ నుండి ఉప్పల్ కు రూ.570 చార్జీ ఎందుకు....** హనుమకొండ నుంచి ఉప్పల్ రింగ్‌రోడ్ వరకు రాజధాని బస్సు టికెట్ రూ.410 మాత్రమే తీసుకోవాల్సి ఉండగా స్పెషల్ బస్సు పేరుతో రూ.570 వరకు చార్జీ ఎందుకు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.సాధారణ సర్వీసులతో పోలిస్తే స్పెషల్ బస్సులకు అదనపు చార్జీలు విధించడంపై వారు ప్రశ్నిస్తున్నారు. పండుగలు, సెలవులు, వారాంతాల్లో రద్దీ పెరిగినప్పుడు ఇదే అదనుగా భావించి స్పెషల్ బస్సుల పేరుతో ప్రయాణికుల జేబులకు చిల్లు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




**▸▸మహాలక్ష్మికి ఫ్రీ ప్రయాణం.. ఇతర సర్వీసులకు ఫుల్ బాదుడు!...** మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని ప్రభుత్వం చెబుతుండగా.. మరోవైపు రద్దీ సమయాల్లో స్పెషల్ బస్సుల పేరుతో అధిక చార్జీలు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఉచిత ప్రయాణం అందిస్తున్నామనే పేరుతో ఒక చేత్తో ప్రయోజనం కల్పిస్తూ.. మరో చేత్తో ఇతర ప్రయాణికులపై అదనపు భారం మోపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**▸▸రద్దీకి ఆర్టీసీ అధికారుల పరిష్కారం ఇదేనా?..** ప్రయాణికుల సంఖ్య పెరిగినప్పుడు అదనపు బస్సులు నడపడం ఆర్టీసీ బాధ్యత అని, అయితే ఆ రద్దీని అవకాశంగా తీసుకుని ప్రత్యేక చార్జీలు వసూలు చేయడం సరికాదని ప్రయాణికులు అంటున్నారు. సాధారణ బస్సుల సంఖ్య పెంచకుండా స్పెషల్ సర్వీసుల పేరుతో అధిక చార్జీలు వసూలు చేయడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటని నిలదీస్తున్నారు.

**▸▸అదనపు చార్జీలపై స్పష్టత ఇవ్వాలి....** స్పెషల్ బస్సులకు ఏ ప్రాతిపదికన చార్జీలు నిర్ణయిస్తున్నారు? సాధారణ సర్వీసులతో పోలిస్తే ఎంత అదనంగా వసూలు చేస్తున్నారు? ఆర్టీసీ నిబంధనల ప్రకారమే ఈ చార్జీలు ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రయాణికులు కోరుతున్నారు.ప్రయాణికులపై అదనపు భారం పడకుండా స్పెషల్ సర్వీసుల చార్జీలను పునఃసమీక్షించాలని, రద్దీ ప్రాంతాలకు సాధారణ సర్వీసులను పెంచాలని వారు డిమాండ్ చేస్తున్నారు. 'మహాలక్ష్మి' పేరుతో ఒకవైపు ఉచిత ప్రయాణం.. మరోవైపు 'స్పెషల్' పేరుతో చార్జీల మోత ఎందుకని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.



**▸▸స్పెషల్ బస్సులకు అదనపు చార్జీలు:వరంగల్--1 డిపో మేనేజర్ పుప్పాల అర్పణ వివరణ,....** పండుగలు, ప్రయాణికుల రద్దీ దృష్ట్యా నడుపుతున్న స్పెషల్ బస్సులకు అదనపు చార్జీలు వసూలు చేస్తున్నట్లు వరంగల్--1 డిపో మేనేజర్ పుప్పాల అర్పణ తెలిపారు. ఈ విషయంపై నేటిధాత్రి ప్రతినిధి వివరణ కోరగా ఆమె మాట్లాడుతూ.. హనుమకొండ నుంచి హైదరాబాద్‌కు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటం, తిరుగు ప్రయాణంలో ప్రయాణికులు తక్కువగా ఉండటంతో వన్‌వే ట్రాఫిక్ పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఈ కారణంగా స్పెషల్ బస్సులకు అదనపు చార్జీలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రోజువారీ షెడ్యూల్ బస్సులు యథావిధిగా నడుస్తున్నాయని, వాటికి సాధారణ చార్జీలే ఉంటాయని చెప్పారు. తిరుపతి, ఇతర ప్రాంతాలకు నడిపే బస్సులను అవసరాన్ని బట్టి హైదరాబాద్‌కు స్పెషల్ సర్వీసులుగా నడుపుతున్నామని, ఆ స్పెషల్ బస్సులకు మాత్రమే అదనపు చార్జీలు వసూలు చేస్తున్నామని డిపో మేనేజర్ స్పష్టం చేశారు.

# మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ.

**▸▸సీడీ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించిన డీఎస్పీ సంపత్ రావు....**



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ తనిఖీకి భూపాలపల్లి డివిజన్ డీఎస్పీ సంపత్ రావు గారు ముఖ్య అధికారిగా హాజరు కాగా, ఆయన వెంట చిట్యాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడ్లపల్లి సతీష్ గారు పాల్గొన్నారు.ఘన స్వాగతం పలికిన ఎస్ఐ ముప్పు సురేష్:పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన డీఎస్పీ సంపత్ రావు గారికి



మొగుళ్లపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ స్వాగతం పలికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్టేషన్ ఆవరణ, పరిసరాలను పరిశీలించారు.రికార్డులు, సీడీ ఫైళ్ల తనిఖీ:అనంతరం స్టేషన్ లో నిర్వహిస్తున్న అన్ని రికార్డులను డీఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా క్రైమ్ సీడీ ఫైళ్లు, ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, జనరల్ డైరీ, నేర చరిత్ర పత్రాలు, కోర్టు పెండింగ్ కేసులు, గ్రేవ్ మరియు నాన్ గ్రేవ్ కేసుల పురోగతి, రిసెప్షన్ విభాగం, సీసీ కెమెరాల పనితీరు, లాకప్ రూమ్, కంప్యూటర్ విభాగం, పోలీస్ కిట్లు, ఆయుధాలను తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల వివరాలను ఎస్ఐ ముప్పు సురేష్ ను అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తులో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని, ప్రతి రికార్డు సక్రమంగా, పకడ్బందీగా ఉండాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ సంపత్ రావు గారు సిబ్బందికి పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, రాత్రి గస్తీ ముమ్మరం చేయాలని, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.తనిఖీ కార్యక్రమం అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణంలో డీఎస్పీ సంపత్ రావు గారు, సీఐ సతీష్ గారు, ఎస్ఐ ముప్పు సురేష్ గారి చేతుల మీదుగా మొక్కలు నాటారు. చెట్లను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టు శివకుమార్‌కు నిత్యావసర సరుకులు అందజేత



**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణానికి చెందిన జర్నలిస్టు ఓదెల శివకుమార్ తండ్రి బిక్షపతి ఇటీవల మృతి చెందడంతో 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి స్పందించి ఆయన కుటుంబానికి అండగా నిలిచారు.తనవంతు సహాయంగా 50 కిలోల బియ్యం,నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా పూర్ణచారి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కష్టకాలంలో అందించే చిన్న సహాయం కూడా బాధిత కుటుంబానికి ధైర్యాన్నిస్తుందని అన్నారు.సహాయం అందించిన కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారికి శివకుమార్,కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మరాఠి నర్సింగ్,ఘంటారావం రవీందర్,క్యాతం రమేష్,విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**



**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చందయ్య తో కలిసి కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, సి. ఆర్.పి. లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, తల్లితండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థలపై నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలలలో చేరుస్తున్నారని తెలిపారు. జిల్లాలో సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రతి రోజు అల్పాహారం అందించడంతో ప్రభుత్వ పాఠశాలలలో హాజరు శాతం తప్పకుండా పెరుగుతుందని తెలిపారు. పిల్లలు అభ్యాసన సామర్థ్యం పెంచే బాధ్యత విద్యాధికారులు, ఉపాధ్యాయులదే అని, త్వరలో జిల్లాలో విద్యార్థుల హాజరు, నేర్చుకునే సామర్థ్యం తదితర అంశాలతో యాప్ ఏర్పాటు చేసి వారాంతపు నివేదికలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మల్టీ గ్రేడ్/ మల్టీ లెవెల్ టీచింగ్ అమలు చేయాలని,మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తరచూ పాఠశాలను సందర్శించి విద్యార్థుల పోటీతత్వం ఆధారంగా, తరగతుల విభజన, సీటింగ్ పొజిషన్ సక్రమంగా చేయాలని తెలిపారు. పాఠశాల సందర్శన సమయంలో విద్యార్థులతో మాట్లాడాలని, సంబంధిత ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని, సరైన టీచింగ్- లర్నింగ్ మెటీరియల్ ద్వారా ఎఫ్.ఎల్.ఎన్. శాతాన్ని పెంపొందించాలని తెలిపారు. విద్యార్థులను నిశితంగా పరిశీలించడం, ఉపాధ్యాయులతో విద్యార్థులు సామర్థ్యాల గురించి సమీక్షించడం, తరగతుల ప్రణాళిక పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. సంబంధిత కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు టీచింగ్ లెర్నింగ్‌హొహొమెటీరియల్ పై అవగాహన కలిగి ఉండాలని, పాఠశాలలను తరచూ సందర్శించాలని తెలిపారు. మౌలిక వసతుల కల్పనలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని, అవసరం మేరకు వసతులు కల్పించడం జరుగుతుందని, విద్యార్థుల పఠన శక్తిని వృద్ధి చేసి నేర్చుకునే సామర్థ్యం పెంపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాలు,నోట్‌బుక్స్, యూనిఫామ్స్ సకాలంలో అందించాలి

**▸▸తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్...**



**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్స్‌ను సకాలంలో అందించి వారి విద్యాభ్యాసానికి తోడ్పాటునందించాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ కోరారు.ఈ మేరకు సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వేలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు.విద్యా సంవత్సరం ప్రారంభమై రెండున్నర నెలలు గడుస్తున్నప్పటికీ అనేక పాఠశాలల్లో విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్స్ అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు సొంత ఖర్చులతో పుస్తకాలు, యూనిఫామ్స్ కొనుగోలు చేయలేక చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందన్నారు.విద్యార్థుల విద్యా హక్కును దృష్టిలో ఉంచుకొని సంబంధిత విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు,నోట్‌బుక్స్, యూనిఫామ్స్‌ను పూర్తిస్థాయిలో అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు బచ్చల జశ్వంత్,ఆవునూరి వేణు తదితరులు పాల్గొన్నారు.

# నర్సు శిరీషను హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**▸▸ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షుడు మడికొండ రఘుపతి డిమాండ్...**



**పరకాల, నేటిధాత్రి:** హైదరాబాద్ తుక్కుగూడలో నర్సుగా పనిచేస్తున్న శిరీషపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షుడు మడికొండ రఘుపతి డిమాండ్ చేశారు.ఈ ఘటనపై ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ సమాజంలో బాలికలు,మహిళలపై అత్యాచారాలు,హత్యలు చోటుచేసుకోవడం ఆందోళనకరమన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మహిళలు,బాలికలకు పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.శిరీష ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రఘుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 31JSBP801: మొగుళ్లపల్లి జర్నలిస్టుల గోడు - ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం

**జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించాలి – ప్రెస్ క్లబ్ కమిటీ డిమాండ్**



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తోందని మొగుళ్లపల్లి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొగుళ్లపల్లి మండల ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా వివిధ దినపత్రికలు, టీవీ చానళ్లు, వెబ్ మీడియాలో దాదాపు 30 మంది వర్కింగ్ జర్నలిస్టులు పనిచేస్తున్నారని, వీరిలో చాలా మంది గత 10 నుంచి 15 ఏళ్లుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నా, ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా కనీస సంక్షేమ పథకాలు అమలు చేయలేదని వాపోయారు.ప్రజా ప్రభుత్వంలోనైనా తమ సమస్యలకు పరిష్కారం చూపాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం కేటాయించి, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇళ్లు మంజూరు చేయాలి.విధి నిర్వహణలో అహర్నిశలు శ్రమించే జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు అనారోగ్య సమస్యలు వస్తే రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం అందేలా ప్రత్యేక హెల్త్ కార్డులు మంజూరు చేయాలి.మొగుళ్లపల్లి మండల కేంద్రంలో జర్నలిస్టుల కోసం ప్రభుత్వ స్థలంలో అన్ని సౌకర్యాలతో కూడిన ప్రెస్ భవనం నిర్మించి ఇవ్వాలి.జర్నలిస్టులు లేని సమాజాన్ని ఊహించలేమని, ఎండనకా వాననకా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మొగుళ్లపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మల సారయ్య, ప్రధాన కార్యదర్శి కట్కూరి ఐలయ్య, సభ్యులు రాజేష్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గురుకుల విద్యార్థులకు ఊరట



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** బీసీ గురుకుల విద్యార్థుల బదిలీ ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసింది. ఒకే పాత జిల్లా పరిధిలోని గురుకులాల మధ్య బదిలీ కోరే విద్యార్థుల తల్లిదండ్రులు ఇక హైదరాబాద్‌లోని హెడ్‌ఆఫీస్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. విద్యార్థులు చదువుతున్న గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆగస్టు 28 నుంచి సెప్టెంబరు 14 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ప్రిన్సిపాళ్లు సెప్టెంబరు 15లోగా దరఖాస్తులను సంబంధిత ఆర్‌సీవోలకు పంపాలి. పాఠశాలల్లోని ఖాళీల ఆధారంగా ఆర్‌సీవోలు బదిలీలను ఖరారు చేస్తారు. ఈ మేరకు సొసైటీ కార్యదర్శి బి.సైదులు మార్గదర్శకాలు జారీ చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు...**

**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో అధికారులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణానికి చెందిన మోటూరి శ్రీనివాస్ లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం మేదరిపేట గ్రామానికి చెందిన సిద్ధి మల్లేష్ తమకు చెందిన భూమి ఇతరుల పేరిట అక్రమంగా పట్టా మార్పు జరిగిందని, ఇట్టి పట్టా రద్దు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని గర్మిళ్ళకు చెందిన ఆవుల వెంకటేశం తనకు గ్రామ శివారులో ఉన్న భూమికి పట్టాదారు పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చీకటి కిషోర్ కుమార్ గౌడ్ తమ గ్రామపంచాయతీలో మురుగు కాలువపై నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులతో సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరి విజయ కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్



**పరకాల, నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు పావుశెట్టి వెంకన్న సోదరి కందుకూరి విజయ అకాల మృతికి మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ సంతాపం తెలిపారు.విజయ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఒంటేరు శ్రావణ్ కుమార్,డీసీసీ కార్యదర్శి జాఫర్ రిజ్వి,కౌన్సిలర్లు బండి శ్రీధర్,సుదమల్ల రమేష్ తదితరులు పాల్గొని విజయకు నివాళులర్పించారు.

# కౌకొండ గ్రామ సమస్యలు పరిష్కరించాలి



**నడికూడ, నేటిధాత్రి:** కౌకొండ గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామానికి చెందిన పెద్ద మేకల విష్ణు హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.కౌకొండ నుంచి క్రాస్ రోడ్డు వరకు గత మూడేళ్లుగా రహదారి మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉప ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి,పాము,తేలు,కోతి,పిల్లి కాట్లకు గురైన వారికి 24 గంటల వైద్య సేవలు అందించాలని కోరారు.అలాగే గ్రామంలో ప్రభుత్వ గ్రంథాలయం ఏర్పాటు చేయడంతో పాటు అన్ని వార్డుల్లో వీధి దీపాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.గ్రామ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించే సమస్యలను అన్ని కోణాల్లో పరిశీలించి పరిష్కరించి,కౌకొండ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

# ప్రజావాణికి రెండు ఫిర్యాదులు



**ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి**

**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.మొత్తం రెండు ఫిర్యాదులు అందగా,రెండూ రెవెన్యూ శాఖకు సంబంధించినవిగా అధికారులు తెలిపారు.ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి,వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు రావు మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజావాణిలో సమర్పించి పరిష్కారం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉప తహసీల్దార్ జే.సంతోష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి సైదా,వైద్యాధికారి డాక్టర్ ముస్తఫా,ఎస్సై వి.రామలక్ష్మి, పశువైద్యాధికారి డాక్టర్ ఏ. వెంకటేష్,పంచాయతీరాజ్ సహాయ ఇంజనీర్ బి.రాజ్ కుమార్,గృహ నిర్మాణ శాఖ సహాయ ఇంజనీర్ కాంక్ష, గ్రామీణ నీటి సరఫరా శాఖ సహాయ ఇంజనీర్ ఎన్. రాజమలయ్య,ఉద్యానవన శాఖ మండల అధికారి ఎం.కళ్యాణి, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు గాయత్రి, గ్రామీణాభివృద్ధి సంస్థ సహాయ ప్రాజెక్టు అధికారి జి. బి. బాలయ్య,ఐకేపీ ఏపీఎం సి.హెచ్. సంతోష్,అటవీ శాఖ బీట్ అధికారి పి.వసంతలక్ష్మి, మద్యనిషేధ,అబ్కారీ శాఖ పరిశీలకుడు బి.శంకర్,మండల బీసీ సంక్షేమ అధికారి ఈ. సుధాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# వెయ్యిరోజుల కాంగ్రెస్ పాలనపై వెల్లువెత్తుతున్న అసంతృప్తి



- ఆరు గ్యారంటీల అమలులో విఫలం
- 22ఏ భూముల వివాదం
- పీకకు చుట్టుకున్న ఫీజు రీయింబర్స్ మెంట్
- నిరుద్యోగ భృతిపై చేతులెత్తేసిన ప్రభుత్వం
- కౌలు రైతుల గుర్తింపులో సాంకేతిక ఇబ్బందులు
- భరోసా ఇవ్వని రైతు భరోసా
- సెప్టెంబర్ 2నుంచి వారం పాటు నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు
- ఆందోళన బాటలో బీజేపీ
- ప్రభావం చూపని ప్రభుత్వ ఎదురుదాడులు
- ప్రభుత్వ బలహీనతను సొమ్ము చేసుకుంటున్న బీఆర్ఎస్

**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలంగాణలో అధికార మార్పిడి జరిగి, కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టి వెయ్యి రోజులు పూర్తవుతున్న వేళ రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. "ఆరు గ్యారంటీలు, 420 వాగ్దానాలు, 13 డిక్లరేషన్లు" అంటూ వంద రోజుల్లోనే మార్పు తెస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్ర భుత్వం, వెయ్యి రోజులు గడిచినా ఒక్క ప్రధాన హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చలేకపోయిందని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతోంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 1నుంచి రాష్ట్రవ్యాప్తంగా "చార్జ్‌షీట్" విడుదల, "బాకీ కార్డుల" పంపిణీతో పోరుబాటకు సిద్ధమైంది.కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలను ఎండగడుతూ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సెప్టెంబర్ 2 నుండి సెప్టెంబర్ 8 వరకు ఏడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాలను ప్రకటించింది. "బీఆర్ఎస్ జంగ్ సైరన్ -కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్యాల పాలనపై సమర శం ఖం" పేరుతో ఈ నిరసనలు సాగనున్నాయి. అధికారిక నిరసనల కంటే ఒక రోజు ముందే అంటే సెప్టెంబర్ 1న, తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ ఒక "ఛార్జ్‌షీ ట్" విడుదల చేస్తుంది. 2వ తేదీన అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఆరు గ్యారంటీల అమలు వైఫల్యంపై ధర్నాలు నిర్వహిస్తారు. కాంగ్రెస్ మోసాలను తెలియజేసేలా భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, ప్రజలకు "బాకీ కార్డులు" పంపిణీ చేస్తారు. 3న నియోజకవర్గాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి సాగునీరు, విద్యుత్, యూరియా కొరత, రుణమాఫీ మరియు పంట భీమా లసుగుల పై చర్చిస్తారు. హైదరాబాద్‌లో సెక్షన్ 22ఏ (నిషేధిత భూముల జాబితా) గందరగోళంపై నిరసనలు చేపడతారు.4న రూ. 2,500 ఆర్థిక సాయం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల పెండింగ్ బకాయిలపై మహిళలు మరియు దివ్యాంగులతో ప్రత్యేక నిరసన సభలు నిర్వహిస్తారు. 5న రూ. 12,000 కోట్లకు పైగా నిలిచిపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్, అస్తవ్యస్తమైన జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వంటి అంశాలపై యువత, విద్యార్థి విభాగాలతో కలిసి నిరసనలు తెలుపుతారు. సింగరేణి, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయి. 6న హైదరాబాద్‌లో త్రాగునీరు, వీధి దీపాలు, భద్రత, ట్రాఫిక్ సమస్యలను ఎండగడుతూ భారీ ఆ టో రిక్షా ర్యాలీ నిర్వహిస్తారు. గ్రామాల్లో పారిశుధ్య లోపాలపై నిరసనలు ఉంటాయి. 7న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా మరియు మండల కేంద్రాల్లోని ప్రజావాణి కార్యాలయాల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రభుత్వ అధికారులకు వినతి పత్రాలు, ఫిర్యాదులు అందజేస్తారు.8న అన్ని జిల్లా కేంద్రాల్లో మీడియా సమావేశాలు నిర్వహించి, వారాంతపు నిరసనల ప్రజా స్పందనను సమీక్షిస్తారు. అనంతరం డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు సమర్పిస్తారు. ఈ 7 రోజుల కార్యక్ర మాల అనంతరం, సెప్టెంబర్ 10న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేయనున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నిరసనలకు బీఆర్ఎస్ పూర్తి సంఘీభావం ప్రకటించి, ఆయా కార్యక్ర మాల్లో చురుగ్గా పాల్గనాలని నిర్ణయించింది.

## పూర్తి స్థాయిలో అమలు కాని ఆరు గ్యారంటీలు

గత ఎన్నికల ప్రచారంలో అత్యంత ఆకర్షణీయంగా నిలిచిన 'ఆరు గ్యారంటీలు' నేటికీ పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయికి చేరలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మొదటి గ్యారంటీ అయిన మహాలక్ష్మి పథకం కింద హిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకాలు అమలవుతున్నాయి. అయితే, అత్యంత కీలకమైన నెలకు రూ. 2,500 నగదు బదిలీ హామీ ఇంకా ప్రారంభం కాలేదు. రెండో వాగ్దానం కింద రైతు భరోసా కింద రైతులకు మరియు కౌలు రైతులకు ప్రతి ఏటా ఎకరాకు రూ. 15,000 పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు ఏటా రూ. 12,000 ఆర్థిక సాయం మరియు వరి పంటకుక్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తామని హామీ ఇచ్చింది. గత ప్రభుత్వ 'రైతు బంధు' స్థా నంలో దీనిని తీసుకువచ్చినా, అర్హత నిబంధనల మార్పులు మరియు సాంకేతిక కారణాల వల్ల పూర్తిస్థాయి అమలు వాయిదా పడుతూ వస్తోంది. 2026-27 బడ్జెట్‌లో దీనికి నిధులు కేటా యించినప్పటికీ క్షేత్రస్థాయిలో ఇంకా చాలా మందికి అందలేదు. మూడవ వాగ్దానమైన గృహజ్యోతి కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉ చిత విద్యుత్ అందించాలి. ఈ పథకం అమలులో ఉంది. అయితే వైట్ రేషన్ కార్డ్ మరియు ఆధార్ లింకేజ్ తప్పనిసరి చేయడంతో, లబ్ధిదారుల ఎంపికపై కొన్ని పరిమితులు వచ్చాయి.నాల్గవ వాగ్దానం ఇందిరమ్మ ఇళ్లు. దీని కింద ఇల్లు లేని అర్హులైన పేదలకు ఇళ్ల స్థలంతో పాటు నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం.తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇళ్ల స్థలం ఇవ్వాలి. ఈ పథకం కింద లబ్ధిదారులగుర్తింపు మరియు నిధుల మంజూరు ప్రక్రియ అట్టడుగు స్థాయిలో నెమ్మదిగా సాగుతోంది. ఐదవ వాగ్దానమైన యువ వికాసం కింద విద్యార్థుల కాలేజీ ఫీజుల కొరకు రూ. 5 లక్షల విలువైన 'విద్యా భరోసా కార్డు', ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి. విద్యా భరోసా కార్డ్ పథకం ఇంకా పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చలేదు. మరోవైపు రూ. 12వేల కోట్లకు పైగా పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటం వివాదంగా మారింది. ఆరవ వాగ్దానం చేయూత కింద వృద్ధులు, విధవలు, చేనేత కార్మికులు, ఎయిడ్స్ బాధితులు మరియు ఇతరులకు నెలవారీ పెన్షన్ రూ. 4వేలకు పెంపు, వికలాంగులకు నెలవారీ పెన్షన్ రూ. 6వేలకు పెంపు, 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' కింద ఉచిత వైద్య బీమాను రూ. 10 లక్షలకు పెంపు వర్తింపజేయాలి. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచారు. కానీ, సామాజి క పెన్షన్లను రూ.4వేలు మరియు రూ. 6వేలకు పెంచే హామీ ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు.

## ఆరు గ్యారంటీలకు బడ్జెట్ కేటాయింపుపై రచ్చ

ప్రభుత్వం తన 2026-27 వార్షిక బడ్జెట్‌లో ఆరు గ్యారంటీల అమలు కోసం రూ. 50,713 కోట్లు కేటాయించిం ది. ఆరు గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేయాలంటే ఏడాదికి కనీసం రూ. 1 లక్ష కోట్లకు పైగా అవసరమవుతుందని ఆర్థిక నిపుణులు చెప్తుంటే, ప్రభుత్వం కేవలం రూ. 50,713 కోట్లు మాత్రమే కేటాయించడం ప్రజలను వంచించడమేనని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.నెలకు రూ. 2,500 ఇస్తామన్న హామీకి బడ్జెట్‌లో నిర్దిష్టంగా నిధులు కేటాయించకపోవడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా తప్పుబడుతోంది. గత ప్రభుత్వం రైతు బంధు కింద ఎకరాకు రూ. 10వేలు చొప్పున దాదాపు రూ. 15వేల కోట్లకు పైగా నేరుగా ఇచ్చేది. కాంగ్రెస్ ఎకరాకు రూ.15వేలు ఇస్తామని చెప్పి, బడ్జెట్‌లో రూ. 18వేల కోట్లు మాత్రమే కేటాయించింది. కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న సాయంపై స్పష్టత లేకపోవడం, రుణమాఫీ పూర్తిస్థాయిలో కాకపోవడంతో రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని బీజేపీ ఆరోపిస్తోంది. విద్యా రంగానికి రూ. 27,663 కోట్లు కేటాయించినట్లు చెప్తున్నా, గత రెండేళ్లుగా పేరుకుపోయిన రూ.12వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తీర్చడానికి ఈ బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు చూపిం చలేదు. దీనివల్ల ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు, విద్యార్థులు రోడ్డుపైకి వ చ్చే పరిస్థితి ఏర్పడిందని విమర్శిస్తున్నారు. మూసి నది పునరుజ్జీవనం, మెట్రో విస్తరణ వంటి భారీ ప్రాజెక్టుల ప్రకటనలు కేవలం ప్రచారానికే పరిమితమయ్యాయని, క్షేత్రస్థాయిలో నిధుల విడుదల లేదని విపక్షాలు అంటున్నాయి. అలాగే 22ఏ (నిషేధిత జాబితా) లో ఉన్న భూముల సమస్య పరిష్కారానికి రెవెన్యూ సంస్కరణల నిధులు కరువయ్యాయని బీజేపీ ఆరోపిస్తోంది.వెయ్యిరోజులు గడిచినా ప్రధాన హామీలు (రూ. 2,500 మహిళా సాయం, రూ. 4,000 పెన్షన్, రైతు భరో సా) పూర్తిస్థాయిలో అమలు కాలేదని, కాంగ్రెస్ ప్రజలను వంచించిందని భారత్ రాష్ట్రీయ సమితి(బీఆర్ ఎస్) సెప్టెంబర్ 2 నుండి రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది.

## 22ఏ నిషేధిత జాబితాపై రగడ

సెక్షన్ 22ఏ (నిషేధిత భూముల జాబితా) అంశం ప్రస్తుతం అధికార కాంగ్రెస్ మరియు ప్రతిపక్షాల (బీఆర్ఎస్, బీజేపీ) మధ్య తీవ్రమైన రాజకీయ యుద్ధానికి దారితీసింది. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి వంటి జిల్లాల్లో వేలాది ఎకరాల ప్రైవేట్ పట్టా భూములు, హౌసింగ్ కాలనీలు ఒక్కసారిగా 22ఏ నిషేధిత జాబితాలోకి వెళ్లడంతో భూయజమానులు ఇబ్బందులు పడుతున్నారు. నిజానికి రిజిస్ట్రేషన్ల చట్టం-1908 లోని సెక్షన్ 22ఏ ప్రకారం ప్రభుత్వ భూములు, అటవీ భూములు, దేవాదాయ, వక్ఫ్ బోర్డు భూములు మరియు ప్రభుత్వంచే కేటాయించబడిన భూముల అమ్మకాలు, కొనుగోళ్లను నిషేధిస్తారు. గత ప్రభుత్వం రికార్డుల డిజిటలైజేషన్ మరియు ధరణి పోర్టల్ ప్రక్షాళన చేసిన సమయంలో.. ఒకే సర్వే నంబర్‌లో కొంత భాగం ప్రభుత్వభూమి, మరికొంత ప్రైవేట్ పట్టా భూమి ఉన్నచోట, సాంకేతిక లోపాలతో మొత్తం సర్వే నంబర్‌ను 22ఏ పరిధిలోకి నెట్టేశారు. దీనివల్ల దశాబ్దాలుగా క్రమబద్ధమైన పట్టాలు కలిగి ఉండి, ఇళ్లు కట్టుకుని నివసిస్తున్న సామాన్యుల ఆస్తులు కూడా రాత్రికి రాత్రే 'నిషేధిత జాబితా' లోకి చేరిపోయాయి. ఈ గందరగోళం వల్ల తమ సొంత స్థలాలు, ఇళ్లను అత్యవసర అవసరాలకు (పిల్లల చదువులు, పెళ్లిళ్లు, వైద్యం) అమ్ముకుందామన్నా రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో పత్రాలు స్వీకరించడం లేదు. 22ఏ జాబితాలో భూమి ఉందన్న కారణంతో బ్యాంకులు ఎలాంటి గృహ రుణాలు లేదా మార్ట్‌గేజ్ లోన్లు ఇవ్వడం లేదు. హైదరాబాద్ చుట్టుపక్కల వందలాది వెంచర్లు ఈ వివాదంలో చిక్కుకోవడంతో కొనుగోలుదారులు, బిల్డర్లు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు.
ఈ ప్రజాసమస్యను అస్త్రంగా చేసుకుని విపక్షాలు ప్రభుత్వంపై ముకుమ్మడి దాడికి దిగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే ప్రైవేట్ పట్టా భూములను 22ఏ జాబితాలో చేర్చిందని బీఆర్ఎస్ సీనియర్ నేత టి. హరీష్ రావు ఆరోపించారు. ఉదాహరణకు ఇబ్రహీంపట్నం మండలం రాందాస్‌పల్లిలో రైతుల 300 ఎకరాల పట్టా భూములను ఈ జాబితాలోకి నెట్టడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. రియల్ ఎస్టేట్ మాఫియాకు లబ్ధి చేకూర్చేందుకు, సదరు భూయజమానుల నుంచికమిషన్లు వసూలు చేయడానికే ఈ గందరగోళాన్ని సృష్టించారని, దీనిపై సిట్టింగ్ జడ్జితో జుడీషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సమస్య తీర్చకుంటే అసెంబ్లీ ముట్టడికి వెనుకాడబోమని హెచ్చరించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మరియు బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు ఈ 22ఏపేరుతో లక్షల కోట్ల రూ పాయల భూకుంభకోణానికి తెరలేపారని విమర్శించారు. రెవెన్యూ శాఖను కాస్తా "కలెక్షన్ సెక్షన్"గా మార్చేశారని ఎద్దేవా చేశారు. అధికార దుర్వినియోగంతో కొన్ని భూములను రాత్రికి రాత్రే 22ఏ నుంచి తొలగిస్తూ, మరికొన్ని ప్రైవేట్ ఆస్తులను అందులోకి చేరుస్తూ సామాన్యులను దోచుకుంటున్నారని ఆరోపించారు. 2014కు ముందు, తర్వాత 22ఏ పరిధిలోకి వచ్చిన భూములపై 'శ్వేతపత్రం' విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై బీజేపీ సెప్టెంబర్ 5, 6 తేదీల్లో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా దీక్షకు పిలుపునిచ్చింది. బీఆర్ఎస్ కూడా తన 7 రోజుల నిరసనల్లో భాగంగా సెప్టెంబర్ 3న రాష్ట్రవ్యాప్తంగా 22ఏ భూముల వివాదంపై నిరసనలు, రైతు సదస్సులు నిర్వహించనుంది.

## ప్రభుత్వం కౌంటర్ ఎటాక్

రికార్డుల డిజిటలైజేషన్ (ధరణి పోర్టల్ సమయం) లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన చారి త్రక తప్పుల వల్లే ఈ గందరగోళం తలెత్తిందని ప్రభుత్వ వర్గాలు వాదిస్తున్నాయి. బ్రిటిష్ కాలం నాటి పాత పత్రాలు, అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ) పాత రికార్డులను అప్‌డేట్ చేసినప్పుడు సాంకేతిక లోపాల వల్ల కొన్ని ప్రైవేట్ ఆస్తులు కూడా పొరపాటున ఈ జాబితాలోకి వచ్చాయని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వివరణ ఇచ్చారు. జమైన పట్టా భూములు కలిగి ఉండి ఇబ్బంది పడుతున్న వారి కోసం ప్రభుత్వం ప్రత్యేక కమిటీని వేసింది. అర్హత ఉన్న కేసుల్లో ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కారం చూపిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.వివాదాస్పద పైగా భూములకు (సీఎస్-14, సీఎస్-7) సంబంధించి కోర్టు తీర్పులకు లోబడి 'కండిషనల్ రిజిస్ట్రేషన్ల'కుఅనుమతిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజల ఫిర్యాదుల కోసం 18005994788 హె ల్ప్‌లైన్ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. అయితే ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గబోమని స్పష్టం చేసింది.

## ఫీజు రీయింబర్స్ మెంట్‌పై దుమారం

సిలబస్, విద్యార్థుల భవిష్యత్తును శాసించే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వివాదం ప్రస్తు తం అధికార కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ప్రతిపక్షాల (బీఆర్ఎస్, బీజేపీ) మధ్య తీవ్ర రాజకీయదుమారానికి దారితీసింది. దాదాపు రూ. 12,000 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోవడంతో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు నిరసన బాట పట్టాయి, దీనిని విపక్షాలు ప్రధాన అస్త్రంగా మార్చుకున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలనుపూర్తిగా నిలిపివేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు హరీష్ రావు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.బకాయిలు రాకపోవడంతో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీనివల్ల ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు ఎంపికైన వేలాది మంది పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శిస్తున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో ప్రైవేట్ కాలేజీలు సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, కరెంట్ బిల్లులు కట్టలేక మూసివే సే పరిస్థితికి వచ్చాయని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల ముందు ప్రకటించిన 'యువ వికాసం' కింద ప్రతి విద్యార్థికి రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డ్ ఇస్తామన్న హామీ ఎటు పో యిందని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. తమ 7 రోజుల నిరసనల్లో భాగంగా సెప్టెంబర్ 5న వి ద్యార్థి విభాగాలతో కలిసి రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్, ఫార్మసీ, డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల జేఏసీ ఇప్పటికే పలు మార్లు నిరసనలు తెలిపింది.గత ప్రభుత్వ కాలం నాటి బకాయిలతో కలిపి మొత్తం భారం తమ పై పడిందని, ప్రభుత్వం తక్షణమే కనీసం టోకెన్ నిధులు విడుదల చేయకపోతే విద్యాసంస్థల బంద్ లేదా క్లాసుల బహిష్కరణకు వెనుకాడబోమని హెచ్చరిస్తున్నారు.

## కాంగ్రెస్ కౌంటర్

ప్రస్తుత విద్యాశాఖ మంత్రి మరియు ప్రభుత్వ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ సంక్షోభానికి గత కేసీఆర్ ప్రభుత్వమే కారణమని మండిపడుతున్నారు. గత ప్రభుత్వం దా దాపు రూ. 7,000 కోట్ల బకాయిలను పెండింగ్‌లో పెట్టి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని కాం గ్రెస్ వాదిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే కొన్ని వందల కోట్ల రూపాయలను విడతల వారీగా క్లియర్ చేస్తున్నామని చెప్తోంది. నూతన బడ్జెట్‌లో విద్యా రం గానికి రూ. 27,663 కోట్లు కేటాయించామని, బకాయిలన్నింటినీ ఒక క్రమపద్ధతిలో చెల్లిస్తామని, విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం హామీ ఇస్తోంది.

## 'రైతు భరోసాస నిబంధనలు

తెలంగాణ సమాజంలో అత్యంత కీలకమైన ఓటు బ్యాంకు "రైతాంగం". అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 'రైతు భరోసా' అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, ప్ర భుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటుతున్నా, క్షేత్రస్థాయిలో ఈ పథకం పూర్తిస్థాయిమార్గదర్శకాలు లేక, నిధుల సర్దుబాటు కాక తీవ్రమైన ఉత్కంఠకు మరియు రాజకీయ రచ్చకు దారితీస్తోంది.ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రతి ఏటా ఎకరానికి రూ. 15,000 (సీజన్ కు రూ. 7,500) ఇస్తామని భారీ ప్రచారం చేసింది. కానీ క్షేత్రస్థాయి ఉత్తర్వులలో ప్రభుత్వం పాత 'రైతు బంధు' తరహాలోనే ఏడాదికి రూ. 12,000 (సీజన్‌కు రూ. 6,000 చొప్పున) మాత్రమేపంపిణీ చేస్తుండటంతో, కాంగ్రెస్ మాట తప్పిందని భారత్ రాష్ట్రీయ సమితి (బీఆర్ఎస్) మరి యు బీజేపీ రైతు విభాగం తీవ్రంగా మండిపడుతున్నాయి.గత ప్రభుత్వ హయాంలో కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ లేఅవుట్లు, సాగు చేయని సాగరం లేని భూములకు కూడా పెట్టుబడి సాయం వెళ్ళిందనే ఆరోపణలు ఉండేవి. దీనిని అరికట్టడానికి ప్రస్తుత ప్రభుత్వం కొన్ని కఠినమైన నిబంధనలు పెట్టింది. 'భు భారతి' (ధరణి) పోర్టల్ మరియు అడ్వాన్స్‌డ్ రోవర్స్ సాంకేతికతతో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో నిజంగా సాగులో ఉన్న భూములను మాత్రమే గుర్తిస్తున్నారు. దీనివల్ల గత సీజన్లతో పోలిస్తే దాదాపు 5 లక్షల ఎకరాల విస్తీర్ణానికి కోత పడింది.కేవలం చిన్న, సన్నకారు రైతులకు (1 నుండి 5 ఎకరాల లోపు) ప్రాధాన్యత ఇస్తూ విడతల వారీగా నిధులు విడుదల చేస్తుండటంతో, పెద్ద భూయజమానులకు నిధుల అందుబాటు ఆలస్యమవుతోంది. రైతు భరోసా పథకం కింద కేవలం పట్టాదార్లకే కాకుండా.. కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు కూడా ఆర్థిక సాయం అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కౌలు రైతులను గుర్తించడానికి నిర్దిష్టమైన చట్టపరమైన నిబంధనలు లేదా లోన్ ఎలిజిబిలిటీ కార్డ్స్ (ఎల్‌ఈసీ) జారీ ప్రక్రియ గందరగోళంగా మారింది. భూయజమానులు తమ భూములపై హక్కులు పోతాయనే భయంతో కౌలు పత్రాలపై సంతకాలు చేయడం లేదు. దీనివల్ల అసలైన కౌలు రైతులకు నేటికీ ఈ సా యం అందడం లేదనే విమర్శ గట్టిగా ఉంది. రూ. 2 లక్షల రుణమాఫీ ప్రక్రియను ప్రభుత్వం ఒకవైపు ప్రశంసనీయంగా చేపట్టినా.. రేషన్ కార్డ్ లింకేజ్, ఒకే కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువమందికి రుణాలు ఉండటం వంటి సాంకేతిక కారణాల వల్ల వేలాది మంది రైతులకు రుణమాఫీ కాలేదు. దీనివల్ల బ్యాంకులు రైతులకు కొత్తగా క్రాప్ లోన్లు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి, ఫలితంగా రైతులు మళ్లీ వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లాల్సి వస్తోంది.

## నిలిచిపోయిన జాబ్ క్యాలండర్

అధికారంలోకి వస్తే ప్రతి ఏటా నిర్ణీత తేదీలతో కూడిన 'జాబ్ క్యాలెండర్' విడుదల చేస్తామని, వంద రోజుల్లోనే ఖాళీలన్నీ భర్తీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ, ప్రభుత్వం ఏర్పడి వె య్యి రోజులు గడుస్తున్నా.. జాబ్ క్యాలెండర్ ఆచరణ రూపం దాల్చకపోవడం నిరుద్యోగుల్లో తీవ్రఅసంతఅప్తిని రగిలిస్తోంది.ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఏటా జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున ఉ ద్యోగ ఖాళీల క్యాలెండర్ విడుదల చేసి, అదే ఏడాది డిసెంబర్ నాటికి ని యామకాలు పూర్తి చేయాలి. ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో ఒక సాధారణ నివేదికను సభ ముందు ఉంచినప్పటికీ, ఏ ఏ శాఖలో ఎన్ని ఖాళీలు ఉన్నాయి? ఏ తేదీన నోటిఫికేషన్ వస్తుంది?పరీక్ష ఎప్పుడు జరుగుతుంది? అనే ఖచ్చితమైన టైమ్‌లైన్‌తో కూడిన పూర్తిస్థాయి క్యాలెండర్‌ను నేటికీ విడుదల చేయలేదు. వివిధ శాఖల్లో ఖాళీల గుర్తింపు పూర్తయినప్పటికీ, కొత్త నియామకాల వల్ల ప్రభుత్వంపై పడే అదనపు జీతాల భారాన్ని భరించడానికి బడ్జెట్‌లో తగినంత సర్దుబా టు లేకపోవడమే ఈ జాప్యానికి ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. గత టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేసి, కొత్త చైర్మన్, సభ్యులతో టీజీపీఎస్సీ ని ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. అయితే, పరీక్షల నిర్వహణలో సాంకేతిక లోపాలు ఇంకా వీడలేదు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 వంటి ప్రతిష్టాత్మక పరీక్షల తేదీలు పదే పదే వాయిదా పడటం నిరుద్యోగుల సహనాన్ని పరీక్షిస్తోంది.సుదీర్ఘ కాలంగా కోచింగ్ సెంటర్లలో ఉంటూ, రూమ్ అద్దెలు భరించలేక, ఆర్థి కంగా చితికిపోతున్న అభ్యర్థులకు ఈ వాయిదాల పర్వం పెద్ద శాపంగా మారింది. కాంగ్రెస్ తన 'యూత్ డిక్లరేషన్' లో ఉద్యోగం వచ్చే వరకు ప్రతి నిరుద్యోగికి నెలకు రూ. 4,000 ల నిరుద్యోగ భఅతి ఇస్తామని ప్రకటించింది. 2026-27 వార్షిక బడ్జెట్‌లో నిరుద్యోగ భఅతికి సంబంధించి ఎలాంటి నిధుల కేటాయింపులు చేయకపోవడాన్ని విపక్షాలు గట్టిగా ఎండగడుతున్నాయి. ఈ పథకం అసలు లబ్ధిదారుల అర్హతలపై ప్రభుత్వం కనీసం ఒక కమిటీని కూడా వేయకపోవడం గ మనార్హం.
కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల గొంతు నొక్కుతోందని, లక్ష ఉద్యోగాల భర్తీ ఎటు పోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రకటించిన 7 రోజుల నిరసనల్లో భాగంగా సెప్టెంబర్ 5న నిరుద్యోగులు, విద్యార్థి విభాగాలతో కలిసి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపట్టనున్నారు. నిరుద్యోగ భఅతి మరియు జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో ఇప్పటికే పలుమార్లు ధర్నాలు జరిగాయి. రాబోయే రోజుల్లో దీనిపై ఉమ్మడి పోరాటానికి సిద్ధమవుతున్నారు.

## ప్రభుత్వ వివరణ

ఈ విమర్శలపై కాంగ్రెస్ ప్రభుత్వం క్లారిటీ ఇస్తోంది. గత పాలకుల హయాంలో జరిగిన పేపర్ లీకేజీల వల్ల వ్యవస్థ మొత్తం భ్రష్టుపట్టిందని, దానిని గాడిన పెట్టడానికి సమయం పడుతుందని చెప్తోంది. ఇప్పటికే కొన్ని వేల ఉపాధ్యాయ (డీఎస్సీ) పోస్టులు, పోలీస్ కొలువుల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేశామని; ఎలాంటి లీకేజీలు లేని సురక్షితమైన వ్యవస్థను నిర్మించిన తర్వాతే మిగిలిన నోటి ఫి కేషన్లు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థించుకుంటున్నారు.

## ఉద్యోగుల అసంతఅప్తి, పెండింగ్ బిల్లులు

రాష్ట్ర పరిపాలనలో కీలక భూమిక పోషించే ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రస్తుతం తీవ్ర అసహనంతో ఉన్నారు. తమ దీర్ఘకాలిక డిమాండ్లు, ఆర్థికపరమైన ప్రయోజనాలు నెలల తరబడి పెండింగ్‌లో పడిపోవడంతో ఉద్యోగ సంఘాలు ప్రభుత్వ తీరుపై అసంతఅప్తిని వెళ్లగక్కుతున్నాయి. ఈ సమస్యను అస్త్రంగా చేసుకుని విపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచుతున్నా యి. ఉద్యోగులు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న రెండో వేతన సవరణ కమిషన్ (2వ పీఆర్ సీ) నివేదిక అమలు మరియు తాత్కాలిక భఅతి (ఐఆర్) మంజూరు ప్రక్రియ నత్తనడకన సాగు తోంది.ఎన్నికల సమయంలో ఉద్యోగుల వేతన సవరణను త్వరితగతిన పూర్తి చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ నేటికీ పీఆర్‌సీ నివేదిక పూర్తిస్థాయి అమలుకు నోచుకోకపోవడం, ఐఆర్ ప్రకటనపై స్పష్టత లేకపోవడంతో ఉద్యోగ వర్గాల్లో తీవ్ర నిరాశ వ్యక్తమవుతోంది. ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన కరువు భత్యం (డీఏ) బకాయిలు కాలక్రమేణా పేరుకుపోతున్నాయి. ఒకటి కంటే ఎక్కువ డీఏలు పెండింగ్‌లో ఉండటం వల్ల తమ నెలవారీ జీతాల్లో రావాల్సిన వ్యత్యాసం రావడం లేదని, పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఆర్థిక సాయం అందడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్, జీపీఎఫ్ లోన్లు, సరెండర్ లీ వ్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించిన రూ. వేలాది కోట్ల క్లెయిమ్ బిల్లులు ట్రెజరీలలో నెలలతరబడి పెండింగ్‌లో ఉన్నాయి. అత్యవసర వైద్య ఖర్చులు, పిల్లల పెళ్లిళ్లు, చదువుల కోసం దాచుకున్న సొమ్మును కూడా డ్రా చేసుకోలేకపోతున్నామని ఉద్యోగులు వాపోతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే ప్రతి నెల ఒకటో తేదీనే ఉద్యోగులందరికీ జీతాలు, పెన్షన్లు ఇస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కొన్ని జిల్లాల్లో, కొన్ని ప్రభుత్వ శాఖల్లో (ముఖ్యంగా మున్సిపల్, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు) ఇప్పటికీ నెల మధ్యలో లేదా జాప్యంతో జీతాలు అందుతున్నాయ నే విమర్శలు వినిపిస్తున్నాయి.

## విపక్షాల విమర్శలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు హరీష్ రావు ఇప్పటికే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల డిమాండ్లకు బహిరంగ మద్దతు ప్రకటించారు. తమ 7 రోజుల నిరసనల ముగింపు అనంతరం.. సెప్టెంబర్ 10న వివిధ ఉద్యోగ సంఘాలు చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు బీఆర్ఎస్ పూర్తి సంఘీభావం ప్రకటించింది. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, లేనిపక్షంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యోగులతో కలిసి తాము కూడా సచివాలయ ముట్టడికి వెనుకాడబోమని బీజేపీ హెచ్చరిస్తోంది.

## ప్రభుత్వ సమర్థన

ఈ విమర్శలపై కాంగ్రెస్ ప్రభుత్వం తన ఆర్థిక ఇబ్బందులను సాకుగా చూపుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ. 7 లక్షల కోట్ల అప్పుల్లో ముంచడం వల్లే ఈ ఆర్థిక సంక్షోభం తలెత్తిందని, అయినప్పటికీ తాము ఉద్యోగుల ప్రయోజనాలను విస్మరించడం లేదని కాంగ్రెస్ నేతలు వాదిస్తున్నారు. బడ్జెట్‌లో హోం శాఖ మరియు పంచాయతీ రాజ్ వంటి శాఖల ద్వారా ఉద్యోగుల సంక్షేమానికి నిధులు కేటాయించామని, విడతల వారీగా పెండింగ్ బిల్లులను క్లియర్ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ప్రభుత్వం చెప్తోంది.
రాజకీయ కోణంలో చూస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకుల ఆర్థిక లోటును, అప్పులను సాకుగా చూపుతూ కాలయాపన చేస్తోందని ప్రతిపక్షాలు విమర్శిస్తుండగా, తాము ఇప్పటికే రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం వంటి కీలకమైన అడుగులు వేశామని పాలకపక్షం సమర్థించుకుంటోంది. ఏదేమైనా, ఈ వెయ్యి రోజుల మైలురాయి వద్ద ప్రజల్లో నెలకొన్న అసంతఅప్తిని క్యాష్ చేసుకునేందుకు విపక్షాలు శ్రమిస్తుండటంతో, రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ తన పరిపాలనా దక్షతను మరింత నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు

## ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం



పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ని
"పాఠక దేవుళ్ళ కోసం" " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

## "నేటిధాత్రి" పత్రికను ఆదరించిన విధంగానే "నేటిధాత్రి 9" " యూట్యూబ్ ఛానల్ " కూడా ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444




మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# ఆరోగ్యం కోసం స్త్రీలు ఈ 4 పనులు తప్పక చేయాలి

## నెలరోజుల్లోనే తేడా కనిపిస్తుంది!



**డెస్క్,నేటిధాత్రి:**
మహిళలు ఉదయం లేచిన నుంచి రాత్రి పడుకొనే వరకు ఇంటాబయట పనులతో ఫుల్ బిజీగా ఉంటారు. నిమిషం తీరిక లేకుండా పనుల్లో నిమగ్నమైపోతారు. అయితే గృహ బాధ్యతల కారణంగా మహిళలు తరచుగా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. కానీ ఏ వయస్సులోనైనా, వారి జీవనశైలిని కొద్దిగా మార్చడం ద్వారా, వారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు, వ్యాధులను నివారించవచ్చు వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. కాబట్టి మహిళలు గుర్తుంచుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుకోగల ప్రాథమిక విషయాల గురించి ఇక్కడ తెలుసుకుందాం.

శారీరక శ్రమ: క్రమం తప్పకుండా వ్యాయామం చేసే స్త్రీలకు మెరుగైన రక్తపోటు కొలెస్ట్రాల్ స్థాయిలు ఉంటాయి. గుండె జబ్బులు, మధుమేహం , బీపీ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. మహిళలు మెనోపాజ్‌కు చేరుకోవడం , శారీరకంగా చురుకుగా ఉండటం వలన, వారు అనేక సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. కాబట్టి ప్రతి స్త్రీ వారానికి 4-5 రోజులు 30-60 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి.

### చక్కగా నిద్రపోండి:
ఆధునిక జీవనశైలి కారణంగా చాలా మంది మహిళలకు రాత్రిపూట నిద్రపోవడం కష్టంగా మారుతోంది. అయితే మీ ఇతర బాధ్యతల మాదిరిగానే నిద్రకు కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. విశ్రాంతి తీసుకోవడానికి తగినంత నిద్ర పొందడం వలన మీరు ఆరోగ్యంగా ఉండటానికి , మీ శరీరాన్ని శక్తివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది.

శారీరక పరీక్ష : ఏటా మీ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని నిర్ధారించుకోండి, ఇది మీకు ఏదైనా తీవ్రమైన అనారోగ్యం వచ్చే ప్రమాదం నుంచి వెంటనే బయటపడేలా చేస్తుంది. అటువంటి పరిస్థితిలో, వైద్యులు అధిక రక్తపోటు , అధిక స్థాయి అనారోగ్య కొలెస్ట్రాల్ వంటి ప్రాథమిక విషయాలను తనిఖీ చేస్తారు.

### ఆహారంపై శ్రద్ధ వహించండి:
మీరు తినే దానిపై శ్రద్ధ వహించండి. ఆరోగ్యకరమైన ఆహారం అంటే రుచి లేని ఆహారం కాదు. బదులుగా, ఇది ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు , కార్బోహైడ్రేట్లతో కూడిన భోజనం తినాలి . మీరు దీనికి రకరకాల కూరగాయలు , పండ్లను జోడించవచ్చు.

# చలికాలంలో జలుబు, దగ్గు వేధిస్తోందా?

- “ఉసిరి టీ” తాగితే మంచిదట! - పైగా ఈ ప్రయోజనాలు కూడా! ఆయుర్వేదంలో ఉసిరి వినియోగం అధికం
- ఇండియన్ గూస్ బెర్రీతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు



**హైదరబాద్,నేటిధాత్రి:**
చలికాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుంది. ఈ సీజన్‌లో శరీరం నిస్తేజంగా మారడమే కాదు.. వ్యాధి నిరోధకశక్తి తగ్గుతుంది. వైరస్‌లు, బ్యాక్టీరియాలు వేగంగా శరీరంలోకి చేరి.. జలుబు, దగ్గు, జ్వరాలు ఇబ్బందిపెడుతుంటాయి. ఇలాంటి సమయంలో ఇమ్యూనిటీ పెంచే ఆహారాలు తీసుకోవాలి. తద్వారా ఎలాంటి రోగాలతో అయినా పోరాడే సామర్థ్యం లభిస్తుంది. అలా ఇమ్యూనిటీ అందించే ఫుడ్స్?లో ఉసిరితో తయారయ్యే టీ కూడా ఒకటి. మరి దీని వల్ల కలిగే ప్రయోజనాలు, ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం..

**ఉసిరి టీ ఆరోగ్య ప్రయోజనాలు:**
రోగ నిరోధక శక్తిని పెంచుతుంది: ఉసిరిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరస్తుందని.. ఫలితంగా శరీరం బాక్టీరియా, వైరస్‌లతో సమర్థవంతంగా పోరాడగలుగుతుందని ప్రముఖ న్యూట్రిషనిస్ట్ శుభాంగి తమ్మళ్వార్ అంటున్నారు. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జలుబు వల్ల కలిగే గొంతు నొప్పి, వాపు వంటి లక్షణాలను తగ్గిస్తాయని అంటున్నారు.

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది : ఉసిరి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు. ముఖ్యంగా మలబద్ధకాన్ని నివారిస్తుందని చెబుతున్నారు. అంతేకాదు.. ఉసిరి.. జీర్ణ రసాల స్రావాన్నీ ప్రేరేపించి పోషకాల శోషణను మెరుగుపరుస్తుందని.. ఫలితంగా అజీర్ణం, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గిపోతాయంటున్నారు.

కళ్ల ఆరోగ్యానికి మంచిది: ఉసిరి కళ్ల ఆరోగ్యానికి చాలా మంచిదని అంటున్నారు. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుందని, గ్లాకోమా వంటి కంటి సమస్యలను నివారిస్తుందని అంటున్నారు. అలాగే ఉసిరిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కంటి వాపును తగ్గించి.. కంటి ఎరుపు, దురద వంటి సమస్యలను తగ్గిస్తుందని చెబుతున్నారు.

రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: ఉసిరిలో యాంటీ-డయాబెటిక్ లక్షణాలు అధిక పరిమాణంలో ఉంటాయని.. రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు తగ్గుతాయని అంటున్నారు. 2020లో జర్నల్? ఆఫ్ ఆయుర్వేద అండ్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. ఆమ్లా సారం గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుందని, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుందని కనుగొన్నారు.

కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తుందని అంటున్నారు. తద్వారా గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గుతుందని అంటున్నారు.

ఫ్రీ రాడికల్స్ నష్టం తగ్గుతుంది : ఉసిరిలోని విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుందని నిపుణులు అంటున్నారు. అలాగే ఈ పండులో పాలీఫెనాల్స్, టానిన్, ఫ్లేవనాయిడ్లు ఉంటాయని.. ఇవన్నీ శరీరాన్ని ఆక్సిడేటివ్ స్ట్రెస్, ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుంచి రక్షించడంలో చాలా బాగా సహాయపడతాయంటున్నారు.

జుట్టు, చర్మ ఆరోగ్యానికి మేలు : ఉసిరిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు జుట్టు, చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా వెంట్రుకల కుదుళ్లు బలంగా మారి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుందంటున్నారు. అలాగే, ఉసిరి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు స్కిన్ ఇరిటేషన్, మొటిమలను తగ్గిస్తాయని.. వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తాయంటున్నారు.

క్యాన్సర్?ను నిరోధించడం: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించడంలో సహాయపడతాయని అంటున్నారు. ఇదే విషయాన్ని %చీ×న% సభ్యుల బృందం కూడా స్పష్టం చేసింది.(రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్?చేయండి).

ఉసిరి టీ ఎలా తయారు చేయాలంటే: గిన్నెలోకి ఓ గ్లాస్ నీళ్లు పోసి చెంచా ఎండబెట్టిన ఉసిరి పొడి, కొద్దిగా అల్లం తరుగు, రెండు తులసి ఆకులు, చిటికెడు వేయించిన జీలకర్రపొడిని వేసి బాగా మరగబెట్టాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు తేనె, నిమ్మరసం చేర్చి తాగితే సరి. లేదంటే తాజా ఉసిరికాయను తురిమి మిక్సీలో పేస్టులా చేసుకోవాలి. దాన్ని నీళ్లలో మరిగించి కూడా టీ రూపంలో తీసుకోవచ్చు.

NOTE : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# బీట్‌రూట్‌ను రోజూ ఎందుకు తినాలో తెలుసా..?

## కారణం తెలిస్తే వెంటనే తినడం మొదలుపెడతారు..!



బీట్‌రూట్ అంటే చాలా మందికి ఇష్టం ఉండదు. దీని రుచి చాలా మందికి నచ్చదు. అలాగే బీట్‌రూట్‌ను ముట్టుకుంటే చాలు రంగు అంటుతుంది. కనుక దీన్ని తినేందుకు చాలా మంది అంత ఇష్టతను ప్రదర్శించరు. అయితే వాస్తవానికి బీట్‌రూట్‌ను సూపర్ ఫుడ్ అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ బీట్‌రూట్‌లో ఉంటాయి. కనుక బీట్‌రూట్‌ను తినాలని వారు సూచిస్తున్నారు. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో రక్తనాళాలు వెడల్పుగా మారుతాయి. దీని వల్ల రక్త సరఫరాకు ఉండే అడ్డంకులు తొలగిపోయి రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది.

### గుండె జబ్బులు రావు..
బీట్‌రూట్‌ను తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో వెల్లడైంది. కనుక బీట్‌రూట్‌ను రోజూ తింటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. బీట్‌రూట్‌లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల కణాలు డ్యామేజ్ అవకుండా చూసుకోవచ్చు. అలాగే తీవ్రమైన వ్యాధులైన క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. బీట్‌రూట్ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువ. అలాగే ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. కనుక బీట్ రూట్‌ను తింటే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ ఉన్నవారు బీట్‌రూట్‌ను తింటుంటే రక్తంలో చక్కెర స్థాయిలను చాలా సులభంగా మేనేజ్ చేసుకోవచ్చు. డయాబెటిస్‌ను అదుపు చేయవచ్చు.

### బరువు తగ్గవచ్చు..
బీట్‌రూట్‌లో ఉండే నైట్రేట్లు మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో ఇవి మెదడుకు రక్త సరఫరాను పెంచుతాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి బీట్‌రూట్ ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు కచ్చితంగా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.

### జీర్ణ వ్యవస్థ పనితీరుకు..
బీట్‌రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే వ్యాధులను తగ్గిస్తుంది. దీంతో సీజనల్‌గా వచ్చే వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల లివర్ శుభ్రంగా మారుతుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోతాయి. శరీరం కూడా అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. బీట్‌రూట్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. ముఖ్యంగా మలబద్ధకం తగ్గుతుంది. మలబద్ధకం సమస్య ఉన్నవారు రోజూ బీట్‌రూట్ ను తింటే త్వరగా ఆ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



# మీ జుట్టుకు రక్షణ ఈ పొడులే!

ఆయుర్వేదంలో జుట్టును సంరక్షించుకోవటానికి అనేక పద్ధతులు ఉన్నాయి. వీటిలో హెయిర్‌మాస్కలను తయారుచేసుకోవటం ఒక ప్రధానమైన అంశం. ఈ హెయిర్‌మాస్కను ఎలా తయారుచేసుకోవాలో చూద్దాం..

### తయారీ విధానం
మన జుట్టును సంరక్షించే అనేక రకాల పౌడర్లు మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని ఒక గిన్నెలోకి తీసుకొని.. వాటిని నీటితో కానీ.. పెరుగుతో కానీ.. కొబ్బరినూనెతో కానీ కలపాలి. ఆ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి 30 నిమిషాలు వదిలేయాలి. ఆ తర్వాత షాంపుతో జుట్టును కడగాలి. ఇప్పుడు ఆ పౌడర్లు ఏమిటో చూద్దాం..

### భృంగరాజ పొడి
భృంగరాజను మూలికల్లో రారాజుగా పిలుస్తారు. ఇది జుట్టును బలంగా చేస్తుంది. జుట్టు ఊడిపోకుండా కాపాడుతుంది. కొందరిలో జుట్టు తెల్లపడకుండా అడ్డుకుంటుంది.


### ఉసిరి పొడి
ఉసిరి పొడిలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు నిగనిగలాడేలా చేస్తుంది. జుట్టు బలంగా పెరగటానికి ఉపకరిస్తుంది.

### వేప పొడి
కొందరికి మాడుపై బ్యాక్టీరియా చేసి రకరకాల సమస్యలు ఏర్పడుతూ ఉంటాయి. దురద పెడుతూ ఉంటుంది. ఈ సమస్యలకు వేప పొడి మంచి పరిష్కారమని చెప్పాలి.

### మందార పొడి
మందారంలో విటమిన్స్, అమినో యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి జుట్టు ఊడిపోకుండా రక్షిస్తూ ఉంటాయి.

### మెంతి పొడి
మెంది పొడిలో ప్రొటీన్, నికోటినిక్ యాసిడ్‌లు ఉంటాయి. ఇవి జుట్టు ఉడిపోకుండా రక్షణ కవచంలా పనిచేస్తాయి. మెంతి పొడిని పెరుగుతో కలిపి రాస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయి.

### కుంకుడు పొడి
జుట్టులో ఉండే దుమ్మును తొలగించటంలో కుంకుడు పొడి ప్రధానమైన పాత్ర పోషిస్తుంది. దీని వల్ల జుట్టులో సహజంగా ఉండే నూనెలకు ఎటువంటి ప్రమాదం ఉండదు. షికాకాయ్ పొడి కూడా జుట్టు ఆరోగ్యంగా పెరగటానికి ఉపకరిస్తుంది.



# బిగిసడలిన అందాలకు అద్భుతమైన వ్యాయామాలు

అందానికి మగువలు ఇచ్చే ప్రాధాన్యం అంతాఇంతా కాదు. వివాహం జరిగి పిల్లలు పుట్టాక వారిలోని బిగువు కొంత సడలుతుంది. దీంతో వారిలో ఆందోళన మొదలవుతుంది. వక్షోజాలు వదలు కావడాన్ని చాలామంది జీర్ణించుకోలేరు. అయితే, ఇందుకు బోల్డన్ని కారణాలు కూడా ఉండొచ్చు. అంటే జీవనశైలి, జెనెటిక్స్, ఆరోగ్యంపైనా ఇది ఆధారపడి ఉంటుంది. ఇలాంటి వారికి 20 ఏళ్ల వయసులోనే వక్షోజాల బిగుత సడలిపోయి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అయితే, ఈ మాత్రానికే కుంగిపోవాల్సిన అవసరం లేదు. చిన్నచిన్న వ్యాయామాల ద్వారా వదులైన వక్షోజాలను బిగుతుగా చేసుకోవచ్చు. పూర్వ స్థితికి తీసుకురావొచ్చంటున్నారు నిపుణులు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

వైడ్ టు క్లోజ్ పుషప్
ఈ వ్యాయామం కోసం తొలుత పుషప్ పొజిషన్ తీసుకోవాలి. చేతులు సరిగ్గా మీ భుజాల కింద కాస్త ఎడంగా ఉండాలి. ఆ తర్వాత వ్యాయామం ప్రారంభించాలి. ఈ క్రమంలో వక్షోజాలు నేలకు తగిలేలా పుషప్స్ చేయాలి. ఆ తర్వాత మళ్లీ పైకి లేవాలి. ఇలా కిందికిపైకి 15 రెప్స్‌తో 3 సెట్లు పూర్తిచేయాలి.

డంబెల్ బెంచ్ ప్రెస్
ఈ వ్యాయామంలో వెనక ఓ ఏటవాలు బెంచ్ లాంటిది ఉండాలి. దానికి ఆనుకుని రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకోవాలి. అరచేతులు పాదాలకు ఎదురుగా ఉండాలి. ఇప్పుడు కాళ్లను గాల్లోంచి నేలపైకి నెమ్మదిగా తీసుకొచ్చి ఊపిరి తీసుకోవాలి. ఇప్పుడు డంబెల్స్ ఉన్న చేతలను చాతీపైకి నిలువుగా తీసుకురావాలి. ఈ క్రమంలో డంబెల్స్ రెండు ఒకదాన్ని ఒకటి నెమ్మదిగా తాకాలి. అంటే చేతులు ‘వి’ ఆకారంలో కదలాలన్నమాట. ఆ తర్వాత చేతులను నెమ్మదిగా కిందికి దించాలి. ఇప్పుడు శ్వాసను విడిచిపెట్టాలి. ఆ తర్వాత మళ్లీ మునుపటిలా చేయాలి. ఇలా 15 రెప్స్‌తో 3 సెట్లు చేయాలి.

ఇంక్లైన్ డంబెల్ ఫ్లై
డంబెల్ బెంచ్ ప్రెస్‌లానే దీనిని కూడా ఏటవాలు బెంచ్ పైనే చేయాలి. రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకుని చేతులను నిటారుగా లేపాలి. ఇప్పుడు చేతులను అలాగే వెనక్కి వంచాలి. అంటే సమాంతరంగా తీసుకురావాలి. ఇప్పుడు ఒక క్షణం ఆగి శ్వాసను వదులుతూ చేతులను మళ్లీ యథాస్థానంలోకి తెచ్చుకోవాలి. దీనిని కూడా మూడుసెట్లుగా చేయాలి.

కేబుల్ క్రాసోవర్
ఇందులో మిషన్ పుల్లీ హ్యాండిళ్లను కిందకు లాగాల్సి ఉంటుంది. ఇందుకోసం మొదట మిషన్ రెండు వైపులా పుల్లీలను హై లెవల్‌కు సెట్ చేసుకోవాలి. అలాగే, బరువును సర్దుబాటు చేసుకోవాలి. తొలుత తేలికైన బరువుతో ప్రారంభించి ఆ తర్వాత సౌకర్యంగా అనిపిస్తే బరువును పెంచుకుంటూ పోవచ్చు. మిషన్ మధ్యలో నిలబడి పాదాలను భుజం వెడల్పులో ఉండేలా చూసుకోవాలి. ఇప్పుడు కుడి కాలిని ఒక అడుగు ముందుకు వేసి పుల్లీలను లాగాలి. ఈ క్రమంలో నడుమును కూడా కొంచెం వంచి చాతీ కండరాలు సాగినట్టు అనిపించే వరకు చేతులను చాచాలి. ఊపిరి పీల్చుకుని తిరిగి యథాస్థానానికి రావాలి. ఇలా 15 రెప్స్ చేయాలి.

కోబ్రా పోజ్
ఈ వ్యాయామంలో పొట్టను నేలకు ఆనించి పడుకోవాలి. ఆ తర్వాత అరచేతులను నేలకు ఆన్చాలి. ఆపై నేలను నెడుతూ తలను నెమ్మదిగా పైకి లేపాలి. అలా నడుమును కదపకుండా చాతీభాగం వరకు లేపాలి. ఈ క్రమంలో ఊపిరి పీల్చుకోవడం మర్చిపోకూడదు. తిరిగి ప్రారంభ స్థానానికి వచ్చే వరకు మూడు సెకన్ల పాటు అలాగే ఉండాలి. ఇవి కూడా మూడు సెట్స్ చేయాలి. ఈ వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం ద్వారా వక్షోజాలను తిరిగి పూర్వస్థితికి తీసుకొచ్చుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# భగీరథ ప్రయత్నంతో కరువు సీమకు కృష్ణమ్మ



మార్కాపురం, నేటిధాత్రి:
మూడు దశాబ్దాలుగా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలు ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు కల సాకారమైంది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం జాతికి అంకితం చేశారు. దోర్నాల మండలం గంటవానిపల్లె వద్ద నల్లమల కొండల్లోని జంట సొరంగాల నుంచి వెలువడిన కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి జలహారతి ఇచ్చారు.
అనంతరం ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి సూచికగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కరవు నేలను తాకిన కృష్ణా జలాలకు సీఎం సాష్టాంగ నమస్కారం చేశారు. శ్రీశైలం జలాశయంలోని కొల్లం వాగు నుంచి గురుత్వాకర్షణ ద్వారా తరలించిన కృష్ణా జలాలు వెలిగొండ జంట సొరంగాల మీదుగా గంటవానిపల్లె అక్విడక్టుకు చేరుకుని నల్లమల సాగర్ వైపు పరుగులు తీశాయి. నల్లమల కొండలను చీల్చుకుని కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మకు స్థానిక మహిళలు, ప్రజలు పుష్పాలతో ఘన స్వాగతం పలికారు.
ప్రత్యేక పూజలు అనంతరం పవిత్ర జలాలను సీఎం చంద్రబాబు మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులపై స్వయంగా చల్లారు. అక్విడక్ట్ వద్ద రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి స్విచ్ నొక్కి జలాలను దిగువకు విడుదల చేశారు.
30 ఏళ్ల క్రితం భూమిపూజ.. నేడు ప్రారంభం
వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం తన జీవితంలో భావోద్వేగ సందర్భమని చంద్రబాబు పేర్కొన్నారు. 1996 మార్చి 5న ముఖ్యమంత్రిగా తానే ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేశానని, సరిగ్గా 30 ఏళ్ల తర్వాత 2026 ఆగస్టు 31న తొలి దశను ప్రారంభిస్తున్నానని తెలిపారు.
"ఆ రోజు చేసిన సంకల్పం.. ఈ రోజు నల్లమల సాగర్‌లో జలసిరిగా మారింది. ఇది భగీరథ ప్రయత్నం. కొండలు అడ్డు వచ్చినా తొలిచి ముందుకు వెళ్లాం. కరువు నేలకు కృష్ణమ్మను తీసుకొచ్చాం. శ్రీశైలం మల్లన్న సన్నిధి నుంచి బయలుదేరిన కృష్ణమ్మ.. మార్కాపురం చెన్నకేశవుడి కొలువైన నేలకు జలహారతి ఇస్తోంది" అని సీఎం అన్నారు.
ప్రజలు ఇచ్చిన తీర్పుతోనే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జలసిరులతో ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు తొడిగామని తెలిపారు. వెలిగొండ బంగారు కొండగా మారుతుందని, ఈ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. కరువుతో పోరాడిన రైతులు, ఫ్లోరైడ్ బాధలు అనుభవించిన కుటుంబాలు, నీటి కోసం ఎదురుచూసిన తరాలకు కృష్ణా జలాలతో కొత్త ఊపిరి వస్తుందని పేర్కొన్నారు.

## నిర్వాసితుల త్యాగాలకు పాదాభివందనం

వెలిగొండ ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు, గ్రామాలను త్యాగం చేసిన 11 గ్రామాల ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానని చంద్రబాబు అన్నారు. నిర్వాసితుల త్యాగం లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందని తెలిపారు.
"కేవలం 48 రోజుల్లో 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారం అందించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వారి బాధలు, అవసరాలను గుర్తించి అదనంగా మరో రూ.169 కోట్లు చెల్లిస్తున్నాం. కటాఫ్ తేదీని పెంచి 18 ఏళ్లు నిండిన యువతకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున అందించాం" అని సీఎం వివరించారు.

## తొలిదశతో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు

రూ.10,200 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టులో ఇప్పటివరకు రూ.7,983 కోట్లు ఖర్చు చేసి తొలి దశను పూర్తి చేసినట్లు చంద్రబాబు తెలిపారు. 18.8 కిలోమీటర్ల మేర జంట సొరంగాలు, 21.8 కిలోమీటర్ల ఫీడర్ కాలువల పనులు పూర్తయ్యాయని చెప్పారు. తొలిదశలో నల్లమల సాగర్‌కు 10.70 టీఎంసీల నీటిని తరలిస్తామని, దీని ద్వారా 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందుతుందని వివరించారు. వెలిగొండ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 30 మండలాల్లో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందుతుందని తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 3.36 లక్షల ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 84 వేల ఎకరాలు, కడప జిల్లాలో 27 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. తీగలేరు కాలువ కింద 62 వేల ఎకరాలు, గొట్టిపడియ కాలువ కింద 9,500 ఎకరాలు, తూర్పు ప్రధాన కాలువ కింద 3.70 లక్షల ఎకరాల ఆయకట్టు సుస్థిరం అవుతుందని తెలిపారు.
కృష్ణమ్మ రాకతో పశ్చిమ ప్రకాశంలో ఫ్లోరైడ్ సమస్య చరిత్రగా మిగిలిపోతుందని సీఎం అన్నారు. "వెలిగొండ అంటే ఫ్లోరైడ్ కష్టాలకు ముగింపు. కరువు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర" అని అభివర్ణించారు.

## 2019లో గ్రహణం.. 2024లో విముక్తి

2019లో ప్రభుత్వం మారిన తర్వాత వెలిగొండ ప్రాజెక్టుకు గ్రహణం పట్టిందని చంద్రబాబు విమర్శించారు. విలువైన నిర్మాణ కాలాన్ని వృథా చేశారని, నిర్వాసితులకు అరకొరగా పరిహారం చెల్లించారని ఆరోపించారు. ఎన్నికలకు నెల రోజుల ముందు ప్రాజెక్టును పూర్తి చేశామని చెప్పడం, రూ.4 వేల కోట్ల పనులు పెండింగ్‌లో ఉండగానే జాతికి అంకితం చేశామని ప్రకటించడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. సొరంగాల్లో టీబీఎం యంత్రం ఇరుక్కుపోవడంతో పనులు పూర్తికాలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలను పరిష్కరించి పనులు పూర్తి చేసి కృష్ణా జలాలను అందించిందని చంద్రబాబు తెలిపారు. "చరిత్రను ఎవరూ తిరగరాయలేరు. ఫేక్ ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొడతాం. చెడును ఖండించాలి. మంచి చేసిన ప్రభుత్వానికి అండగా ఉండాలి" అని అన్నారు.

## 2028 నాటికి ఫేజ్-2 పూర్తి

వెలిగొండ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడానికి మరో రూ.1,900 కోట్ల పనులు చేయాల్సి ఉందని చంద్రబాబు తెలిపారు. ఫేజ్--2ను కూడా 2028 నాటికి పూర్తి చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారు. మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశామని, రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌లో మార్కాపురాన్ని భాగం చేశామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతాన్ని సమానంగా అభివృద్ధి చేయడమే ఎన్డీఏ విధానమని స్పష్టం చేశారు.

## మార్కాపురంలోనూ కృష్ణా పుష్కరాలు

2028లో జరిగే కృష్ణా పుష్కరాలను మార్కాపురంలోనూ వైభవంగా నిర్వహించుకుందామని చంద్రబాబు పిలుపునిచ్చారు. గోదావరి జలాలు నల్లమల సాగర్ వరకు రావాలని, అందుకోసం ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని తెలిపారు. దేశం ఎదుర్కొంటున్న నీటి సమస్యలకు నదుల అనుసంధానమే పరిష్కారమని అన్నారు. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని, 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను అనకాపల్లికి తరలిస్తున్నామని, తదుపరి వంశధార వరకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. దక్షిణ భారతదేశంలో గోదావరి-కావేరి అనుసంధానం జరగాలని, మహానది-గంగానదుల అనుసంధానంతో దేశం సుభిక్షంగా మారుతుందని ఆకాంక్షించారు. వచ్చే మూడేళ్లలో 36 ప్రాజెక్టులను పూర్తి చేసేలా ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించామని చెప్పారు. ప్రతి వర్షపు నీటి చుక్కను పొదుపు చేసి భూగర్భ జలంగా మార్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "ఓట్లు ఆశించి కాదు.. మార్పు ఆశించి పనిచేస్తున్నాం. ఎన్నికల కోసం కాదు.. ప్రజల జీవితాలను మార్చేందుకు, భవిష్యత్ తరాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం" అని సీఎం స్పష్టం చేశారు.

## సంప్రదాయ పంచెకట్టుతో ఉల్లాసంగా..

తెలుగు సంప్రదాయ పంచెకట్టుతో వెలిగొండ సొరంగాల నుంచి వచ్చిన కృష్ణా జలాలకు సీఎం జలహారతి ఇచ్చారు. పసుపు, కుంకుమలు చల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పవిత్ర జలాలను మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులపై చల్లి సంతోషం వ్యక్తం చేశారు. ఫీడర్ కాలువ వద్ద కృష్ణమ్మ ప్రవాహానికి ముఖ్యమంత్రి సాష్టాంగ నమస్కారం చేశారు. గిరిజన మహిళలు సంప్రదాయ నృత్యాలతో కృష్ణా జలాలకు స్వాగతం పలికారు. బహిరంగ సభా వేదికపై ఏర్పాటు చేసిన ర్యాంపుపై కండువా తిప్పుతూ రైతులు, ప్రజలకు సీఎం అభివాదం చేశారు. దివంగత పూల సుబ్బయ్య కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి సన్మానించారు. ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేందుకు పనిచేసిన అధికారులు, ఉద్యోగులు, జలవనరుల శాఖ మంత్రి రామానాయుడును సీఎం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పి. నారాయణ, కందుల దుర్గేష్, కొలుసు పార్థసారథి, అనగాని సత్యప్రసాద్, గుమ్మిడి సంధ్యారాణి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డితో పాటు ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కృష్ణా జలాల దోపిడీపై రేవంత్ మౌనం



- తెలంగాణకు తీరని ద్రోహం: మాజీ మంత్రి హరీశ్‌రావు
- ఏపీకి కృష్ణా జలాల తరలింపుపై ప్రభుత్వం స్పందించాలి

హైదరాబాద్, నేటిధాత్రి:
కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరలిస్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి మౌనం వహిస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను ఏపీ తరలిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం చోద్యం చూస్తోందని విమర్శించారు. ఈ మేరకు సోమవారం 'ఎక్స్' వేదికగా ఆయన చేసిన పోస్టులో రాష్ట్ర ప్రభుత్వం, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) తీరుపై మండిపడ్డారు.
నీటి కేటాయింపులు లేకున్నా, వరద జలాలు రాకున్నా వెలిగొండ ద్వారా ఏపీ బేసిన్ దాటి కృష్ణా జలాలను తరలిస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. ఒకవైపు తెలంగాణలో సాగునీటి సమస్యలు తీవ్రంగా ఉంటే.. మరోవైపు ఏపీ తెలంగాణ నీటి హక్కులపై దండెత్తుతోందని పేర్కొన్నారు.
కృష్ణా బేసిన్‌లోని భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీరు లేక ఆయకట్టులు ఎండిపోతుంటే.. బేసిన్‌తో సంబంధం లేని ప్రాంతాలకు ఏపీ నీటిని తరలిస్తోందని విమర్శించారు. గతంలో మాల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు, నాగార్జునసాగర్ కుడి కాల్వల ద్వారా నీటి తరలింపు జరిగిందని, ఇప్పుడు వెలిగొండకు చేరిందని ఆరోపించారు.
"తెలంగాణ వాటా నీటిని ఏపీ తరలిస్తున్నా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదు?" అని ప్రశ్నించారు. పాలమూరు, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీరని ద్రోహం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా జలాలను రాష్ట్ర ప్రాజెక్టులకు మళ్లించాల్సిన ప్రభుత్వం ఏపీకి పరోక్షంగా సహకరిస్తోందని విమర్శించారు.
నీటి వినియోగం, ప్రాజెక్టుల నిర్వహణను పర్యవేక్షించాల్సిన కేఆర్ఎంబీ కూడా ప్రేక్షకపాత్ర పోషిస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. కేఆర్ఎంబీపై ఒత్తిడి తెచ్చి తెలంగాణలోని కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను నింపి, ఆయకట్టుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ తరఫున కోరారు.




# రాహుల్‌పై ఎఫ్ఐఆర్ రద్దు చేయాలి



- ఖర్గే సభా ప్రాంగణాన్ని శుద్ధి చేసిన వారిపై కేసులు పెట్టాలి
- కాంగ్రెస్ నేత డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

హనుమకొండ, నేటిధాత్రి:
కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి హనుమకొండ చౌరస్తా వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీ నిర్వహించి రహదారి నిర్బంధం చేపట్టారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ.. దళితులు, బలహీన వర్గాలు, సామాజిక న్యాయం కోసం రాహుల్‌గాంధీ గళమెత్తుతున్నందుకే రాజకీయ కక్షతో ఆయనపై వివక్షపూరితంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారని ఆరోపించారు. దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.
కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న సభా ప్రాంగణాన్ని బీజేపీ-ఆర్ఎస్ఎస్ నాయకులు గంగాజలంతో శుద్ధి చేయడం ద్వారా దళితుల పట్ల తమ కుల వివక్ష భావజాలాన్ని బహిర్గతం చేశారని ఆరోపించారు. ఆ ఘటనపై ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అన్యాయమన్నారు. రాహుల్‌గాంధీపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, మరోవైపు దళితులను అవమానించేలా వ్యవహరించిన వారిపై కేసులు నమోదు చేయకపోవడం పోలీసుల తీరుపై అనుమానాలకు తావిస్తోందన్నారు.
"దళితుల పక్షాన మాట్లాడటం నేరమా? కుల వివక్షకు వ్యతిరేకంగా గళం విప్పడం నేరమా?" అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.
డీసీసీ మీడియా కమిటీ చైర్మన్ మార్క విజయ్ మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని, ఖర్గే సభా ప్రాంగణాన్ని గంగాజలంతో శుద్ధి చేసిన బీజేపీ--ఆర్ఎస్ఎస్ వ్యక్తులపై వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను కాంగ్రెస్ సహించదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో లీగల్ సెల్ చైర్మన్ రాజకుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, కూరు వెంకటేశ్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కొంకరి హరీబాబు, డివిజన్ అధ్యక్షుడు భీమ వినయ్, మాజీ కార్పొరేటర్ నాగరాజు, సీనియర్ నాయకురాలు రహీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

# తడి చెత్త..పొడి చెత్త.. అవగాహన ఏది?




- పరకాల పట్టణం నుంచి పల్లెల దాకా ఇదే పరిస్థితి
- ఫొటోలకే పరిమితమవుతున్న కార్యక్రమాలు..
- వర్షాకాలంలో మరింత అప్రమత్తత అవసరం

పరకాల,నేటిధాత్రి
పట్టణమైనా,పల్లె అయినా పరిశుభ్రంగా ఉండాలంటే మార్పు ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలి.తడి చెత్త,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం.చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చూడడం ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పించడం ఇవన్నీ పారిశుధ్య నిర్వహణలో కీలకమైన అంశాలు.అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఇదే విషయాన్ని తరచూ చెబుతుంటారు.అయితే పరకాల పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులు మాత్రం ఆ మాటలకు భిన్నంగా ఉన్నాయి.పలు ప్రాంతాల్లో ఇళ్ల నుంచి వచ్చే చెత్తను తడి,పొడిగా వేరు చేయకుండానే ఒకే చోట వేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.రోడ్ల పక్కన,కాలువల వద్ద,ఖాళీ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోతున్న దృశ్యాలు దర్శనమిస్తున్నాయి.తడి చెత్తలో పొడి చెత్త,పొడి చెత్తలో ప్లాస్టిక్ వ్యర్థాలు కలిసిపోతుండటంతో చెత్త విభజన,సేకరణ లక్ష్యం నీరుగారుతోంది.

## వర్షాకాలంలో మరింత అప్రమత్తత అవసరం

ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పారిశుధ్య నిర్వహణపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.రోడ్ల పక్కన,కాలువల్లో పేరుకుపోయిన చెత్త,ప్లాస్టిక్ వ్యర్థాలు వర్షపు నీటితో కలిసి కాలువల్లోకి చేరితే నీటి ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉంది.ఫలితంగా నీరు నిలిచిపోయి పరిసరాలు అపరిశుభ్రంగా మారే పరిస్థితి తలెత్తుతుంది.అందుకే వర్షాలు ప్రారంభమైన తర్వాత స్పందించడం కంటే ముందుగానే కాలువలు,చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి శుభ్రపరచడం అవసరం.పారిశుధ్య చర్యలను నిరంతరం కొనసాగించడం ద్వారా సమస్య తీవ్రతను తగ్గించవచ్చు.

## అసలు ప్రశ్న.. అవగాహన ఎంత?

ఇక్కడ ప్రశ్న కేవలం ప్రజలు నిబంధనలు పాటిస్తున్నారా? అన్నది మాత్రమే కాదు.ప్రజలకు ఆ నిబంధనలపై ఎంతవరకు అవగాహన కల్పిస్తున్నారు? అన్నదీ ముఖ్యమే.తడి చెత్త అంటే ఏమిటి? పొడి చెత్త అంటే ఏమిటి? ఇంట్లోనే వాటిని ఎలా వేరు చేయాలి?వేరు చేసిన చెత్తను ఎవరికి అందించాలి? చెత్త సేకరణ తర్వాత దానిని ఎలా నిర్వహిస్తున్నారు? అనే విషయాలను ప్రతి కుటుంబానికి అర్థమయ్యేలా వివరించాల్సిన అవసరం ఉంది.అవగాహన కార్యక్రమాలు అప్పుడప్పుడు నిర్వహించడం మాత్రమే సరిపోదు.కార్యక్రమం జరిగిన ప్రాంతంలో కొంతకాలం తర్వాత పరిస్థితి ఎలా ఉంది?ప్రజలు నిజంగా చెత్తను వేరు చేస్తున్నారా? ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరుగుతోందా?అనే అంశాలను అధికారులు నిరంతరం పరిశీలించాలి.ఒక కార్యక్రమం నిర్వహించి ఫొటోలు తీసుకోవడం కంటే అదే ప్రాంతానికి వారం రోజుల తర్వాత వెళ్లి పరిస్థితిని పరిశీలిస్తే అసలు ఫలితం తెలుస్తుంది.నెల రోజుల తర్వాత కూడా ప్రజల్లో మార్పు కొనసాగితేనే ఆ అవగాహన కార్యక్రమానికి నిజమైన ఫలితం వచ్చినట్లుగా భావించాలి.

## ఇంట్లో వేరు చేసిన చెత్త. .బయట కలిసిపోతే?

ప్రజల నుంచి మరో ముఖ్యమైన ప్రశ్న కూడా వినిపిస్తోంది.ఇంట్లో తడి,పొడి చెత్తను వేరు చేసి ఇచ్చినా సేకరణ సమయంలో రెండింటినీ కలిపేస్తే ప్రయోజనం ఏమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు.ఈ ప్రశ్నకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.ప్రజలకు చెత్తను వేరు చేయాలని చెప్పడంతో పాటు వేర్వేరు చెత్తను వేర్వేరుగా సేకరించే వ్యవస్థను కూడా పకడ్బందీగా అమలు చేయాలి.అప్పుడే ప్రజల్లో ఏర్పడే మంచి అలవాటు కొనసాగుతుంది.

## మరుగునపడ్డ పారిశుధ్య వాహనాలను వినియోగంలోకి తేవాలి

పట్టణం,గ్రామాల్లో చెత్త సేకరణ వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే పారిశుధ్య నిర్వహణ ఫలప్రదంగా సాగుతుంది.ప్రస్తుతం వినియోగంలో లేని పారిశుధ్య ఆటోలు,ఇతర చెత్త సేకరణ వాహనాలను గుర్తించి అవసరమైన మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.వాహనాలు అందుబాటులో ఉన్నప్పటికీ వినియోగంలో లేకపోతే వాటి ఉద్దేశమే నెరవేరదు. ప్రతి గ్రామానికి చెత్త సేకరణపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించి,వాహనాలు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం వీధుల్లో తిరిగేలా చర్యలు తీసుకోవాలి. ఇంటింటి నుంచి చెత్తను సేకరించడం మాత్రమే కాకుండా సేకరించిన చెత్తను ఎక్కడికి తరలిస్తున్నారు,ఎలా వేరు చేస్తున్నారు,ఎలా నిర్వహిస్తున్నారనే అంశాలపైనా పర్యవేక్షణ ఉండాలి.

## ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు అవసరం

పరకాల మండలంలోని ప్రతి గ్రామంలో తడి చెత్త,పొడి చెత్త విభజనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.పాఠశాలలు,మహిళా సంఘాలు,యువజన సంఘాలు,స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి.పిల్లల్లో చిన్న వయసు నుంచే చెత్త విభజనపై అవగాహన పెంచితే ఆ ప్రభావం కుటుంబాలపైనా ఉంటుంది.మహిళా సంఘాలు, యువజన సంఘాల ద్వారా ఇంటింటికీ సందేశం చేరేలా కార్యక్రమాలను విస్తరించవచ్చు.

## కాలువల శుభ్రతపై ప్రత్యేక దృష్టి

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాలువల శుభ్రత,చెత్త తొలగింపు,నీరు నిలిచే ప్రాంతాల గుర్తింపు వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి.రోడ్ల పక్కన,కాలువల్లో,ఖాళీ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు చేపట్టాలి.ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వాములు కావాలి.ఇంట్లోనే చెత్తను వేరు చేయడం,నిర్ణీత ప్రదేశాల్లో మాత్రమే చెత్త వేయడం,పారిశుధ్య సిబ్బందికి సహకరించడం ప్రతి ఒక్కరి బాధ్యత.ముఖ్యంగా ప్లాస్టిక్ కవర్లు,బాటిళ్లు,ఇతర వ్యర్థాలను కాలువల్లో వేయకుండా జాగ్రత్త వహించాలి.చిన్న నిర్లక్ష్యం కారణంగా కాలువల్లో చెత్త పేరుకుపోయి నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలి.

## అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించాలి

పరకాల పట్టణంతో పాటు మండలంలోని ప్రతి గ్రామంలో పారిశుధ్య పరిస్థితులపై సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.కేవలం కార్యక్రమాలు నిర్వహించి ఫొటోలు దిగడం కాకుండా వాటి ఫలితాలు క్షేత్రస్థాయిలో కనిపించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ప్రతి గ్రామంలో తడి చెత్త,పొడి చెత్తపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఇంటింటి చెత్త సేకరణను పకడ్బందీగా అమలు చేయాలి. వినియోగంలో లేని పారిశుధ్య ఆటోలు,ఇతర వాహనాలను సిద్ధం చేసి క్రమం తప్పకుండా వీధుల్లో తిప్పాలి.కాలువలు,చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి ఎప్పటికప్పుడు శుభ్రపరచాలి.ముఖ్యంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు పారిశుధ్య చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు,ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను స్వయంగా పరిశీలించి పరిష్కార చర్యలు చేపట్టాలని వారు సూచిస్తున్నారు.అవగాహన కార్యక్రమాలు ఒక్కరోజుకే పరిమితం కాకుండా నిరంతరం కొనసాగినప్పుడే ప్రజల్లో శాశ్వతమైన అలవాటు మార్పు సాధ్యమవుతుంది.అధికారులు చెప్పడం ప్రజలు వినడం మాత్రమే కాకుండా,ఆచరణలో మార్పు కనిపించాలి.

## ఫొటోల్లో కాదు క్షేత్రస్థాయిలో పరిశుభ్రత కనిపించాలి

పరకాల పట్టణం నుంచి మండలంలోని ప్రతి గ్రామం వరకు పరిశుభ్రతపై ఇక మాటల కంటే ఆచరణ కనిపించాల్సిన సమయం వచ్చింది. కార్యక్రమాలు నిర్వహించడం కంటే వాటి ఫలితాలను పర్యవేక్షించడం ముఖ్యం.ఫొటోల్లో పరిశుభ్రత కనిపించడం కాదు ప్రజలు నివసించే ప్రాంతాల్లో పరిశుభ్రమైన పరిసరాలు కనిపించాలి.ఫొటోల కోసం కార్యక్రమాలు కాదు ప్రజల్లో మార్పు కోసం కార్యక్రమాలు జరగాలి.తడి చెత్త,పొడి చెత్త విభజనపై అవగాహన కల్పించడంతో పాటు పకడ్బందీగా చెత్త సేకరణ,కాలువల శుభ్రత,పారిశుధ్య నిర్వహణ చేపట్టాలి. అధికారులు,ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటించి పరిస్థితులను పర్యవేక్షించాలి.అప్పుడే పరకాల పట్టణంతో పాటు మండలంలోని ప్రతి గ్రామంలో పరిశుభ్రత ఒక కార్యక్రమంగా కాకుండా ప్రజల రోజువారీ జీవన విధానంగా మారుతుంది.

# వెలిగొండపై రాజకీయ రగడ

- జగన్ హయాంలో మోసం.. కూటమి వచ్చాకే పూర్తి: మంత్రులు
- దశాబ్దాల కల సాకారం: పవన్ కల్యాణ్

మార్కాపురం/అమరావతి, నేటిధాత్రి:
వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా వైసీపీ, కూటమి నేతల మధ్య మాటల యుద్ధం సాగింది. ప్రాజెక్టు పూర్తికాకుండానే గత ప్రభుత్వం జాతికి అంకితం చేసిందని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.
2019--24 మధ్య వెలిగొండ పనులు నిలిచిపోయాయని, టన్నెల్ బోరింగ్ మిషన్ సమస్యను పరిష్కరించకుండానే ప్రాజెక్టును ప్రారంభించినట్లు ప్రకటించారని నిమ్మల ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ పనులు పూర్తి చేసి కృష్ణా జలాలను టన్నెళ్లలోకి తీసుకొచ్చామని తెలిపారు. నిర్వాసితులకు పరిహారం చెల్లింపులోనూ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిందన్నారు.
వెలిగొండ తొలి దశ ప్రారంభం దశాబ్దాల కలను సాకారం చేసిన చారిత్రక ఘట్టమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తొలి దశతో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, సుమారు 4 లక్షల మందికి తాగునీరు అందుతుందని తెలిపారు. ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం రూ.905 కోట్ల పరిహారం విడుదల చేసిందన్నారు.
వెలిగొండతో కరవు ప్రాంత రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తాయని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. సాగు, తాగునీరు, ఉపాధి, ప్రాంతీయ అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కొత్త అధ్యాయమని పేర్కొన్నారు. మూడు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టు కల సాకారమైందన్నారు.

# విశాఖలో ఏఐజీ ఆసుపత్రి




విశాఖపట్నం, నేటిధాత్రి:
విశాఖలో ఏఐజీ హాస్పిటల్స్ నిర్మాణానికి మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఎండాడలో డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డితో కలిసి ఆసుపత్రి నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఐదేళ్లలో దశలవారీగా రూ.2 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ ప్రాజెక్టుతో సుమారు 9 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఆసుపత్రి పూర్తయిన తర్వాత వెయ్యి పడకల సామర్థ్యానికి చేరనుంది. 9 ఎకరాల్లో ఆసుపత్రి క్యాంపస్, 2.5 ఎకరాల్లో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయనున్నారు.
రోశయ్య సేవలు ఆదర్శం
అనంతరం ఆలిండియా రేడియో జంక్షన్‌లో మాజీ సీఎం, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని లోకేశ్ ఆవిష్కరించారు. రోశయ్య స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. తెలుగు




జాతి కోసం పనిచేసిన రోశయ్య సేవలను కొనియాడారు. ఆయన జీవితంపై పుస్తకాలు రాయడంతో పాటు మ్యూజియం ఏర్పాటు చేయాలని సూచించారు. రాజకీయాల్లో నిబద్ధత, విలువలు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999